


www.prajapakesham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

‘విలువలతో కూడిన వృద్ధి’ కేరాఫ్ తెలంగాణ


‘జీటో కనెక్ట్ 2025’ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్‌బాబు

రైల్వేకు రికార్డు స్థాయిలో ఆదాయం

ఆరు నెలల్లో రూ.10,143 కోట్లు

03

సంపుటి 28, సంచిక: 104 | శనివారం | 04-10-2025 | హైదరాబాద్ | Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar | పేజీలు: 12 | వెల రూ. 5.00



## కలిసి వచ్చే పార్టీలతో సీట్ల సర్దుబాటు

**స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్, సిపిఐ(ఎం), వామపక్షపార్టీలతో కలిసి ముందుకెళ్తాం**

బిసిల రిజర్వేషన్ల కేసులో ఇంప్లీడ్ అవ్వడంపై చర్చిస్తాం

రిజర్వేషన్ల అంశంలో చాలా మంది ‘డబుల్ డ్రామాలు’ : కూనంనేని

ప్రజాపక్షం/హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికలలో సీట్ల సర్దుబాటు విషయంలో కలిసి వచ్చే కాంగ్రెస్, సిపిఐ(ఎం), వామ పక్ష పార్టీలతో కలిసి ముందుకెళ్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చెప్పారు. బిసి రిజర్వేషన్ల విషయంలో ఈ నెల 8న కోర్టు ఆదేశాలు వెలువడనున్నాయని గుర్తుచేశారు. ఆ కేసులో సిపిఐ ఇంప్లీడ్ అయ్యే విషయంలో, అలాగే స్థానిక సంస్థల ఎన్నికల అంశంపై ఈ నెల 5వ తేదీన ఖమ్మంలో జరిగే సిపిఐ రాష్ట్ర సమితి సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. బిసిల రిజర్వేషన్ల విషయంలో అందరూ కలిసి కృషి చేద్దామని చెప్పకుండా, రిజర్వేషన్లు సాధ్యమా? అంటూ బిసిలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, రిజర్వేషన్ల అంశంలో చాలా మంది ‘డబుల్ డ్రామాలు’ ఆడుతున్నారని దుయ్యబట్టారు. హైదరాబాద్‌లోని మఖ్దూంభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి, జాతీయ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్ పాషా, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి నర్సింహ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్‌తో కలిసి కూనంనేని సాంబశివ రావు మీడియాతో మాట్లాడారు. బిసి రిజర్వేషన్ల బిల్లులు చెల్లుబాటు అవుతాయా? లేదా? అనే చర్చలు జరుగుతున్నాయని, ఇటీవల శాసనసభలో ఆ బిల్లులకు అన్ని రాజకీయ పార్టీలు ఆమోదం తెలిపాయని సాంబశివరావు గుర్తు చేశారు. ఇడబ్ల్యుఎస్‌కు రిజర్వేషన్‌ను పది శాతానికి పెంచడంతో రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితి ఎప్పుడో దాటిందని అన్నారు. రాష్ట్రంలో బలమైన జెడ్‌పి, ఎంపిపి, సర్పంచ్ స్థానాలను గుర్తించి, ఆ స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధమవ్వాలని తమ పార్టీ శ్రేణులకు ఇప్పటికే పిలుపునిచ్చినట్టు సాంబశివరావు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రస్తావించిన సామాజిక కార్యకర్త సోనంను అరెస్ట్ చేయడాన్ని ఖండించారు. నిరంకుశత్వంగా పరిపాలించాలని ప్రధాని మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతదేశ ప్రజలను అవమానించే విధంగా వ్యవహరిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను ప్రధాని మోదీ

తరువాయి 2లో

## పాలస్తీనాపై ఇజ్రాయెల్ మిలిటరీ చర్యలు ఉపసంహరించుకోవాలి




**హైదరాబాద్‌లో కార్మిక సంఘాల నిరసన**

ప్రజాపక్షం/హైదరాబాద్

ఇజ్రాయెల్ పాలస్తీనా ఆక్రమిత భూభాగం నుండి ఖనిజ సంపద దోపిడీని ఖండిస్తూ ఇజ్రాయెల్ మిలిటరీ చర్యలను ఉపసంహరించుకోవాలని, ఉగ్రవాద చర్యలను అమెరికా, ఇజ్రాయెల్ సైనిక చర్యలను నిలిపివేసి వెస్ట్ బ్యాంక్ నుంచి సైనిక బలగాలను వెంటనే ఉపసంహరించుకోవాలని భారత దేశ కేంద్ర కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య 80వ వార్షికోత్సవం సందర్భంగా పాలస్తీనాకు మద్దతుగా, ఇజ్రాయెల్, అమెరికా చర్యలకు నిరసనగా అక్టోబర్ 3 నుండి 5వ తేదీ వరకు ప్రపంచ వ్యాపితంగా నిరసన కార్యక్రమాలు చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం హైదరాబాదులోని నారాయణగూడ

తరువాయి 2లో

## తెలంగాణకు భారీ వర్ష సూచన

అన్ని జిల్లాలకుఎల్లో అలెర్ట్ జారీ

ప్రజాపక్షం/హైదరాబాద్

ఉత్తర వాయువ్య దిశలో కదిలే వాయుగుండం శుక్రవారం దక్షిణ ఒడిస్సా, ఉత్తర ఆంధ్రకోస్తా తీరాన్ని దాటింది. దీని ప్రభావం తెలంగాణ రాష్ట్రంపై పడనున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశామన్నారు. కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. అక్కడక్కడ తేలికపాటి ఉరుములు, మెరుపులతో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు

తరువాయి 2లో



## సందడిగా అలయ్.. బలయ్

ఒక సంప్రదాయం మాత్రమే కాదు.. తెలంగాణ ఆత్మ : బండారు దత్తాత్రేయ

అందరం కలిసి ఉండాలనేది ఉద్దేశం : వెంకయ్యనాయుడు

మానవత్వాన్ని చాటే గొప్ప కార్యక్రమం : కూనంనేని

ప్రజాపక్షం/హైదరాబాద్

హైదరాబాద్ నాంపల్లిలోని ఎగ్జిబిషన్ మైదానంలో అలయ్ బలయ్ సందడిగా సాగింది. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన కార్యక్రమాన్ని హరియాణ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రారంభించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆహార అలవాట్లు చాటిచెప్పేలా అలయ్ బలయ్ కార్యక్రమం

తరువాయి 2లో





## దామోదర్‌రెడ్డికి ఘన నివాళులు

**బుధవారం రాత్రి కన్నుమూసిన మాజీమంత్రి**

ప్రజాపక్షం/హైదరాబాద్

హైదరాబాద్‌లో బుధవారం కన్నుమూసిన మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వివిధ రాజకీయ పార్టీల నాయకులు నివాళులు అర్పించారు. సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె.నారాయణ, మాజీ ఎంపి సయ్యద్ అజీజ్ పాషా, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, రాష్ట్ర సమితి

తరువాయి 12లో

**నేడు తుంగతుర్తిలో అంత్యక్రియలు**

దామోదర్ రెడ్డి అంత్యక్రియలు సూర్యాపేట జిల్లా తుంగతుర్తి పట్టణంలో శనివారం ఉదయం 11 గంటలకు జరుగుతాయి. అంత్యక్రియలలో టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని దామోదర్ రెడ్డి భౌతిక ఖాయనికి నివాళులు అర్పిస్తారు.



మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి భౌతిక కాయానికి సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె.నారాయణ, సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, రాష్ట్ర సమితి సభ్యులు కె.వి.ఎల్ నివాళులు అర్పిస్తున్న దృశ్యం.

## బిహార్ ఎన్నికలే లక్ష్యం!

మరో పందేరానికి కేంద్రం సిద్ధం





**న్యూఢిల్లీ :** దేశ వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న బిహార్ శాసనసభ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అక్కడ మరోసారి అధికారాన్ని నిలబెట్టుకునే దిశగా ఓట్లు రాబట్టేందుకు అన్ని పాచికలూ వేస్తోంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శనివారం దేశవ్యాప్తంగా రూ.62,000 కోట్లకు పైగా విలువైన వివిధ యువత కేంద్రీకృత కార్యక్రమాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆవిష్కరించనున్న నేపథ్యంలో, ఈ కసరత్తును యువత అభివృద్ధికి ఒక మైలురాయి చొరవగా అభివర్ణించుకుంటున్నారు. కాగా ఈ కేటాయింపు ద్వారా కేంద్ర ప్రభుత్వం విద్య నైపుణ్యం, వ్యవస్థాపకతకు నిర్ణయాత్మక ప్రోత్సాహాన్ని ఇస్తున్నారని ప్రధాన మంత్రి కార్యాలయం తెలిపింది.అయితే దీని వెనక ఉన్న చిదంబర రహస్యం మాత్రం బిహార్ శాసనసభ ఎన్నికలలో అధికారాన్ని నిలబెట్టుకునేందుకు మాత్రమే అనేది సుస్పష్టం. రూ.60,000 కోట్ల పెట్టుబడితో కేంద్ర ప్రాయోజిత పథకం అయిన పిఎంఎస్ఇటియు (ప్రధానమంత్రి నైపుణ్యం, ఉపాధి పరివర్తన ద్వారా అప్‌గ్రేడెడ్ ఐటిఐలు)ను మోదీ ప్రారంభిస్తారని ప్రధానమంత్రి కార్యాలయం తెలిపింది. ఈ పథకం 200హబ్ ఐటిఐలు, 800 స్పోక్ ఐటిఐలతో కూడిన హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో 1,000 ప్రభుత్వ ఐటిఐలను అప్‌గ్రేడ్ చేయాలని భావిస్తోంది. ప్రతీ హబ్ సగటున నాలుగు స్పోక్‌లకు అనుసంధానించబడి, అధునాతన మౌలిక సదుపాయాలు, ఆధునిక ట్రేడ్‌లు, డిజిటల్ లెర్నింగ్ సిస్టమ్‌లు, ఇంక్యుబేటర్ సౌకర్యాలతో కూడిన క్లస్టర్‌లను సృష్టిస్తోంది. యాంకర్ పరిశ్రమ భాగస్వాములు ఈ క్లస్టర్‌లను నిర్వహిస్తారని, మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా ఫలితాల ఆధారిత నైపుణ్యాన్ని నిర్ధారిస్తారని, హబ్‌లు ఇన్నోవేషన్ సెంటర్‌లు, ట్రైనర్ల శిక్షణ సౌకర్యాలు, ఉత్పత్తి యూనిట్లు, ప్లేస్‌మెంట్ సేవలను కూడా కలిగి ఉంటాయని, స్పోక్స్ యాక్సెస్‌ను విస్తరించడంపై దృష్టి సారిస్తోందని పేర్కొంది. ‘సమష్టిగా పిఎంఎస్ఇటియు భారతదేశ ఐటిఐ పర్యావరణ వ్యవస్థను పునర్విచిస్తోంది.దీనిని ప్రభుత్వ యాజమాన్యంలోని తీసుకుంటుంది కానీ పరిశ్రమ నిర్వహణలోకి తీసుకువస్తుంది.ప్రపంచ బ్యాంక్ ఆసియా అభివృద్ధి బ్యాంక్ నుండి ప్రపంచ సహ ఫైనాన్సింగ్ మద్దతుతో’ అని పిఎంఒ కార్యాలయం తెలిపింది.‘ఈ పథకం అమలులో మొదటి దశలో బిహార్‌లోని పాట్నా, దర్భంగాలోని ఐటిఐలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తారు’ అని ఒక ప్రకటనలో తెలిపింది. 34 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 400నవోదయ విద్యాలయాలు, 200 ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలల్లో ఏర్పాటు చేసిన 1200 వృత్తి నైపుణ్య ప్రయోగ శాలలను కూడా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రారంభించనున్నారు. ఈ ప్రయోగశాలలు మారుమూల గిరిజన ప్రాంతాల విద్యార్థులతో సహా ఐటి వంటి 12 అధిక డిమాండ్ ఉన్న రంగాలలో ఆటోమోటివ్, వ్యవసాయం, ఎలక్ట్రానిక్స్, లాజిస్టిక్స్,

తరువాయి 12లో






## ప్రాణాలు తీస్తున్న దగ్గు మందు!

మధ్యప్రదేశ్‌లో 11 మంది చిన్నారులు మృతి

**భోపాల్:** సాధారణ దగ్గు మందు పిల్లల ప్రాణాలు తీస్తున్నది. రాజస్థాన్‌లో ఇద్దరు చిన్నారుల మృతి చెందిన సంఘటనను మరువక ముందే, మధ్యప్రదేశ్ చింద్వారా జిల్లాలో 11 మంది పిల్లలు దగ్గు సిరప్ తాగి చనిపోవడం ఆందోళన కలిగిస్తున్నది. రాజస్థాన్ రాష్ట్రంలో కరోనా, జలుబు,దగ్గు సమస్యతో బాధపడుతున్న చిన్నారులకు దగ్గు సిరప్ ఇచ్చిన తర్వాత ఇద్దరు మరణించడం సంచలనం రేపిన విషయం తెలిసిందే. అదేవిధంగా, మరో 10 మంది పిల్లలు ఆ సిరప్ తీసుకున్న తర్వాత అనారోగ్యానికి గురయ్యారు. ఆ సిరప్‌లను కేసన్ ఫార్మా కంపెనీ తయారు చేసింది. బహుశా 22 బ్యాచ్‌ల మందుల్లో ఏదో ఒక బ్యాచ్‌లో ఏదైనా పొరపాటు జరిగి ఉండవచ్చని అంటున్నారు. ఆ బ్యాచ్‌ల పంపిణీని తాత్కాలికంగా నిలిపివేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. కాగా, ఈ సిరప్ వల్ల ఎలాంటి ప్రమాదం లేదని నిరూపించేందుకు ఒక వైద్యుడు దానిని తాగి, అస్వస్థతకు గురయ్యారు. ఇలావుంటే, మధ్యప్రదేశ్‌లో దగ్గు మందు తీసుకున్న పిల్లలు కిడ్నీ ఫెల్యూర్ కారణంగా చనిపోవడం దిగ్భ్రాంతి కలిగిస్తున్నది. ఆ ప్రాంతంలో ప్రాథమిక రిపోర్టుల ప్రకారం, రెండు రకాల

తరువాయి 2లో

## దుర్గా విగ్రహ నిమజ్జనంలో అపశృతులు



మధ్యప్రదేశ్‌లో 11మంది .. ఉత్తర ప్రదేశ్‌లో ఆరుగురు మృతి

పలువురు గల్లంతు.. కొనసాగుతున్న సహాయక చర్యలు

12

## రెండు రోజుల్లో రూ.419 కోట్లు

రికార్డు స్థాయిలో మద్యం విక్రయాలు


ప్రజాపక్షం/హైదరాబాద్



దసరా పండుగ, గాంధీ జయంతి ఒకేరోజు రావడంతో తెలంగాణలో మద్యం అమ్మకాలు సరికొత్త రికార్డులు సృష్టించాయి. పండుగకు ముందు కేవలం రెండు రోజుల్లోనే ఏకంగా రూ. 419 కోట్ల విలువైన మద్యం అమ్ముడుపోయిందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. సాధారణ రోజులతో పోలిస్తే ఇది భారీ పెరుగుదల అని వారు తెలిపారు. ఎక్సైజ్ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, సెప్టెంబర్ 30న అత్యధికంగా రూ. 333 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. ఆ తర్వాత అక్టోబర్ 1వ తేదీన మరో రూ. 86 కోట్ల మద్యం అమ్మకాలు నమోదయ్యాయి. వాస్తవానికి సెప్టెంబర్ 26 నుంచే రాష్ట్రంలో మద్యం కొనుగోళ్లు రెట్టింపైనట్లు అధికారులు పేర్కొన్నారు. గురువారం గాంధీ జయంతి సందర్భంగా ప్రభుత్వం మద్యం దుకాణాలకు సెలవు ప్రకటించింది. అదే రోజు దసరా పండుగ కూడా ఉండటంతో, మందుబాబులు

తరువాయి 2లో

## 103 మంది నక్సల్స్ లొంగుబాటు



ప్రజాపక్షం/భద్రాచలం /హైదరాబాద్

మావోయిస్టు పార్టీకి చెందిన 103 మంది లొంగిపోయారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా పోలీసుల ఎదుట ఈ లొంగుబాటు జరిగింది. లొంగిపోయిన ప్రతీ ఒక్కరికీ తక్షణ పునరావాసం కింద రూ.50 వేలను ఆ రాష్ట్ర పోలీసులు అందజేశారు. లొంగిపోయిన వారిలో 22 మంది మహిళలతో సహా క్రియాశీలక సభ్యులు అని, 49 మందిపై సుమారు రూ.1 కోటి రివార్డు కూడా ఉందని పోలీసులు తెలిపారు. మావోయిస్టు భావాజాలం నచ్చక జనజీవన స్రవంతిలో కలవాలనే ఉద్దేశ్యంతో వీరంతా మూకుమ్మడిగా లొంగిపోయినట్లు బీజాపూర్ ఎస్‌పి జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. ఇదిలా ఉండగా మావోయిస్టు అగ్రనేత, పోలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ తాజాగా డిజిపి శివధర్ రెడ్డి ముందు తన అనుచరులతో పాటు లొంగిపోయినట్లుగా వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఆయనతో పాటు తక్కెల్లపల్లి వాసుదేవరావు, కందగట్ల యాదగిరి అలియాస్ భాస్కర్, వణిత వంటి నేతలతో పాటు మరో ఆరుగురు కూడా లొంగిపోయిన వారిలో ఉన్నట్లు సమాచారం. నూతన డిజిపి శివధర్ రెడ్డి త్వరలో మల్లోజులతో పాటు మిగతా వారిని మీడియా ముందు ప్రవేశపెట్టే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది.




# ప్రపంచం
WORLD NEWS

## విమానాశ్రయంలో ఢీకొన్న రెండు విమానాలు : ఒకరికి స్వల్ప గాయాలు



న్యూయార్క్‌లోని లాగార్డియా విమానాశ్రయంలో ఢీకొన్న రెండు విమానాలు. ఈ ఘటనలో ఒక వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. టాక్సీ సమయంలో ఈ ప్రమాదం సంభవించగా, వేగం చాలా తక్కువగా ఉండడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరలేదు. ఒక విమానం 32 మంది ప్రయాణికులతో వర్జీనియాలోని రోనోక్‌కు బయలుదేరుతుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. మరో విమానం 61 మంది ప్రయాణికులతో నార్త్ కరోలినాలోని చార్లెట్ నుంచి ల్యాండ్ అవుతోంది.



## 'టెస్లా' కంపెనీపై అమెరికాలో కేసు

**శాన్‌ఫ్రాన్సిస్కో (అమెరికా):** టెస్లాపై అమెరికాలో కేసు నమోదైంది. టెస్లా కారు డిజైన్ లోపం కారణంగా మంటలు చెలరేగినప్పుడు తలుపులు తెరవడం కష్టతరం కావడంతో తమ కుమార్తె అందులో నుంచి బయటకు రాలేక మరణించిందని తమ దావాలో తల్లిదండ్రులు ఆరోపించారు. శాన్‌ఫ్రాన్సిస్కో శివారు ప్రాంతంలో మద్యం తాగి డ్రగ్స్ తీసుకున్న డ్రైవర్ చెట్టును ఢీకొట్టినప్పుడు 19 ఏళ్ల ఆర్ట్స్ విద్యార్థిని క్రిస్టా సుకహారా ట్రక్కు వెనుక ఉన్నది. కారులో ఉన్న నలుగురిలో, డ్రైవర్ సహా ముగ్గురు మృతి చెందారు. కాగా, వెనుక ఉన్న కారుకు మంటలు అంటుకోవడంతో, లోపల ఉన్న క్రిస్టా తలుపులు తెరుచుకొని బయటకు వచ్చేందుకు ప్రయత్నించింది. కానీ, తలుపు తెరుచుకోకపోవడంతో, మంటలు, దట్టమైన పొగ కారణంగా ఆమె కారులోనే సజీవ దహనమైంది. ఈ ఘటనపై ఆమె తల్లిదండ్రులు కోర్టులో కేసు వేశారు. సాంకేతిక లోపమే తమ కుమార్తె ప్రాణాలు హరించిందని ఆరోపించారు. టెస్లా కార్లతో వివిధ భద్రతా సమస్యలు ఉన్నాయని పలువురు ఆరోపిస్తున్న నేపథ్యంలో ఈ దావా దాఖలు కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# భారత్‌తో రష్యా వ్యూహాత్మక భాగస్వామ్యం

### రష్యా అధ్యక్షుడు పుతిన్



**సోచీ (రష్యా) :** భారత్‌తో తమ దేశానికి వ్యూహాత్మక భాగస్వామ్యం ఉందని, దానిని మరింత పటిష్టపరుచుకుంటామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. సోచీలో జరిగిన వాల్డై డిస్కషన్ క్లబ్ సదస్సులో పుతిన్ మాట్లాడుతూ, భారత్ అధికంగా క్రూడ్ ఆయిల్ దిగుమతి చేసుకుంటున్న విషయాన్ని ప్రస్తావించారు. తద్వారా ఏర్పడిన వాణిజ్య అసమతుల్యతను సవరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భారత్‌తో రష్యాకు ఎంతో కాలంగా మిత్రత్వం ఉందని, సుమారు పదిహేను సంవత్సరాల క్రితం కుదిరిన వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం అందులో భాగమేనని పుతిన్ వ్యాఖ్యానించారు. అమెరికా ఒత్తిడిని పట్టించుకోకుండా రష్యా నుంచి భారత్ చమురు దిగుమతులు కొనసాగించడాన్ని పుతిన్ అభినందించారు. అమెరికా విధించిన ప్రతీకార సుంకాల వల్ల భారత్‌కు కలిగే నష్టాన్ని రష్యా నుంచి క్రూడ్ దిగుమతులు సమతుల్యం చేస్తాయని అన్నారు. అదే సమయంలో భారత్ స్వతంత్ర దేశంగా ప్రతిష్ఠను పెంచుకుంటుందని అన్నారు. భారత్‌–రష్యా చమురు కొనుగోలు ఆపితే, 9 నుంచి 10 బిలియన్ అమెరికన్ డాలర్ల నష్టాన్ని చవిచూడాల్సి వస్తుంది. ఏ విదేశీ ఒత్తిడికీ ప్రధాని మోదీ తలొగ్గరని, భారత గౌరవం, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని కాపాడుతారని విశ్వసిస్తున్నానని పుతిన్ అన్నారు. వాణిజ్య అసమతుల్యత తొలగించేందుకు భారత్ నుంచి రష్యా మరిన్ని వ్యవసాయ ఉత్పత్తులు, ఔషధాలు కొనుగోలు చేయవచ్చని పుతిన్ అన్నారు. వ్యవసాయ ఉత్పత్తులు, ఫార్మా రంగంలో సహకారం పెంపొందించేందుకు రష్యా చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. రష్యా భారత్ ఆర్థిక సంబంధాలకు విస్తారమైన అవకాశాలు ఉన్నప్పటికీ, వాటిని పూర్తిగా వినియోగించుకోవాలంటే కొన్ని ప్రత్యేక సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ 5, 6 తేదీల్లో భారత్‌లో పుతిన్ పర్యటన ఖరారైన విషయం తెలిసిందే. ప్రతి ఏటా జరిగే భారత్ రష్యా శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు పుతిన్ భారత్‌కు రానున్నారు. ఈ సమావేశంలో ద్వైపాక్షిక అంశాలపై చర్చిస్తారని అంటున్నారు. అదే సమయంలో రక్షణ ఒప్పందాలు, ఇంధన రంగంలో సహకారం, వాణిజ్య సంబంధాలు మరింత బలోపేతం అవుతాయి.

## భారతీయ సినిమాల ప్రదర్శన నిలిపివేత

**ఒట్టావా :** కెనడాలోని ఒంటారియో ప్రావిన్స్‌లోని ఒక సినిమా థియేటర్ గత వారంలో రెండు వేర్వేరు సందర్భాలలో కాల్పులు, దాడుల ఘటనలు చోటుచేసుకోవడంతో, అక్కడ అనేక భారతీయ సినిమాల ప్రదర్శనలను నిలిపివేశారు. ఓక్‌విల్లేలోని ఫిల్మ్.కా సినిమాస్ అధికారులు ఈ దాడులను దక్షిణాసియా సినిమాల థియేటర్ ప్రదర్శనలతో ముడిపెట్టి, రిషబ్ శెట్టి 'కాంతారా: ఎ లెజెండ్ చాప్టర్ 1', పవన్ కళ్యాణ్ 'దే కాల్ హిమ్ ఓజి' ప్రదర్శనలను ఉపసంహరించుకున్నారు. హాల్టన్ పోలీసుల ప్రకారం, ఎర్రటి గ్యాస్ డబ్బాలను తీసుకెళ్తున్న ఇద్దరు అనుమానితులు అక్కడ ద్వారం వద్ద మంటను వెలిగించే ప్రయత్నం చేశారు. సెక్యూరిటీ కెమెరా వీడియోలో తెల్లవారుజామున 2 గంటలకు బూడిద రంగు ఎస్‌యువి వస్తున్నట్లు కనిపించింది. హూడీ ధరించిన ఒక వ్యక్తి థియేటర్ ప్రవేశద్వారం వైపు తిరిగి వెళ్లి పారిపోతున్నట్లు కనిపిస్తోంది. అదే ఎస్‌యువి మళ్ళీ రెండుసార్లు పార్కింగ్ స్థలానికి తిరిగి వచ్చింది. కొద్దిసేపటి తర్వాత, ఇద్దరు వ్యక్తులు థియేటర్ తలుపుల వద్దకు వచ్చి ఎర్రటి జెర్రీకాన్ల నుండి ద్రవాన్ని పోయడం ప్రారంభించినట్లు వీడియో చూపిస్తుంది. తర్వాత వారు అగ్గిపుల్ల వెలిగించి నేలపై విసిరారు. సెప్టెంబర్ 25న ఈ ఘటన చోటు చేసుకోగా, రెండవ దాడి వారం తర్వాత, అక్టోబర్ 2న జరిగింది. తెల్లవారుజామున 1:50 గంటలకు ఒకే అనుమానితుడు భవనం ప్రవేశ ద్వారాల గుండా అనేక రౌండ్ల కాల్పులు జరిపాడు. అతను పూర్తిగా నల్లటి దుస్తులు ధరించి, నల్లటి ముఖానికి ముసుగు వేసుకున్నాడు. ఈ దాడులకు ఆ ప్రాంతంలోని ఖలిస్తానీ తీవ్రవాదులతో సంబంధం ఉండవచ్చని వర్గాలు తెలిపాయి. అయితే హాల్టన్ పోలీసులు దీని ఉద్దేశ్యం గురించి ఏమీ చెప్పలేదు. గతంలో, ఓక్‌విల్లేలోని ఒక ఆలయానికి ఖలిస్తానీ బెదిరింపులు వచ్చినప్పటికీ, ఈ కేసులో వారి ప్రమేయం గురించి ఎటువంటి నిర్ధారణ లేదు.



## గుర్తు తెలియని డ్రోన్ల కారణంగా విమానాల నిలిపివేత

**అనుమానాస్పద డ్రోన్లు కనిపించడంతో, కొంత సేపు మూతబడి జర్మనీలోని మ్యూనిచ్ విమానాశ్రయం. భద్రతా అంశాలను పరిశీలించిన అనంతరం తిరిగి రాకపోకలను కొనసాగించారు. డెన్మార్క్, నార్వే,పోలాండ్ విమానాశ్రయాలు ఇటీవల గుర్తు తెలియని డ్రోన్ల కారణంగా విమానాలను నిలిపివేయగా, ఇప్పుడు జర్మనీలోనూ అలాంటి సంఘటన చోటు చేసుకుంది. డ్రోన్ల మూలాన్ని గుర్తించడానికి జర్మన్ అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.**

# ఈక్వడార్‌లో నిరసన జ్వాల





**క్విటో :** ఈక్వడార్‌లో ఇటీవల చోటుచేసుకున్న సామాజిక, రాజకీయ అందోళన ప్రజల జీవన విధానాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. ప్రభుత్వం ప్రకటించిన నూతన నిబంధనలను వ్యతిరేకిస్తూ, రాజధాని క్విటో మరియు ఇతర ప్రధాన నగరాల్లో విశ్వవిద్యాలయ విద్యార్థులు, కార్మికులు, కార్మిక సంఘాలు, స్థానిక గిరిజన సంఘాలు వీధుల్లోకి వచ్చి నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ఈక్వడార్ యొక్క ఆర్థిక సమస్యలు, ముడి చమురు ధరలు పడిపోవడం, కొవిడ్19 అనంతరం దేశంలో పెరిగిన నిరుద్యోగం, ప్రభుత్వ ఖర్చులను తగ్గించే చర్యలు వంటి కారణాలు ప్రజల్లో అసంతృప్తిని అమితంగా పెంచాయి. తాజా ప్రభుత్వ నిర్ణయాల్లో ట్యాక్సులు, అందుబాటులో ఉన్న అవసరమైన వస్తువుల రేటు పెంపు, విద్యా మరియు ఆరోగ్య రంగాలపై ఖర్చులు తగ్గించడం వంటి అంశాలు ప్రముఖంగా ఉన్నాయి.

ఈ సమస్యలపై ఆగ్రహించిన ప్రజలు క్విటో పట్టణంలోని ప్రధాన వీధులు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద పెద్ద సంఖ్యలో చేరి, ప్రదర్శనలు నిర్వహించారు. పోలీసులతో నిరసనకారులకు మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి, పలువురు గాయపడ్డారు. స్థానిక గిరిజన సంఘాల నేతలు ప్రభుత్వం దృష్టికి తమ డిమాండ్లు తీసుకెళ్లారు. కాగా, ప్రజల ఆందోళనకు ప్రతిస్పందనగా అధ్యక్షుడు డేనియెల్ నోబోవా అధ్యక్షతన ఉన్న ప్రభుత్వం, భద్రతా చర్యలు పటిష్టపరచింది. భారీగా పోలీసు బలగాలను, సైన్యం బెటాలియన్స్‌ను రంగంలోకి దింపింది. కొన్ని చోట్ల ఆందోళనకారులకు, భద్రతా దళాలకు మధ్య ఘర్షణలు కూడా జరిగాయి. పరిస్థితులను గమనించిన సర్కారు చర్చలకు రావాల్సిందిగా నిరసనకారులను కోరింది.

కానీ, వారు తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, ప్రజాప్రాతినిధ్యం కలిగిన పాలనా విధానాలను అమలు చేయాలని కోరుతున్నారు. ఈక్వడార్‌లోని పరిస్థితిని ఐక్యరాజ్యసమితి, అమెరికన్ రీజినల్ సమితి వంటి అంతర్జాతీయ సంఘాలు కూడా గమనిస్తున్నాయి. ప్రజల హక్కులను సంరక్షించడంలో ప్రభుత్వం ఉత్తమ మార్గాలు అన్వేషించాలని సూచిస్తున్నాయి. ప్రజా ఉద్యమాలు కొనసాగుతున్న ఈక్వెడార్‌లో, చర్చల ద్వారా సమస్యలకు పరిష్కార మార్గాలను ప్రభుత్వం కనిపెట్టాలని సామాజిక మేధావులు, రాజకీయ నేతలు సూచిస్తున్నారు.

## ఉపసంహరించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఫ్లైఓవర్ వద్ద కేంద్ర కార్మిక సంఘాలు ఎఐటియుసి, సిఐటియు, ఎఐయుటియుసి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్ మాట్లాడుతూ ప్రధాని మోదీ భారతదేశంలో కార్మిక వ్యతిరేక విధానాలను ఏ విధంగా అవలంబిస్తున్నారో అదే విధంగా పాలస్తీనాపై అమెరికా అండదండలతో ఇజ్రాయెల్ దేశం దురాగతాలు, నిత్యం పెరుగుతూ కార్మికవర్గాన్ని, ప్రజలను, బానిసలుగా మారుస్తూ అనేక వేధింపులకు, ఇబ్బందులకు గురిచేయడాన్ని తీవ్రంగా ఖండించారు. పాలస్తీనాలోని గాజా నగరాన్ని స్వాధీనం చేసుకుని పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాస్తూ, ప్రజలను కట్టు బానిసలుగా మారుస్తున్న తీరు దారుణమన్నారు. అమెరికా, ఇజ్రాయెల్ సేనలు ఇప్పటికే 2.65 లక్షల మందిని క్రూరం గా హింసించి చంపేశారని, ఇజ్రాయిల్, అమెరికా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజాస్వామ్యవాదులు ఒకటిన్నర లక్షల మంది కాళ్లూ, చేతులు విరగ్గొట్టి క్షతగాత్రులను చేసి, ఏ పని చేయకుండా చేసిన ఇజ్రాయిల్, అమెరికా సైన్యాల విధానాన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయన్నారు. పెట్టుబడుదారి విధానం నిత్యం బలహీన పడుతున్నప్పుడు పాలకులు ప్రజలను పక్కదారి పట్టించేందుకు, గందరగోళాన్ని సృష్టించేందుకు, యుద్ధాలను ప్రేరేపించి వారిలో అభద్రతా భావాన్ని పెంచి, వారి కనీస హక్కులను కాలరాయడాన్ని కూడా ఆయన తీవ్రంగా ఖండించారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ ఇజ్రాయెల్ గాజా నగరాన్ని, పాలస్తీనా భూభాగాన్ని హస్తగతం చేసుకుని, ఖనిజ సంపదను దోచుకునేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సహకారంతో పాలస్తీన ప్రజలపై, భూభాగంపై దోపిడీ చేసేందుకు, పాలస్తీనా దేశాన్ని నామరూపాలు లేకుండా చేస్తామని అమెరికా హెచ్చరిక చేయడం, 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టి పాలస్తీనా ప్రజానీకాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో ఎఐటియుసి సీనియర్ నాయకుడు వి.ఎస్.బోస్, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎండి.యూసుఫ్, ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహా, కార్యదర్శులు బి.వెంకటేశం, ఎన్.కరుణకుమారి, నాయకులు ఉమర్‌ఖాన్, లతీఫ్, ఇంద్రసేనా, ఎస్.రాజమౌళి, సిఐటియు నాయకులు జె.వెంకటేష్, పాలడుగు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దగ్గు మందు!

(మొదటి పేజీ తరువాయి)

దగ్గు సిరప్‌లలో హానికర పదార్థాలు ఉండవచ్చు. సంబంధిత సిరప్‌ల అమ్మకాన్ని ఆ ప్రాంతాల్లో నిషేధించారు. ఈ సిరప్‌లలో ఏవైనా ప్రమాదకర రసాయనాలు లేదా కలుషిత పదార్థాలు ఉన్నాయా? లేక ఒకటి రెండు బ్యాచ్‌లలో ఇలాంటి సమస్యలు తలెత్తాయా? అనేది దర్యాప్తు చేస్తున్నారు. అయితే, ఆరంభంలోనే ప్రభుత్వ యంత్రాంగం, ఔషధ నియంత్రణ సంస్థలు ఎందుకు దర్యాప్తును ప్రారంభించలేదన్న ప్రశ్న తెరపైకి వస్తున్నది. అదే విధంగా బాధిత బాలలకు ఏరకమైన చికిత్సను అందించారన్న వివరాలు కూడా వెల్లడి కావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఏదిఏమైనా దీనిని సాధారణ పొరపాటుగా భావించడానికి ఎంతమాత్రం వీలులేదు. ఎక్కువగా కలుషితత, తయారీ లోపాలు, లేదా అనుమానిత రసాయన మిశ్రమాలు కారణంగా ఈ ఘోరం జరిగి ఉండవచ్చు. వాస్తవానికి చిన్నారులకు ఇచ్చే సిరప్‌లకు అత్యున్నత నాణ్యత ప్రమాణాలు ఉండాలి. ప్రతి బ్యాచ్‌ను పరీక్షించాలి; కానీ, మన దేశంలో కొన్ని చోట్ల లోపాలు ఉంటాయి. నియంత్రణ తప్పుల కారణంగా ఇలాంటిదే ప్రమాదాలు. అధికారుల స్పందనలు, నిషేధాల చర్యలు, దర్యాప్తు వేగంగా ఉండాలి. అప్పుడే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయి.

## ఇక భూసేకరణే

### ఎపి మంత్రి మండలి కీలక నిర్ణయాలు

**అమరావతి:** ఎపి రాజధాని ప్రాంతంలో భూ సమీకరణ కింద ముందుకు రాని రైతుల భూములను ఇకపై భూసేకరణ కింద తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రి మండలి సమావేశంలో వివిధ కీలక అంశాలపై మంత్రివర్గం చర్చించి నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న రాజధాని నిర్మాణపనులకు కొందరు రైతులు భూములు ఇవ్వకపోవడం వల్ల సీడ్ యాక్సెస్ రోడ్డుతో పాటు కొన్ని కీలక నిర్మాణాలకు ఆటంకం కలుగుతోందని మంత్రివర్గం భావించింది. భూసేకరణ కంటే భూ సమీకరణ వల్ల మేలు జరుగుతుందని ప్రభుత్వం రైతులకు విజ్ఞప్తి చేస్తూ వస్తోంది. అయినప్పటికీ వారు ఆసక్తి చూపకపోవడంతో భూసేకరణ చట్టం 2013 ద్వారా తీసుకోవాలని మంత్రివర్గం తీర్మానించింది. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15 వేల ఆర్థిక సాయం అందించే పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం లాంఛనంగా ప్రారంభించనున్నారు. విజయవాడ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో ఈ పథకాన్ని సీఎం ప్రారంభిస్తారు. ఈ మేరకు పథకం ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్నికల్ హబ్స్ (లిఫ్ట్) పాలసీ 202429 అనుబంధ ప్రతిపాదనలకు, కారవాన్ పర్యాటకానికి, అమత్ పథకం 2.0 పనులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతి రాజధానిలో నిర్మాణ పనుల వేగవంతానికి స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్‌పీవీ) ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. అమరావతి సహా రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంస్థలకు భూకేటాయింపుల ప్రతిపాదనలకు,కుష్ఠు వ్యాధి పదం తొలగించేందుకు వీలుగా చట్టసవరణ చేయాలని నిర్ణయించింది. విద్యుత్ శాఖకు సంబంధించి వివిధ ప్రతిపాదనలకు, కార్మిక చట్టాల్లో సవరణల ప్రతిపాదనలను మంత్రివర్గం ఆమోదించింది. మొత్తం 23 అంశాలపై కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శా మంత్రి కొలుసు పార్థసారధి మీడియాకు వివరించారు. నీటి వినియోగదారుల సంఘాల్లో యాజమాన్య కమిటీ సభ్యునిగా ఎంపికకు ఇద్దరు పిల్లల నిబంధన తొలగించారు. ఈ సవరణ ద్వారా ఏపీ ఎఫ్ఎంఐఎస్ చట్టం, 1997 సెక్షన్ 14లోని సబ్ సెక్షన్ 5 తొలగించబడుతుంది. ఎన్‌హెచ్‌ఎస్ఎస్ దశ1లో రాకెట్ల గ్రామం సమీపంలో అమిద్యాల లిఫ్ట్ పథకాన్ని ప్రారంభించేందుకు రూ.72.30 కోట్ల విలువైన రెండు పనులకు పరిపాలనా ఆమోదాన్ని ఇచ్చే ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ప్రకాశం బ్యారేజీ, దివిసీమ ప్రాంతం రెండింటి కీలకమైన భద్రత, నిర్మాణ సమగ్రత కోసం రూ.449.92 లక్షల విలువైన పనులకు ఆమోదం రూ.3,19,48,000 అంచనా వ్యయంతో 'వైఎస్ఆర్ కడప జిల్లాలోని మైలవరం ఆనకట్ట మరమ్మతు పనులకు ఆమోదం, ఇవిగాక జలవనరుల శాఖలో వివిధ మరమ్మతులకు అవసరమైన నిధుల మంజూరుకు మంత్రివర్గం ఆమోదం లభించింది. రాష్ట్రంలో కారవాన్ టూరిజం ప్రోత్సహించే పాలసీలో మార్పు ప్రతిపాదనకు ఆమోదం. దీనివల్ల కారవాన్ పెట్టే వారికి లైఫ్ టాక్సు రిబేటు, పార్కులు ఏర్పాటు చేసే వారికి స్టాంప్ డ్యూటీలు, ప్రోత్సాహకాలు అందజేయబడతాయి.

## భారీ వర్ష సూచన

(మొదటి పేజీ తరువాయి)

వీస్తాయని చెప్పారు. సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, జనగామ, వరంగల్, హనుమకొండ, ములుగు, భూపాలపల్లి, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల, జగిత్యాల, హైదరాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్నారు. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## సీట్ల సర్దుబాటు

(మొదటి పేజీ తరువాయి)

ఒక మాట కూడా అనడం లేదన్నారు. ట్రంప్ చేసే తప్పులను కూడా మోదీ ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. అమెరికాలో చదువుతున్న వారు హెచ్1బి వీసాకోసం లక్ష డాలర్లు చెల్లించాలనడం అన్యాయమని, అమెరికాలో భారత వ్యాపార సంస్థలపై విధిస్తున్నట్టు భారతదేశంలోని అమెరికా వ్యాపారాలపై కూడా పన్నులు విధించే అవసరం ఉంటుందని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విషయంలో ప్రధాని మోదీ తన వైఖరిని స్పష్టం చేయాలని కూనంనేని డిమాండ్ చేశారు. ఏ జాతికి ద్రోహం జరిగినా, ఆ జాతికి భారతదేశం మద్దతుగా ఉండేదని గుర్తు చేశారు. సయ్యద్ అజీజ్ పాషా మాట్లాడుతూ భారతదేశ వృద్ధి 0.3 శాతం తగ్గిందని, ఉత్పత్తి రంగం 6 నుంచి 3.6 శాతానికి తగ్గిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్పత్తి రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## రూ.419 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

ఒకరోజు ముందుగానే పెద్ద ఎత్తున మద్యం కొనుగోలు చేశారు. ఈ కారణంగా అక్టోబర్ 1వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైన్ షాపులు, లిక్కర్ మార్ట వద్ద విపరీతమైన రద్దీ కనిపించింది. పలుచోట్ల మద్యం కోసం జనం బారులు తీరిన దృశ్యాలు కనిపించాయి. పండుగ సీజన్తో పాటు డ్రై డే కూడా కలిసి రావడమే ఈ భారీ అమ్మకాలకు ప్రధాన కారణమని అధికారులు విశ్లేషిస్తున్నారు.









## సందడిగా అలయ్ బలయ్

(మొదటి పేజీ తరువాయి)

సాగింది. ఈ సందర్భంగా ప్రముఖులను దత్తాత్రేయ సత్కరించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యానాయుడు, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు, సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ కె. నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభపక్ష నాయకులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ నాయకులు సయ్యద్ అజీజ్ పాషా, టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నంప్రభాకర్, సినీ నటులు అక్కినేని నాగార్జున, బ్రహ్మానందం, బిజెపి ఎంపిలు డాక్టర్ కె.లక్ష్మణ్, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి ఎంఎల్‌ఏ సుజనా చౌదరి, సుప్రీం కోర్ట్ మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ, టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, మాజీ ఎంపి వి.హనుమంతావు, ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, అరుణోదయ సాంస్కృతిక సంస్థ నాయకురాలు విమలక్క, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు. కాగా సోదరభావాన్ని పెంపొందించే వేడుక అలయ్ బలయ్ అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. ఈ మేరకు రాష్ట్రపతి తన సందేశాన్ని పంపించారు. తెలంగాణ ఆచారాలను పునరుజ్జీవింపజేయడానికి అలయ్ బలయ్ పండుగను ప్రారంభించిన బండారు దత్తాత్రేయకు, తెలంగాణ ప్రజలకు రాష్ట్రపతి తన సందేశంలో అభినందించారు.

**అలయ్ బలయ్ తెలంగాణ ఆత్మ : బండారు దత్తాత్రేయ**

అలయ్ బలయ్ ఒక సంప్రదాయం మాత్రమే కాదని, తెలంగాణ ఆత్మ అని బండారు దత్తాత్రేయ అభివర్ణించారు. స్వదేశీ భావనతో ముందుకు వెళ్లాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని రైతులకు సూచించారు. తెలంగాణ చరిత్రలో ప్రతీ మార్పులో యువత కీలకపాత్ర పోషించిందన్నారు. పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు బండారు దత్తాత్రేయ సూచించారు.

**అందరం కలిసి ఉండాలనేది అలయ్ బలయ్ ఉద్దేశం : వెంకయ్యనాయుడు**

ఎం. వెంకయ్యానాయుడు మాట్లాడుతూ వేషభాషలు వేరైనప్పటికీ అందరం భారతీయులమనే భావనతో కలిసి ముందుకెళ్తున్నామన్నారు. అందరం కలిసి ఉండాలనేది అలయ్ బలయ్ ఉద్దేశమన్నారు.

**జిఎస్‌టితో అసలైన పండుగ తెచ్చిన మోదీ : జి.కిషన్ రెడ్డి**

పండుగల సీజన్‌లో ప్రధాని మోదీ మరో పండుగ ఇచ్చారని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. జిఎస్‌టి తగ్గించి నిజమైన అలయ్ బలయ్ మోదీ కల్పించారన్నారు. బయట రాజకీయ నేతలు చాలెంజ్‌లు విసురుకుంటారని, కానీ పండగ పూట ఒకే వేదికపైకి తీసుకు వచ్చి కలుసుకునే విధంగా ఏర్పాటు చేసిన కార్యక్రమమే అలయ్ బలయ్ అని అన్నారు.

**దత్తాత్రేయ అజాత శత్రువు : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ దత్తాత్రేయ అజాత శత్రువని అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనను ప్రేమిస్తారని కొనియాడారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజాభిప్రాయం మేరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు వెళ్లాలని అభిప్రాయపడ్డారు. తెలంగాణ సాధన కోసం అందరం ఐక్యంగా పోరాటం చేశామని గుర్తు చేశారు. బయట కత్తులు దూసుకునే వాళ్ళు, ఇక్కడికి రాగానే అలయ్ బలయ్ చేసుకుంటారనివివరించారు. ఎన్నికలు అంటేనే పోటీ అని, ఆ క్రమంలో రాజకీయాలు సర్వ సాధారణమన్నారు. ప్రశాంతంగా ఎన్నికల్లో పాల్గొందామని పొన్నం అన్నారు.

**మానవత్వాన్ని చాటే అలయ్ బలయ్ : కూనంనేని**

అలయ్ బలయ్ కార్యక్రమం మానవత్వాన్ని చాటే గొప్ప కార్యక్రమం అని కూనంనేని సాంబశివ రావు అన్నారు. బండారు దత్తాత్రేయ రాజకీయాలకు అతీతంగా అన్నిరాజకీయ పార్టీలను ఆహ్వానించి, ఆత్మీయతతో అలయ్ బలాయ్ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. పార్టీల సిద్ధాంతాలు పక్కన పెట్టి, మనిషి కేంద్రంగా మానవత్వం చాటేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, కమ్యూనిస్టులుగా తాము పాల్గొన్నామని, మనుషులందరూ ఒక్కటే అనే ఉద్దేశం ఈ కార్యక్రమం ద్వారా చాటి చెప్పారన్నారు.

**మన బండారు అందరి బంధువు : డాక్టర్ కె. నారాయణ**

రాజ్యాంగ సమైక్యతతో రాజ్యాంగాన్ని, సెక్యూలరిజాన్ని కాపాడుకోవాలని డాక్టర్ కె.నారాయణ పిలుపునిచ్చారు. 'అలయ్ బలయ్' రాజకీయాలకు అతీతమైన కార్యక్రమం అని అంటున్నారని, రాజకీయం లేకుండా ఏ కార్యక్రమం ఉండదని, కానీ రాజకీయ ఐక్యత అవసరమని ఆయన స్పష్టం చేశారు.

**దత్తన్నను చూస్తే రాజకీయాలు మర్చిపోతాం : మహేశ్ కుమార్ గౌడ్**

బండారు దత్తాత్రేయను చూస్తే రాజకీయాలు మర్చిపోతామని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. అన్ని పార్టీలకు ఆత్మీయుడు బండారు దత్తాత్రేయ అని అన్నారు. అందరినీ కలిపే వేదిక అలయ్ బలయ్ అని చెప్పారు. ఎన్నికల వరకే పార్టీలు, ఆ తర్వాత ప్రజలంతా కలిసికట్టుగా ఉండాలన్నారు.

వి.హనుమంతరావు మాట్లాడుతూ వచ్చే ఏడాది 'అలయ్ బలయ్ కార్యక్రమాన్ని రాయలసీమలో నిర్వహించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, ఈ బిల్లుకు ఎవరూ అడ్డు పడ వద్దని సూచించారు.

**ఇలాంటి కార్యక్రమాలతో సంప్రదాయాలు తెలుస్తాయి : ఎన్.వి.రమణ**

అలయ్ బలయ్ లాంటి కార్యక్రమాలతో మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రజలకు తెలుస్తాయని జస్టిస్ ఎన్.వి. రమణ అన్నారు.



# జనరల్

STATE & REGIONAL NEWS

## డిజిపి కార్యాలయంలో గాంధీ జయంతి



ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురువారం గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. డిజిపి బి.శివధర్‌రెడ్డి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి, గౌరవ వందనం సమర్పించారు. మహాత్ముని త్యాగాలు, ఆయన చూపిన మార్గాన్ని స్మరించుకుంటూ పోలీసు అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మహేష్ ఎం.భగవత్, ఏఐజి రమణ కుమార్, తెలంగాణ పోలీస్ ప్రధాన కార్యాలయం అధికారులు, సిబ్బందితో పాటు ఇతర ఉద్యోగులు పాల్గొని మహాత్మునికి గౌరవ వందనం సమర్పించారు. గాంధీ జయంతి సందర్భంగా ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక అలంకరణలు చేసి, పుష్పాలతో గాంధీజీ చిత్రపటాన్ని అలంకరించడం జరిగింది. అధికారులు, సిబ్బంది అందరూ కలిసి గాంధీజీ ఆలోచనలను స్మరించుకుంటూ, దేశ నిర్మాణంలో ఆయన చూపిన మార్గం ప్రాధాన్యతను గుర్తుచేసుకున్నారు.

# ‘విలువలతో కూడిన వృద్ధి’.. కేరాఫ్ తెలంగాణ

‘జీటో కనెక్ట్ 2025’ ప్రారంభోత్సవంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు




ప్రజాపక్షం/హైదరాబాద్: ‘విలువలతో కూడిన వృద్ధి’ కేరాఫ్‌గా తెలంగాణ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా మారిందని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అత్యంత అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను కోరారు. జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్(జీటో) హైదరాబాద్ ఛాప్టర్ ఆధ్వర్యంలో హైటెక్స్, హెచ్ఐసిసిలలో మూడ్రోజుల పాటు నిర్వహించనున్న ‘జీటో కనెక్ట్ 2025’ను కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, కిషన్ రెడ్డితో కలిసి శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒకప్పుడు పారిశ్రామికవేత్తలు ప్రభుత్వాలిచ్చే రాయితీలు, ప్రోత్సాహకాలను చూసే పెట్టుబడులు పెట్టేవారన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఇప్పుడు వారి ఆలోచన తీరు కూడా మారిందన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నిర్ణ యం తీసుకుంటున్నారన్నారు. ముఖ్యంగా వృద్ధి నైతికమైనదా, సమ్మిళితమైనదా, సుస్థిరమైనదా..? అని అధ్యయనం చేసిన తర్వాతే అడుగు ముందుకేస్తున్నారన్నారు. భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, భవిష్యత్తునే తెలంగాణ నిర్మిస్తోందన్నారు. తెలంగాణ అవకాశాల ఖని అని, పరిశ్రమల ఏర్పాటుకు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే అత్యంత అనుకూల పరిస్థితులున్నాయని వివరించారు. ఇతర ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టే ముందు ఒక్కసారి తెలంగాణలో పర్యటించిన తర్వాత నిర్ణయం తీసుకోవాలని కోరారు. జైన సమాజం ‘సేవా’ స్ఫూర్తిని, తెలంగాణ ఇన్నోవేషన్ ఎకో సిస్టమ్ తో అనుసంధానిస్తే ప్రపంచం కోరుకుంటున్న నైతిక వృద్ధి నమూనా ఆవిష్కృతమవుతుందన్నారు. నిజమైన యూనికార్న్ అంటే బిలియన్ డాలర్ల విలువ కాదని, లక్షలాది మంది జీవితాలను ప్రభావితం చేయడమని యువ పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలకు సూచించారు. కార్యక్రమంలో ప్రముఖ యోగా గురువు రాందేవ్ బాబా, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, జీటో హైదరాబాద్ ఛాప్టర్ ప్రతినిధులు రోహిత్ కొఠారి, లలిత్ చోప్రా, విశాల్ అంచాలియా, బివిల్ భండారీ, సుశీల్ తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్‌టి వసూళ్ల వృద్ధిలో అట్టడుగున తెలంగాణ

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు

ప్రజాపక్షం/హైదరాబాద్: వస్తు, సేవల పన్ను (జిఎస్‌టి) తాజా (సెప్టెంబర్ 2025) వసూళ్ల వృద్ధి రేటులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అట్టడుగున ఉండటం దారుణమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక విధ్వంసానికి సంబంధించిన మరో స్పష్టమైన సూచిక ఇదేనని ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రెండేళ్ల క్రితం కెసిఆర్ సమర్థ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో పండుగ వచ్చినా, పబ్బం వచ్చినా కూడా అన్ని రంగాలూ నేలచూపులే చూస్తున్నాయని పేర్కొన్నారు. వ్యవసాయం నుండి రియల్ ఎస్టేట్ వరకూ అన్ని రంగాల్లోనూ దైన్యమే తాండవిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసాన్ని వెంటనే ఆపేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పంపిణీ

ప్రారంభించిన మంత్రి పొన్నం



ప్రజాపక్షం/హైదరాబాద్ : డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రుల నివాస ప్రాంగణంలో హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ప్రారంభించారు. నాలుగు నియోజకవర్గాలకు చెందిన డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. కోర్టు కేసుల కారణంగా ఆగిపోయి, తాజాగా కోర్టు క్లియరెన్స్ పొందిన చార్మినార్, మలక్‌పేట, యాకత్‌పుర, చాంద్రాయణగుట్ట నియోజకవర్గాల లబ్ధిదారులు ఈ పట్టాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. మంకల్‌లో డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు జిహెచ్ఎంసి ప్రాంత నివాసితులకు ఇళ్ల కేటాయింపు పథకంలో భాగంగా, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం మంకల్ గ్రామంలో ఇళ్ల నిర్మాణం పూర్తయింది. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం హైదరాబాద్ జిల్లాకు చెందిన 1730 మంది లబ్ధిదారుల జాబితాను ప్రచురించింది. ఈ లబ్ధిదారులకు మంకల్ ఫేజ్ II స్థానంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించారు. అందులో భాగంగా, చార్మినార్, మలక్‌పేట, యాకత్‌పుర, చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో ఉన్న లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ ప్రక్రియ ప్రారంభించారు.

**మొత్తం 1024 మంది లబ్ధిదారులు**

అంబర్‌పేట 134, బహదూర్‌పుర 294, బండ్లగూడ 155, చార్మినార్ 209, సైదాబాద్ 206, ఇతర ప్రాంతాల్లోని 28 డబుల్ బెడ్‌రూమ్‌లు అందచేశారు. ఈ ఆరు ప్రాంతాలతో సహా మొత్తం 1024 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించగా, శుక్రవారం మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా 75 మంది లబ్ధిదారులు తమ పట్టాలను అందుకున్నారు. మిగిలిన లబ్ధిదారులకు త్వరలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పట్టాలు పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

### ఫలక్‌నుమా ఆర్‌ఓబి ప్రారంభం




పాతబస్తీలోని ప్రజలకు ట్రాఫిక్ కష్టాల నుంచి ఊరట లభించింది. సికింద్రాబాద్ ఫలక్‌నుమా బ్రాడ్‌గేజ్ లైన్‌పై ఫలక్‌నుమా వద్ద రూ. 52.03 కోట్ల వ్యయంతో నిర్మించిన సమాంతర రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఓబి)ని శుక్రవారం హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసీలతో కలిసి ప్రారంభించారు. జిహెచ్ఎంసి నిధులతో చేపట్టిన ఈ ప్రాజెక్టులో పాత ఆర్‌ఓబిని పునరుద్ధరించడంతో పాటు, దానికి సమాంతరంగా నాలుగు వరుసల కొత్త ఆర్‌ఓబిని నిర్మించారు. ఈ ఆర్‌ఓబి ప్రారంభంతో బార్కస్ జంక్షన్ నుంచి ఫలక్‌నుమా బస్ డిపో, రైల్వే స్టేషన్, చార్మినార్ వైపు వెళ్లే వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు పూర్తిగా తొలగిపోనున్నాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండీ, మీర్జా రహమత్ బేగ్, ఎమ్మెల్యేలు మహమ్మద్ ముబీన్, మీర్ జుల్ఫికర్ అలీ, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, చార్మినార్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# పక్షం రోజుల పాటు ‘స్వచ్ఛతా హీ సేవ’

కాచిగూడ రైల్వే స్టేషన్‌లో అధికారుల శ్రమదానం



ప్రజాపక్షం/హైదరాబాద్: దక్షిణ మధ్య రైల్వే అధికారులు గత నెల 17న మొదలు పెట్టిన ‘స్వచ్ఛతా హీ సేవ’ కార్యక్రమాన్ని గురువారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ముగించారు. ఈ సందర్భంగా కాచిగూడ రైల్వేస్టేషన్‌లో దక్షిణ మధ్య రైల్వే జిఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ అధికారులచేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ సంతోష్ కుమార్ వర్మతో పాటు ఇతర సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. కాచిగూడ రైల్వేస్టేషన్‌లో జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, అధికారులు సిబ్బందితో కలిసి శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. జిఎం అధికారులతో కలిసి కాచిగూడ రైల్వే స్టేషన్‌లోని స్టేషన్ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. జనరల్ మేనేజర్ స్టేషన్‌లో సఫాయి మిత్రలను సత్కరించారు. వ్యాస రచన, యు డ్రాయింగ్ పోటీల విజేతలకు బహుమతులు కూడా అందజేశారు. ప్రజలలో అవగాహన కల్పించడానికి స్టేషన్‌లో రైల్వే ఉద్యోగులు పరిశుభ్రత అనే అంశంపై వీధి నాటక ప్రదర్శనను ప్రదర్శించారు. స్వచ్ఛత అనే అంశంపై సాంస్కృతిక కార్యక్రమం కూడా జరిగింది. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ.. మనం స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభించి 11వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. స్వచ్ఛత అనేది కేవలం ఒక రోజు కార్యకలాపం కాదని, ఏడాది పొడవునా ప్రతిరోజూ పాటించాలని జనరల్ మేనేజర్ పేర్కొన్నారు. రైళ్లు, స్టేషన్లతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి పౌరుడి విధి అని ఆయన పేర్కొన్నారు. అధికారులు మరియు సిబ్బంది స్వచ్ఛత ప్రచారంలో చురుకుగా పాల్గొనాలని మరియు వారి కుటుంబ సభ్యులు, పొరుగువారిని స్వచ్ఛ భారత్ మిషన్‌లో పాల్గొనేలా ప్రోత్సహించాలని జనరల్ మేనేజర్ సూచించారు. కాచిగూడ స్టేషన్‌లో స్వచ్ఛ భారత్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో హైదరాబాద్ డివిజన్ చేసిన కృషిని ఆయన అభినందించారు. దక్షిణ మధ్య రైల్వే అక్టోబర్ 2 నుండి 15 అక్టోబర్ వరకు జరుపుకోబోతున్న ‘స్వచ్ఛత పఖ్వాడా’ ప్రచారాన్ని కూడా చేపడుతోంది. దక్షిణ మధ్య రైల్వే స్వచ్ఛత పఖ్వాడా ప్రచారంలో భాగంగా స్టేషన్లు, రైళ్లు, ట్రాక్‌లు, కాలనీలు, కార్యాలయ ప్రాంగణాలు, మొదలైన వాటిని పరిశుభ్రంగా ఉంచడంపై ఆదేశాల ప్రకారం ప్రజా అవగాహన కార్యక్రమాలు ప్రత్యేక డ్రైవ్‌లు, శుభ్రత డ్రైవ్ చొరవలను నిర్వహిస్తుందన్నారు.

# జాగృతి నూతన రాష్ట్ర కార్యవర్గం

ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యవర్గాన్ని, అనుబంధ విభాగాల కమిటీనిలను జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. సంస్థ ఆశయాలకు అంతికమై పని చేయాలని నూతనంగా నియమితులైన వారికి సూచించారు. జాగృతి కార్యనిర్వాహక అధ్యక్షునిగా లకావత్ రూప్‌సింగ్, ప్రధాన కార్యదరిగా రంగు నవీన్ ఆచారిలను నియమించారు. జిల్లాలకు అధ్యక్షులను, పలు జిల్లాలకు మహిళా విభాగం అధ్యక్షులను కూడా నియమించారు.

జాగృతి కమిటీ: జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, కార్యనిర్వాహక అధ్యక్షుడు లకావత్ రూప్ సింగ్, ఉపాధ్యక్షులు రియాజుద్దీన్, మంచాల వరలక్ష్మి, పుస్కూరి శ్రీకాంత్‌రావు, కొట్టాల యాదగిరి, కోల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రంగు నవీన్ ఆచారి, రాష్ట్ర కార్యదర్శులు జాడి శ్రీనివాస్, గుంటి సుందర్

సేనాపతి అర్చన. జాగృతి రాష్ట్ర అనుబంధ విభాగాలు: కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడుజూపల్లి శ్రీనివాస్, జాగృతి వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరమణ మూర్తి, బంజారా రాష్ట్ర అధ్యక్షుడు కేతావత్ రవీందర్ నాయక్, యువ జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ హుస్సేన్, యువ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నవీన్ గోగికార్, జాగృతి ఎంబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాకింకర్ సురేందర్, ఎంబిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి కోటేశ్వర చారి, బిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్రారం శ్రీనివాస్ రజక.



గాంధీ జయంతి సందర్భంగా దిల్‌సుఖ్‌నగర్‌లో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఐప్సో రాష్ట్ర కో–ఆర్డినేటింగ్ జనరల్ సెక్రెటరీ కెవిఎల్, జనరల్ సెక్రెటరీ కాచం సత్యనారాయణ, రంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రెటరీ శ్రీధర్, కాచం సాయి తదితరులు.

# రైల్వేకు రికార్డు స్థాయిలో ఆదాయం

ఆరు నెలల్లో రూ.10,143 కోట్లు

దక్షిణ మధ్య రైల్వే సిపిఆర్‌ఒ ఎ.శ్రీధర్ వెల్లడి



ప్రజాపక్షం/హైదరాబాద్: దక్షిణ మధ్య రైల్వే సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ ఏడాది ఏప్రిల్ నుండి సెప్టెంబర్ మధ్య కాలంలో అత్యుత్తమంగా రూ.10,143 కోట్ల స్థూల ఆదాయాన్ని సమకూర్చుకుందని దక్షిణ మధ్య రైల్వే సిపిఆర్‌ఒ ఎ.శ్రీధర్ వెల్లడించారు. ఇందులో సరుకు రవాణా రంగం లో 71.14 మిలియన్ టన్నులను సరఫరా చేసి రూ.6,635 కోట్ల ఆదాయాన్ని పొందిందని, అలాగే ప్రయాణీకుల విభాగం నుండి రూ.2,991 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసిందని ఆయన తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో సరుకు రవాణా, ప్రయాణీకుల విభాగాలలో అత్యుత్తమ పనితీరును కనబరిచింది. 2025 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు రూ.10,143 కోట్ల స్థూల ఆదాయాన్ని నమోదు చేసిందని తెలిపారు. ఇది 2024–25లో నమోదైన రూ.9,966 కోట్ల ఆదాయం కంటే 1.7శాతం ఎక్కువ. ఈ కాలంలో రూ.2,991 కోట్ల ప్రయాణీకుల ఆదాయం, రూ.6,635 కోట్ల సరుకు రవాణా ఆదాయం దీనికి దోహదపడింది. అదేవిధంగా జోన్ మునుపెన్నడూ లేని విధంగా సరుకు రవాణాలో 71.14 మిలియన్ టన్నుల సరకు లోడింగ్‌ను సాధించిందని శ్రీధర్ తెలిపారు. ఇది 2024–25లో లోడ్ చేయబడిన 67 మిలియన్ టన్నుల మునుపటి ఉత్తమ సరుకు రవాణా లోడింగ్ కంటే 6 శాతం ఎక్కువగా నమోదైందన్నారు. దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది అసాధారణ సమిష్టి కృషి, అన్ని విభాగాల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఫలితంగా రికార్డు స్థాయి పనితీరును సాధించగలిగిందని ఆయన తెలిపారు. ఈ దిశలో నిరంతర ప్రయత్నం ఫలితంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి 6 నెలల్లో జోన్ 71.14 మిలియన్ టన్నుల సరుకు రవాణా వస్తువులను రవాణా చేయడం ద్వారా అత్యుత్తమ సరుకు రవాణాను నమోదు చేసింది. ఇదే కాలంలో గత సంవత్సరంలోని సరుకు రవాణా కంటే ఇది 4.13 మిలియన్ టన్నులు ఎక్కువ (67 మిలియన్ టన్నులు). ఇనుప ఖనిజం, ఉక్కు కర్మాగారాలకు ముడి పదార్థాలు, సిమెంట్ మొదలైన వస్తువుల లోడింగ్ పెరగడం వల్ల సరుకు రవాణాలో మెరుగుదల ప్రధానంగా ఉంది. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ అద్భుతమైన ఆదాయాలను సాధించినందుకు సంతృప్తి వ్యక్తం చేస్తూ దక్షిణ మధ్య రైల్వే బృందాన్ని అభినందించారు. ఆర్థిక సంవత్సరం చివరి నాటికి ఉత్తమ పనితీరును సాధించడానికి అన్ని డివిజన్లు మరియు ప్రధాన కార్యాలయాల సిబ్బంది మరియు అధికారులు ఇదే స్ఫూర్తితో ఒకే వేగాన్ని కొనసాగించాలని ఆయన సూచించారు.

## కాంగ్రెస్ కరీంనగర్ నేతల సమావేశం

ప్రజాపక్షం/హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యవహరించాల్సిన తీరు, అభ్యర్థుల ఎంపిక, అభ్యర్థులు విజయం సాధించడానికి అవసరమైన వ్యూహంతో ముందుకు వెళ్ళాలని పలువురు రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశం శుక్రవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో జరిగింది. సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, ఎంఎల్‌సి అద్దంకి దయాకర్, ఎంఎల్ఎలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు, సిరిసిల్ల కాంగ్రెస్ ఇంచార్జి కె.కె.మహేందర్ రెడ్డి, హుజూరాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి ఒడితల ప్రణవ్, నరేందర్ రెడ్డి ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యవహరించాల్సిన తీరు, అభ్యర్థుల ఎంపిక, అభ్యర్థులు విజయం సాధించడానికి తీసుకోవాల్సిన వ్యూహాలు, నియోజకవర్గ ఇంచార్జి అభ్యర్థుల బాధ్యత తదితర అంశాలపై చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌లో అడ్మిషన్లు ప్రారంభం




ప్రజాపక్షం/హైదరాబాద్: పోలీసు పిల్లల కోసం తెలంగాణలో మొట్టమొదటిసారిగా సిఎం ఎ.రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన యంగ్ ఇండియా పోలీసు స్కూల్‌లో శుక్రవారం నుంచి విద్యార్థుల కోసం అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. విద్యార్థుల భవిష్యత్తును సమగ్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో, చదువుతో పాటు క్రీడలు, ఉన్నత విలువలతో పాటు నైపుణ్యత, వ్యక్తిత్వ వికాసంతో పాటు అత్యుత్తమ బోధన అందించే యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌లో గ్రేడ్ 1 నుండి 6 వరకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఈ స్కూల్‌లో విద్యార్థుల ప్రతిభను వెలికితీసే విధంగా అకడమిక్, స్పోర్ట్స్, కోకరిక్యులర్ కార్యక్రమాలు సమన్వయంతో కొనసాగుతున్నాయి. క్రమశిక్షణ, విలువలపై దృష్టి పెట్టడంతో పాటు, పిల్లలలో వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ నైపుణ్యాలు పెంపొందించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఆసక్తి గల తల్లిదండ్రులు అడ్మిషన్ల కోసం yipschool.in వెబ్‌సైట్‌ను లేదా 9059196161 నెంబర్‌ను సంప్రదించవచ్చు.

# కేంద్ర ప్రభుత్వానికి వచ్చే మూడేళ్లు కీలకం

కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి



ప్రజాపక్షం/హైదరాబాద్ : కేంద్ర ప్రభుత్వానికి వచ్చే మూడేళ్లు చాలా కీలకమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అందుకు పార్టీ శ్రేణులకు ప్రత్యేకమైన శిక్షణ తరగతులు నిర్వహించాలని మార్గనిర్దేశం చేశారు. హైదరాబాద్ నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం లీగల్ సెల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు, ఎంపిలు డాక్టర్ కె.లక్ష్మ ణ్, రఘునందన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి శాఖ అనేక సంస్కరణలు తీసుకువస్తోందన్నారు. దీనివల్ల వచ్చే కొత్త సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొవాలన్నారు. బ్రిటిష్ చట్టాలు ఇప్పటికీ అమలు అవుతున్నాయన్నారు. వర్తమాన ప్రజల ఆలోచనలకు అనుగుణంగా చట్టాలు తేవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆలోచిస్తున్నారని తెలిపారు. కేంద్రం పాలసీలకు అనుగుణంగా కోర్టుల్లో మనం వాదిస్తామనేది చాలా కీలకమన్నారు. కేంద్ర ప్రభుత్వ స్టాండ్ బలంగా వినిపించేందుకు ప్రయత్నించాలన్నారు. తెలంగాణలో అధికారంలోకి బిజెపి రావాలి అంటే అందరం కలసికట్టుగా పని చేయాలన్నారు. లక్ష్మ ణ్ మాట్లాడుతూ దేశాన్ని ఆర్థికంగా విచ్చిన్నం చేసేందుకు ఇతర దేశాలు కుట్రలు పన్నుతున్నాయని విమర్శించారు. అగ్రదేశాలు అడ్డగోలు టారిఫ్‌లతో భారతదేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేయాలని చూస్తున్నాయని విమర్శించారు. ఇండియా ఎదుగుదలను చాలా దేశాలు జీర్ణించుకోలేక పోతున్నాయన్నారు. రాంచందర్ రావు మాట్లాడుతూ ప్రజలకు త్వరిత గతిన న్యాయం దక్కేందుకే గత చట్టాలను రద్దు చేసి, కొత్త చట్టాలను మోదీ సర్కార్ తెచ్చిందన్నారు. నడి రోడ్డుపై గతంలో ఓ న్యాయవాది దంపతులను నరికి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసు వేసిన వాళ్లను వెనక్కి తీసుకోకపోతే హత్య చేశారన్నారు. న్యాయవాదులకు భద్రత కల్పించే చట్టాలు దేశంలో రావాలని ఆకాంక్షించారు.

# 9న కళాశాలల్లో తరగతుల బహిష్కరణ

కలెక్టరేట్‌ల ముట్టడి విజయవంతం చేయాలి

ఫీజుల బకాయిలు చెల్లించకపోతే యుద్ధం తప్పదు

జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య

ప్రజాపక్షం/హైదరాబాద్ : ఫీజుల బకాయిలు చెల్లించాలని డిమాండ్‌తో ఈనెల 9న రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలు బహిష్కరించి, కలెక్టరేట్‌లు ముట్టడించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపి ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వివిధ కాళాశాల కోర్సులు చదివే 14 లక్షల మంది విద్యార్థుల ఫీజుల బకాయిలు చెల్లించకపోతే యుద్ధం తప్పదని హెచ్చరించారు. గతంలో రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇలాగే చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడంతో దిగివచ్చిన మొత్తం డబ్బులు విడుదల చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే మొండి వైఖరి అవలంబిస్తుందని విమర్శించారు. అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిస్తున్నా ఫీజుల బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. గత సంవత్సరం 16 సార్లు ధర్నాలు, ర్యాలీలు, కలెక్టరేట్‌ల ముట్టడి కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. అయినా ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. గత సంవత్సరం కాలేజీ యాజమాన్యాలు నాలుగు రోజులు బంద్ జరిపారన్నారు. ఇప్పుడు కూడా బంద్ జరపడానికి సన్నహాలు చేస్తున్నాయన్నారు. ఇంత జరుగుతున్న ప్రభుత్వం దిగిరావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు అష్ట కష్టాల పాలవుతున్నారన్నారు. ఇక కాలేజీ యాజమాన్యాలు కష్టాలు కూడా చెప్పతరం కాదన్నారు. అధ్యాపకులకు నెలల తరబడి వేతనాలు అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. బిసి, ఎస్‌సి, ఎస్‌టిలకు అభివృద్ధికి ఉపయోగపడే ఈ పథకాన్ని ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నీరుగారుస్తుందని విమర్శించారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని, ఇతర పథకాలకు 2 లక్షల 50 వేల కోట్ల అప్పు తెచ్చారన్నారు. ప్రభుత్వం లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ పథకానికి ఒక 6000 కోట్లు అప్పు తెస్తే ఎవరు అడ్డుకుంటారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఎస్‌సి, ఎస్‌టిలకు ఈ పథకం ద్వారా వేల కోట్లు కేటాయిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వేల కోట్లు కేటాయిస్తే వీటిని ఎం చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని కృష్ణయ్య నిలదీశారు.

## సిఎం రేవంత్‌రెడ్డి రాకతో పులకరించిన కొండారెడ్డిపల్లి

పూలతో ఘనంగా స్వాగతం పలికిన గ్రామస్తులు





ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన స్వగ్రామం నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన దసరా ఉత్సవాల్లో పాల్గొన్నారు. మధ్యాహ్నం తర్వాత ప్రత్యేక హెలికాప్టర్‌లో కొండారెడ్డిపల్లి గ్రామానికి చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, వ్యవసాయ కమీషన్ సభ్యులు కెవిఎన్‌రెడ్డి, విద్యా కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేష్, వేమారెడ్డి, గ్రామస్తులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక వాహనంలో ఊరేగింపుగా ఆంజనేయస్వామి దేవాలయానికి చేరుకున్నారు. ఈసందర్భంగా గ్రామస్తులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై పూలవర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కుటుంబసభ్యులతో కలిసి సాయంత్రం నిర్వహించిన జమ్మిపూజలో పాల్గొన్నారు. జమ్మిపూజలు ముఖ్యమంత్రి తన సోదరులు తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి, మనవడు రియాన్స్‌రెడ్డితో కలిసి జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రప్రజలతోపాటు గ్రామస్తులు సుభిక్షంగా ఉండాలని, రాష్ట్రం అన్నివిధాల అభివృద్ధి జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలకు హాజరైనవారికి గ్రామస్తులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కొడంగల్ నియోజకవర్గానికి కల్వకుర్తి మీదుగా రోడ్డుమార్గంలో వెళ్లారు. స్థానికసంస్థల ఎన్నికల నియమావళి అమలులో ఉన్న కారణంగా అధికార యంత్రాంగం సిఎం కార్యక్రమాలకు దూరంగా ఉన్నప్పటికి ఉమ్మడి పాలమూరుజిల్లా నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. సీఎం రాకతో కొండారెడ్డిపల్లి గ్రామం అంత సందడిగా మారింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా ఎస్‌పి గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## సిఐ సాక్షిగా జంతు బలి



**ప్రజాపక్షం/నర్సంపేట :** దసరా ఉత్సవాలలో భాగంగా నర్సంపేట పట్టణంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం దగ్గరలో ఘనంగా దసరా వేడుకలు నిర్వహించడం అనవాయితీగా వస్తోంది. అక్టోబర్ 02 గాంధీ జయంతి రోజు జంతు బలి అనేది దేశ వ్యాప్తంగా నిషేధం. జంతువులను బలి చేయడం, మాంసాన్ని విక్రయించడం నేరమని చట్టాలు చెబుతున్నాయి. దసరా ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నర్సంపేట సిఐ పోలీసులతో కలిసి బందోబస్తుకు వెళ్లారు. అయితే దసరా వేడుకల్లో జంతు బలి ఇవ్వడం అనాధిగా వస్తున్న ఆచారం. గురువారం సాయంత్రం దసరా సందర్భంగా జంతుబలి ఇస్తుండడంతో విధి నిర్వహణలో సిఐ అక్కడే ఉండడంతో చర్చనీయంశంగా మారింది. సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వరంగల్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదలు ఘటనపై ఆరాతీస్తున్నట్లు తెలిసింది.

# 'స్థానిక' ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం

కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 99% అమలు చేశాం
ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలి
మంత్రి సీతక్క



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** స్థానిక సంస్థల ఎన్నికల లో భాగంగా శుక్రవారం ఇంచెర్ల ఎంఆర్ గార్డెన్ లో వెంకటాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయగా ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నా రు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇప్పటికే రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతు న్నాయని, వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్య త నాయకులు, కార్యకర్తలదేనన్నారు బీఆర్ఎస్ నేతలు పదేండ్లలో రాష్ట్రంలో ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేశారని, వాటిని ప్రణాళిక ప్రకారం సరి చేసుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందని చెప్పారు.రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత కోసం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయని తెలిపారు. బీసీలకు సామాజిక న్యాయం అందించాలనే తపనతో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రజల కోసం నిలబడిన కాంగ్రెస్ పార్టీని అని ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడెకరాల భూమి వంటి హామీలు అమలు చేయలేదని గుర్తు చేశారు. రుణమాఫీని పదేండ్లలో పూర్తి చేయలేకపోయారని విమర్శించారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిటీసీలు, సర్పంచులు, జడ్పీటీసీలుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్ళ వలసిన అవసరం ప్రతి ఒక్క కార్యకర్త పై ఉందన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసి, ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దక్కిందన్నారు.ప్రతి పేద కుటుంబాలకు 200 యూనిట్లు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే అన్నారు. రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం ఇచ్చి ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మంత్రి సీతక్క అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మల్లాడి రామ్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం



**ప్రజాపక్షం /గోవిందరావుపేట :** మండల కేంద్రంలోని మండల అధ్యక్షులు పాలడుగు వెంకటక్రిష్ణ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిధిగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైదాకుల అశోక్ విచ్చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరలని అన్ని సాన్థాలు కాంగ్రెస్ పార్టీ గెలిచాల కార్యకర్తలు పనిచేయాలని సూచించారు ఈ సందర్భముగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త సమన్వయంతో పని చేయాలని ప్రభుత్వం వచ్చిన సంవత్సరన్నర కాలంలో ప్రజా ప్రభుత్వం పెట్టిన పధకాలను ప్రజల్లోకి తీసుకవెళ్లాలని మహిళల అర్ధికాభివృద్ధి లక్ష్యంగా మహిళలరు ఉచిత బస్ ప్రయాణం ,500రూపాయలకు గ్యాస్ సీలిండర్ 200 యూనిట్ల వరకు ఉచిత ద్వాక్రా రుణాలు ఇచ్చి మహిళలను అభివృద్ధి పథంలో నడుపుతున్నదని అలాగే రైతులకు పెద్ద పీట వెసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతులకు 2018నుండి డిసెంబర్ 9, 2023 వరకు పంట రుణాల తీసుకున్నవారికి 2 లక్షల పంట రుణమాఫి అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది ,అలాగె రైతు భరోసా ద్వారా రైతు కూలిలకు సంవత్సరానికి 12000/ రూపాయలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని ,కనుక ప్రతి ఒక్క పథకం కూడా గడప గడప కు చేర్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపె ధ్యేయంగా పని చేయాలని ,అలాగె రాష్ట్రం లోని అన్ని నియెజకవర్గానికి 3500 ఇండ్లు వస్తె,ములుగు నియెజకవర్గానికి 5000 ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.అలాగే వ్యక్తిగత పదవుల కన్నా పార్టీ శ్రేయస్సు ముఖ్యం అని ములుగు జిల్లా జెడ్పి చైర్మన్ పీఠం ఎస్టి మహిళలకు దక్కిందని .పార్టీ ఎవరికి జెడ్పి సిటు ఇచ్చిన నేను పని చేస్తా కాంగ్రెస్ పార్టీ కన్న తల్లి లాంటిది పార్టీని కాపాడుకోవల్సిన భాద్యత మాది అని పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి ,ఎస్ సి సెల్ జిల్లా అధ్యీక్షులు ధాసరి సుధాకర్ , జిల్లా అదికార ప్రతినిది జెట్టి సోమయ్య ,సీనియర్ నాయకులు కణతల నాగేందర్ రావు తో ,మండల కాంగ్రెస్ పార్టీ ,జిల్లా ,గ్రామ నాయకులు ,ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు ,మహిళా నాయకులు ,కార్యకర్తలు అభిమానులు అందరు పాల్గోన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రోడ్డు మరమ్మతులు



**ప్రజాపక్షం, తొర్రూరు :** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు డాక్టర్ సూర్నం రామనర్సయ్య ఆధ్వర్యంలో తొర్రూరు నుండి బొడ్లాడ గ్రామానికి వెళ్లే రహదారి మధ్యలో గుంతలు ఏర్పడిన ప్రదేశంలో మరమ్మతు పనులు చేపట్టారు. తొర్రూరు నుండి బొడ్లాడ గ్రామానికి వెళ్లే రహదారి మధ్యలో చాలా గుంతలు ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు పడుతుండటంతో గమనించిన డాక్టర్ రామనర్సయ్య రోడ్డు మరమ్మతు పనుల కోసం రూ.15వేల ఖర్చుతో రోడ్డు మరమ్మతు పనులు చేపట్టారు. రీజియన్ చైర్మన్ దామెర సరేశ్ మాట్లాడుతూ ఏ సమయంలోనైనా అవసరార్థులకు అండగా నిలుస్తూ, ఏ సమస్య వచ్చినా సేవా భావంతో డాక్టర్ రామనర్సయ్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. రోడ్డు మరమ్మతు పనులు చేపట్టడం ఇది రెండవసారి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ దామెర సరేశ్, క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్‌రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, క్లబ్ జాయింట్ సెక్రటరీ బోనగిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జెడ్‌పిటిసి అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ తరుపున జెడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేయనున్న అభ్యర్థుల నుంచి శుక్రవారం దరఖాస్తులు స్వీకరించారు. మండల ఎన్నికల ఇంచార్జి బండకింది హరిబాబు ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ, మండల నాయకులు ఎండీ మసూద్ పర్యవేక్షణలో స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభ్యర్థుల ఎంపిక నిర్ణయం పార్టీ తీసుకుంటుందన్నారు. దాదాపు పది మందికి పైగా దరఖాస్తు చేసుకున్నట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జంగిటి విద్యానాథ్, మండల నాయకులు బాలకిషన్ గౌడ్, వెంకట్‌రెడ్డి, మహాత్మచారి, బాలరాజు, రవీందర్ రెడ్డి, రాజయ్య, రాములు, మధుసూధన్‌రెడ్డి, వీరన్న, దయాకర్‌రెడ్డి, సందీప్, ఆగయ్య, మల్లయ్య, రమేష్, సురేందర్ రెడ్డి, కనకయ్యగౌడ్, ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో వైభవంగా విజయదశమి వేడుకలు



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన కాళేశ్వరంలో గురువారం విజయదశమి వేడుకలు అంగరంగ వైభవంగా రిగాయి. దేవస్థానం ఆధ్వర్యంలో రామాలయం నుండి గోదావరి ప్రధాన రహదారి మార్గంలో సీతారాముల ఉత్సవ మూర్తుల పల్లకి సేవను మంగళ వాయిద్యాలు, భజన సంకీర్తనల నడుమ స్థానికులతో కలిసి గోదావరి తీరం వద్దకు ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం గోదావరి తీరం వద్ద ఏర్పాటు చేసిన జమ్మి చెట్టుకు ఆలయ అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జమ్మి చెట్టు పత్రాలను తెంపి వాటిని పరస్పరం ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకుంటూ ఆత్మీయత ఆలింగనం చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పల్లకి సేవ తిరుగు ప్రయాణంలో మహిళలు పెద్ద సంఖ్యలో కూడల్ల వద్దకు చేరుకుని సీతారాముల ఉత్సవ మూర్తులకు మంగళహారతులు సమర్పించి భక్తి శ్రద్ధలు చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చక బృందం, సిబ్బంది భారీ సంఖ్యలో స్థానికులు, మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** విజయదశమి సందర్భంగా పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వారి సతీమణి నాయిని నీలిమ రెడ్డి గారు, కుమార్తె అల్లుడు డాక్టర్ నాయిని గోధా విష్ణువర్ధన్ రెడ్డి మొదటగా భద్రకాళి అమ్మవారిని ఆ తరువాత వేయిస్తంభాల ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యలతో నిండునూరేళ్ళు వర్ధిల్లేలా దీవించాలని ఆ అమ్మవార్లను కోరుకున్నారు.ఈ సందర్భంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో పాటు వరంగల్ పార్లమెంటు సభ్యులు కడియం కావ్య ఉన్నారు.

## కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని పెరికేడు గ్రామంలో ఇంటి ఇంటికి తిరిగి మోసపూరిత కాంగ్రెస్ అసత్య ప్రచారాలతో అధికారంలోకి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 22 నెలలు అవుతున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో శుక్రవారం ప్రజలకు కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేసి రానున్న ఎన్నికల్లో ఓటు అడగటానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు ఈ కార్డులు చూపించి హామీలు ఏమయ్యాయో నిలదీయాలన్నీరు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి, మండల నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రంగశాయిపేటలో ఘనంగా 'రావణవధ'

రావణ ప్రతిమకు నిప్పంటించిన
మంత్రి కొండా సురేఖ
మేయర్ గుండు సుధారాణి



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** రావణవధ కార్యక్రమాన్ని మన తెలంగాణ రాష్ట్రంలో ఉర్సు రంగలీల మైదానం తర్వాత పెద్దవిత్తున రంగశాయిపేట లోనే అంత ఘనంగా నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. విజయదశమి రోజున రంగశాయిపేటలోని మహంకాళి గుడి ఆవరణలో దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ ప్రధాన కార్యదర్శి దామెర కొండ కరుణాకర్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన రావణవధ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామంత్రి కొండా సురేఖ, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి లు హాజరై రావణ ప్రతిమకు నిప్పంటించారు. ఈ కార్యక్రమాలకు ముందు ఉత్సవ సమితి వారు కరుణాకర్ బృందంతో ఏర్పాటు చేసిన ఆర్కెస్ట్రా ప్రోగ్రాంతో పాటు మిరుమిట్లు గొలిపే బాణాసంచాలను కాల్చడం వలన ఈ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొన్నది. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఈ ప్రాంతమంతా కిక్కిరిసి పోయినది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఈ రావణవధ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించినందుకు దసరా ఉత్సవ సమితి వారిని అభినందిస్తున్నానని అన్నారు. విజయదశమి రోజున ప్రజలంతా ముందుగా జమ్మి పూజలు చేసుకుని దసరా పండుగను నిర్వహించుకోవడం మన సాంప్రదాయమని అన్నారు. చెడుపై మంచి సాధించిన విజయాన్ని విజయదశమి పండుగగా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ రావణవధ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్, గుండు చందన, పద్మ, సునీత, ప్రకాష్, రామమూర్తి, భాస్కర్, రాజేశ్వర్, లక్ష్మయ్య, బివి రామకృష్ణ ప్రసాద్, శ్రీధర్ కుమార్, రామ్మూర్తి, వెంకటేశ్వర్లు, భక్కి వంశీ, బజ్జూరి వీరేశం, పాకాల మనోహర్, డాక్టర్ రేణికుంట్ల ప్రవీణ్ కుమార్, పాల్గొన్నారు.

## విజయదశమి అందరి జీవితాల్లో విజయాలు చేకూర్చాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**ప్రజాపక్షం/భూపాలపల్లి :** విజయదశమి నియోజకవర్గం ప్రజల జీవితాల్లో విజయాలు చేకూర్చాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకాంక్షించారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ క్రీడా మైదానంలో ఏర్పాటుచేసిన దసరా ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన ఎమ్మెల్యే దసరా వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ దసరా సందర్భంగా నియోజకవర్గ ప్రజల జీవితాల్లో మరిన్ని విజయాలు చేకూర్చే విధంగా పాడి పంటలతో ప్రజల జీవితాల్లో వెలుగులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు పోతున్నామని తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పనిచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జబర్దస్త్ టీం బుల్లెట్ భాస్కర్, నరేష్, శాంతి టీమ్ చేసిన స్కిట్లు ప్రజలను ఆకట్టుకున్నాయి. రమేష్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్యాన్సులు అలరించాయి. అనంతరం రావణాసుర వద వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## సత్యం, ధర్మం, న్యాయానికి ఎల్లప్పుడూ విజయమే

ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి




**ప్రజాపక్షం/తొర్రూరు :** చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి అని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలోని యతిరాజారావు స్మారక పార్కులో ఏర్పాటు చేసిన రావణవధ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి భర్త రాజా రామ్మోహన్‌రెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడుతూ దసరా పండుగ అంటేనే చెడుపై మంచి జరిగిన ప్రతీక అని అన్నారు. సత్యం, ధర్మం, న్యాయం ఎల్లప్పుడు గెలుస్తాయనే స్ఫూర్తిని అందిస్తుందని అన్నారు. రావణ వధ వంటి కార్యక్రమాలు సమాజంలో చెడును నిర్మూలించేందుకు, మంచి విలువలను ఆచరించేందుకు మనందరికి దిశా నిర్దేశం చేస్తాయన్నారు. మా అత్తమ్మ టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరాజేందర్‌రెడ్డి తరపున మీ అందరికి దసరా శుభాకాంక్షలు తెలుపుతున్నామని చెప్పారు. రావణవధ వేడుకలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందిస్తూ ప్రతీ యేటా మరింత ఉత్సాహంగా దసరా పండుగను ఘనంగా నిర్వహించి కొత్తతరాలకు మన సంస్కృతి, సాంప్రదాయాలను పరిచయం చేయాలని అన్నారు. రావణవధ వేడుకల సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వాహకులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, భర్త రాజ రామ్మోహన్‌రెడ్డితో కలిసి పాల్గొని యతిరాజారావు పార్కులో ఏర్పాటు చేసిన రావణవధ ప్రతిమను బాణాసంచాతో పేల్చారు. రంగు రంగుల దీపాలు, తారాజువ్వలతో తొర్రూరు పట్టణ ప్రజలకు ఉత్సాహాన్ని కలిగించాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## రావణ దహన కార్యక్రమంలోఎమ్మెల్యే నాగరాజు




**ప్రజాపక్షం/హనుమకొండ:** చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే పండుగ దసరా పండుగ అని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ వడ్డేపల్లి చెరువు సమీపంలో తొలిసారి ఏర్పాటు చేసిన రావణ వధ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దసరా ఉత్సవాలలో భాగంగా భారీ రావణాసురుని ప్రతిమను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, క్రాకర్స్ షో ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి సాంకేతంగా జరుపుకునే పండుగ దసరా పండుగ అని తెలిపారు. భారతదేశ సంస్కృతిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని తెలిపారు. ఏనుమాముల పరిధిలోని చిన్న వడ్డపల్లి చెరువు సమీపంలో తొలిసారి ఇంత పెద్ద ఎత్తున రావణాసుర వధ కార్యక్రమం నిర్వహించిన నిర్వకులను ఎమ్మెల్యే నాగరాజు నిర్వాహకులను ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించి సత్కరించారు. దసరా పండుగ చెడుపై మేలుజయానికి ప్రతీక. రావణ వధ ఉత్సవం మన సమాజంలో సత్యం, ధర్మం ఎల్లప్పుడూ నిలుస్తాయనే సందేశాన్ని అందిస్తుంది. యువతలో మంచి విలువలు, సాంప్రదాయాల పట్ల గౌరవభావం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తం. సాంస్కృతిక విలువలు, భక్తి, ఐకమత్యం కలగలిపే ఉత్సవాలను ప్రతి సంవత్సరం మరింత వైభవంగా నిర్వహించాలి. ప్రజలందరూ సుఖ శాంతులతో, ఆనందంగా ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా ప్రతినిధులు, నాయకులు, నిర్వాహకులు, యువకులు, ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్‌లో ఆయుధ పూజ




**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** విజయదశమి పండుగను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిధిగా హాజరయి ఆయుధ భాండాగారం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దుర్గామాతకుతో పాటు ఆయుధాలతో పాటు యం.టి విభాగంలో పూజలు నిర్వహించారు. అనంతరం కార్యాలయం ఆవరణలోని శమీ వృక్షానికి పూజలు చేసి. అధికారులు, సిబ్బంది కి శమీపత్రాలను అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. చివరగా పోలీస్ కమిషనర్ య. టి విభాగంలో పోలీస్ కమిషనర్ పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం ఈస్ట్ డీసీపీ అంకిత్ కుమార్, క్రైం డీసీపీ గుణ శేఖర్ అదనపు డీసీపీలు,రవి సురేష్ కుమార్,శ్రీనివాస్, ఏ. ఎస్పీ శుభం, ఏసీపీలు నాగయ్య, మధుసూదన్, అనంతయ్య, సురేంద్ర,, ఆర్. ఐలు స్పర్జన్ రాజ్, శ్రీనివాస్, శ్రీధర్, చంద్రశేఖర్, ఆర్. ఎస్. ఐ లతో తో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### రఘునాథపల్లి లో



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** విజయదశమి పండుగను పురస్కరించుకుని శుక్రవారం రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయుధ పూజ కార్యక్రమానికి జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దుర్గామాత అమ్మవారి పూజతో పాటు, ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో పనిచేసే సిబ్బందికి శమీ పత్రాలను అందజేసి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దీంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గట్టుమల్లు, హెడ్ కానిస్టేబుళ్లు శ్రీనివాస్, నరసయ్య, పోలీస్ కానిస్టేబుళ్లు యుగంధర్, భాస్కర్, నరేష్, సురేష్, అనిల్, రాజు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## ఎన్ఎస్ఎ కింద సోనమ్ వాంగ్‌చుక్ నిర్బంధాన్ని సవాల్ చేసిన ఆయన సతీమణి ఆంగ్మో

**న్యూఢిల్లీ :** జాతీయ భద్రతా చట్టం కింద తన భర్త వాతావరణ కార్యకర్త, ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ నిర్బంధాన్ని సవాల్‌చేస్తూ ఆయన సతీమణి గీతాంజలి జె.అంగ్మో సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేశారు. సోనమ్ వాంగ్‌చుక్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. సెప్టెంబరు 26న జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఎ) కింద సోనమ్ వాంగ్‌చుక్‌ను అదుపులోనికి తీసుకున్నారు, అతడు రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ జైలులో ఉన్నారు. లడఖ్‌కు రాష్ట్ర హోదా, ఆరవ షెడ్యూల్ స్థాయిని డిమాండ్ చేస్తూ చోటుచేసుకున్న నిరసనల కారణంగా నలుగురు మరణించగా, 90మంది గాయపడ్డారు.
సీనియర్ న్యాయవాది వివేక్ తంఖా, న్యాయవాది సర్వం రితమ్ ఖేర్ ద్వారా పిటిషన్ దాఖలు చేసిన గీతాంజలి జె.ఆంగ్మో సోనమ్ వాంగ్‌చుక్‌పై జాతీయ భద్రతా చట్టం కింద కేసు నమోదు చేయాలనే నిర్ణయాన్ని ప్రశ్నించారు.

## తొక్కిసలాట ఘటనపై సిబిఐ దర్యాప్తు..

# పిటిషన్‌కు మద్రాస్ హైకోర్టు తిరస్కృతి

### మధురై ధర్మాసనాన్ని ఆశ్రయించాలని సూచన



**చెన్నై :** ప్రముఖ నటుడు, తమిళగ వేట్రి కజగం (టివికె) పార్టీ వ్యవస్థాపకుడు విజయ్ సెప్టెంబరు 27న నిర్వహించిన బహిరంగ ర్యాలీలో తొక్కిసలాట ఘటనపై సిబిఐ దర్యాప్తు కోరుతూ బిజెపి నాయకురాలు ఉమా ఆనందన్ దాఖలు చేసిన పిటిషన్‌ను శుక్రవారం మద్రాస్ హైకోర్టు తిరస్కరించింది. \తొక్కిసలాట దుర్ఘటనలో 41మంది మృతి చెందారు. ఈ ప్రాణాంతక సంఘటన వెనక అధికారిక ఉదాసీనతతో సహా అనేక ప్రశ్నలు ఉన్నాయని ఆమె కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను తిరస్కరించిన ద్విసభ్య ధర్మాసనం మాట్లాడుతూ అధికారిక కోర్టు పరిధి అయిన హైకోర్టు మధురై బెంచ్‌ను ఆశ్రయించాలని పిటిషనర్ ఉమా ఆనందన్‌కు సూచించింది. గ్రేటర్ చెన్నై మున్సిపల్ కార్పొరేషన్ 2020లో జరిగిన ఎన్నికల్లో 200 వార్డులకు గాను బిజెపి అభ్యర్థిగా బరిలోకి దిగిన ఉమా ఆనందన్ వెస్ట్ మాంబలంలోని 134 వార్డు నుంచి గెలిచిన ఏకైక అభ్యర్థిగా వార్తల్లో వ్యక్తిగా నిలిచారు. సెప్టెంబరు 27 తమిళగ వేట్రి కజగం పార్టీ వ్యవస్థాపకుడు విజయన్ నిర్వహించిన ర్యాలీలో 41మంది మరణించగా 60మందికి పైగా క్షతగాత్రులయ్యారు. ఇదిలాఉండగా, నామక్కల్ పట్టణంలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్‌పై జరిగిన దాడికి సంబంధించి ఆ ప్రాంతానికి చెందిన టివికె కార్యకర్త దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్ తోసిపుచ్చింది. తమిళగ వేట్రి కజగం నమక్కల్ (పశ్చిమ తమిళనాడు) జిల్లా కార్యదర్శి సతీష్ కుమార్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. సెప్టెంబరు 27న విజయ్ ర్యాలీ సందర్భంగా హాస్పిటల్‌పై జరిగిన దాడికి సంబంధించి సతీష్‌కుమార్‌పై కేసు నమోదు అయ్యింది. అరెస్ట్ కు భయపడ్డ ఆయన కోర్టును ఆశ్రయించారు.

**విజయ్ అరెస్ట్ సవాల్ ‘దారిమళ్లించే వ్యూహం’ : డిఎంకె పత్రిక ‘మురసోలి’ సంపాదకీయం ధ్వజం**

తమిళనాడు అధికార ద్రవిడ మున్నేట్ర కజగం (డిఎంకె) పత్రిక ‘మురసోలి’ తన ‘సంపాదకీయం’లో విజయ్‌పై విమర్శలు గుప్పించింది. ‘డబ్బు దాహార్తి, ప్రచార కండూతి, కుర్చీపై గాఢమైన కోరిక వల్ల కలిగిన అహంకారం 41మందిని పొట్టన పెట్టుకుందని ఒక వీడియోను రిలీజ్ చేసింది. ఆ అహంకారం తగ్గకపోవడంతో దమ్ముంటే తనను అరెస్ట్ చేయాలని విజయ్ సవాల్ చేస్తున్నాడని పేర్కొంది. తొక్కిసలాట జరిగిన తర్వాత 2025 సెప్టెంబరు 30న విజయ్ విడుదల చేసిన ఒక వీడియోలో ప్రభుత్వం తనను ఏదైనా చేసుకోవచ్చు కానీ, తన పార్టీ మనుషులను మాత్రం విడిచిపెట్టాలని కోరారు. ముఖ్యమంత్రి స్టాలిన్ మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.10లక్షల పరిహారం ప్రకటించారని, విజయ్‌ను రూ.20లక్షల పరిహారం ప్రకటించాలని మృతుల కుటుంబాలు ఒత్తిడి చేశాయని డిఎంకె ప్రసారమాధ్యమం తెలియజేసింది. లేకపోతే విజయ్ ఆ విధంగా పరిహారం ప్రకటించేవాడు కాదని తెలిపింది. ఒకవేళ సిఎం స్టాలిన్ రూ.1లక్ష సొలాటియం ప్రకటించి ఉంటే విజయ్ రూ.2లక్షలు ప్రకటించి ఉండేవాడని తెలిపింది. ఈ వాస్తవం విజయ్ అభిమానులకు కూడా బాగా తెలుసు అని వివరించింది. ‘తొక్కిసలాటలో మరణించిన వారికి ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన పరిహారం చెల్లించింది. విజయ్ మాత్రం తన పరిహారాన్ని ఇప్పటివరకూ చెల్లించలేదు’ అని వెల్లడించింది. తన డబ్బును బాధితుల కుటుంబాలకు సహాయం చేయడానికి ఖర్చు చేయబోతున్నారని కోపంగా ఉన్న విజయ్ ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఒక సవాల్ విసురుతున్నాడని, తనను అరెస్ట్ చేయాలని సవాల్ విసురుతూ 41మంది తొక్కిసలాటలో మరణించిన విషయాన్ని దారి మళ్లించే ప్రయత్నం చేస్తున్నాడని మురసోలి సంపాదకీయం మండిపడింది. 2025 అక్టోబరు 2న మురసోలి సంపాదకీయం ప్రచురితమైంది. కొన్నేళ్ల కింద సినిమా నటనలో వైఫల్యం చెందాడని, ఇప్పుడు నిజజీవితంలో కూడా ఆయన విజయవంతం కావడం లేదని పేర్కొంది.



## ఐదు పాక్ విమానాలు కూల్చివేత

### ‘ఆపరేషన్ సిందూర్’పై ఎయిర్ చీఫ్ మార్షల్ ఎ.పి. సింగ్ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ :** ఆపరేషన్ సిందూర్‌లో ఐదు పాకిస్తాన్ విమానాలను కూల్చివేశామని భారత ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్‌సింగ్ (ఎ.పి. సింగ్) మరోసారి స్పష్టం చేశారు. ఐక్యరాజ్య సమితిలో పాకిస్తాన్ ప్రధాని షెబాజ్ షరీఫ్ భారత సైనిక చర్య గురించి ప్రస్తావిస్తూ చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. 93వ వైమానిక దళ దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది మే మాసంలో నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో పాక్ యుద్ధ విమానాలను కూల్చింది వాస్తవమని అన్నారు. తాము పడగొట్టిన వాటిలో ఎఫ్16, జెఎఫ్17 రకానికి చెందిన యుద్ధ విమానాలు ఉన్నట్టు వివరించారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా, భారతదేశం పాకిస్థాన్‌లోని అనేక ఎయిర్‌ఫీల్డ్, స్థావరాలపై దాడులు చేసిందని, ఇది ఆ దేశానికి చెందిన రాడార్లు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు, హాంగర్లు, రన్‌వేలకు భారీ నష్టాన్ని కలిగించిందని ఎపి సింగ్ పేర్కొన్నారు. నాలుగు నుంచి ఐదు ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ కూల్చివేతకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని అన్నారు. భారత్‌కు చెందిన ఏడు యుద్ధ విమానాలను కూల్చివేసినట్టు పాకిస్తాన్ చేస్తున్న ప్రకటనలను ప్రస్తావిస్తూ, ‘మరో హర్ కహానియా’ (చక్కటి కథలు) అంటూ హేళన చేశారు. కాగా ఆపరేషన్ సిందూర్‌లో ఐదు పాకిస్థాన్ యుద్ధ విమానాలను కూల్చినట్లు వైమానిక దళం ప్రకటించడం ఇది మొదటిసారి కాదు. గత ఆగస్టులో కూడా ఎయిర్ చీఫ్ మార్షల్ మాట్లాడుతూ, ఎస్400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ ద్వారా ఆ విమానాలను కూల్చివేసినట్లు తెలిపారు. ఇలావుంటే, ఐక్యరాజ్య సమితి సాధారణ సభ (జనరల్ అసెంబ్లీ)లో పాక్ ప్రధాని మాట్లాడుతూ, భారత విమానాలను కూల్చేశామని ప్రకటించారు. ఆ విమానాలు ముక్కలై, ధూళిలో కలిసిపోయాయని వ్యాఖ్యానించారు. పహల్గామ్ ఘటనపై స్వతంత్ర దర్యాప్తు కోసం తాను చేసిన నిజాయితీపూర్వకమైన ప్రతిపాదనను భారత్ తిరస్కరించి, తమ పౌరులపై దాడి చేసిందని షెబాజ్ షరీఫ్ ఆరోపించారు. అయితే, ఆయన ప్రసంగానికి, ఐక్యరాజ్య సమితిలో భారత శాశ్వత కార్యదర్శి పెటల్ గహ్లోట్ దీటైన సమాధానం ఇచ్చారు. ‘పాకిస్తాన్‌లో ధ్వంసమైన రన్‌వేలను, కాలిపోయిన హాంగర్లను విజయానికి చిహ్నాలుగా షెబాజ్ షరీఫ్ భావిస్తే, ఆ గెలుపును ఆయన ఆస్వాదించవచ్చు’ అని ఆమె వ్యాఖ్యానించారు.

# వంశధారకు వరద ఉద్ధృతి



**శ్రీకాకుళం :** భారీ వర్షాల కారణంగా వంశధార నదిలో భారీగా వరద ఉద్ధృతి కొనసాగుతోంది. ఉత్తరాంధ్రను ప్రభావితం చేసిన వాయుగుండం ఒడిశాలో తీరం దాటిన తరువాత శ్రీకాకుళం జిల్లాలోని వంశధార నది భారీ వరదనీటితో నిండిపయింది. జిల్లా పరిధిలోని గొట్టా బ్యారేజీ వద్ద రెండు ప్రమాద హెచ్చరికలు జారీచేశారు. మొత్తం 22 గేట్లు ఎత్తిపోతల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. స్థానిక ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తూ, నది పరివాహక గ్రామాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో కొన్ని పంటలు నీటిలో మునిగాయి. ఉత్తరాంధ్ర జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో అత్యవసర సహాయక చర్యలు చేపడుతున్నారు. ఒడిశా కొండలలో కురిసిన భారీ వర్షాలు, యుద్ధ ప్రాతిపదికన పలు బ్యారేజీల గేట్లు తెరవడం, గత రెండు రోజులుగా, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం ఈ వరద ఉధృతిని పెంచుతున్నాయి. ఫలితంగా, శ్రీకాకుళం జిల్లాలోని నదీ పరివాహక గ్రామాలు పరుగున వరదనీటితో మునిగిపోయాయి. కొన్ని పల్లెలు ఇతర ప్రాంతాలతో రవాణా సంబంధాలు కోల్పోయాయి. అధికారులు వరదపై మానిటరింగ్ కొనసాగిస్తూ ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తున్నారు. కొండ చరియలు విరిగిపడే ప్రమాదం ఉన్నందున, ఆయా ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సహాయం కోసం జిల్లా నివారణ కేంద్రాలను సంప్రదించాలనీ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. కాగాఐ ఇప్పటికే వంశధార పరివాహక ప్రాంతాల్లో రెండవ ప్రమాద హెచ్చరిక అమల్లో ఉంది. కాగా, వర్షపాతం కొనసాగినట్లయితే అభద్రతా ప్రాంతాల్లోని ప్రజలను తక్షణమే తప్పుడు ప్రాంతాలకు తరలించే చర్యలు అధికార యంత్రాంగం చేపడుతోంది.

**విశాఖలో కూలిన చెట్లు..**విశాఖపట్నంలో తాజాగా బలమైన వాయుగుండం కారణంగా నగరంలో చెట్లు కూలిపోయాయి. హోర్డింగ్స్ నేలకొరిగాయి. గంటకు 55–65 కిలోమీటర్ల వేగంతో వీచిన ఈదురుగాలులతో ప్రధాన రోడ్లు, వాల్తేర్, ఆర్సీడీ హాస్పిటల్ పరిసర ప్రాంతాలను భారీ నష్టం వాటిల్లింది. 20కి పైగా వృక్షాలు కూలిపోయాయి. జివిఎంసి కార్యాలయం వద్ద భారీ చెట్టుకూలి ఒక కారు పూర్తిగా ధ్వంసమైంది. తుఫాను ప్రభావం వల్ల విద్యుత్ స్తంభాలు కూలాయి. రవాణాకు తీవ్ర అంతరాయాలు ఏర్పడింది. కొన్ని హోర్డింగ్స్, స్టాప్‌పోల్స్ నేలకొరగడంతో నగరంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అధికారులు శ్రమించి కూలిన చెట్లు, హోర్డింగ్స్ తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. ప్రజలకు ఇకపై అప్రమత్తంగా ఉండాలని, విద్యుదుతో చేసిన ఏ ఉప్పు గడిన వాడకాన్ని పునరాలోచించాల్సిన అవసరం ఉన్నట్లు సూచించారు.విద్యుత్, కమ్యూనికేషన్ వ్యవస్థలు కూడా కొన్ని ప్రాంతాల్లో నిలిచిపోయాయి. నగరంలోని ప్రజలు నివారికేంద్రాలకు తరలింపబడ్డారు. అస్తవ్యస్త పరిస్థితుల నడుమ సహాయ చర్యలు కొనసాగుతున్నాయి.

**తీరం దాటిన వాయుగుండం**

శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలతోపాటు ఒడిశా తదితర ప్రాంతాలను అతలాకుతలం చేసిన తీవ్ర వాయుగుండం తీరం దాటింది. ఉత్తర వాయువ్య దిశగా కదులుతూ క్రమంగా బలహీనపడుతోంది. తీరం దాటినప్పటికీ, కోస్తా జిల్లాలపై వాయుగుండం ప్రభావం కొనసాగుతోందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ ప్రభావంతో ఇవాళ ఉత్తర కోస్తా, ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. దీని ప్రభావంతో ఉత్తరాంధ్రలో పలు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.శ్రీకాకుళం,విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖ,అనకాపల్లి, కాకినాడ, కోనసీమ,తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడొచ్చని అంచనావేసింది. విజయనగరం, మన్యం, శ్రీకాకుళం జిల్లాలకు రెడ్‌అలర్ట్ జారీ అయింది.

**సిఎం చంద్రబాబు ఆదేశాలు :**ఉత్తరాంధ్రలోని పరిస్థితులపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఆయా జిల్లాల్లో నెలకొన్న పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను ఎప్పటికప్పుడు అలెర్ట్ చేయాలని నిర్దేశించారు. కంట్రోల్ రూమ్ ద్వారా 24 గంటలు సేవలు అందిస్తూ, అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. పరిస్థితిని ఎదుర్కొనేందుకు బృందాలు సిద్ధంగా ఉండాలని, అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సిఎం సూచించారు. మంత్రులు, విపత్తు నిర్వహణ బృందాలు పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని చెప్పారు

## ‘బన్నీ’ ఉత్సవంలో ఇద్దరు మృతి

### దాదాపు 100మందికి గాయాలు

**దేవరగట్టు :** కర్నూలు జిల్లాలోని దేవరగట్టు బన్నీ ఉత్సవంలో విషాదం చోటు చేసుకుంది. దసరా రోజున జరిగే కర్రల సమరంలో ఇద్దరు మృతి చెందారు. దాదాపు 100 మంది వరకు గాయపడ్డారు. మృతులను అరికెరికి చెందిన తిమ్మప్ప, కర్ణాటకకు చెందిన బసవరాజుగా గుర్తించారు. గాయపడ్డ వారిలో ఐదుగురు పరిస్థితి విషమంగా ఉందని తెలిసింది. బాధితులకు ఆలూరు, ఆదోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. మాళమల్లేశ్వర స్వామి దక్కించుకునేందుకు ఈ బన్నీ పోటీ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. ఈసారి రెండు లక్షలకుపైగా భక్తులు తరలివచ్చారు. కర్రలతో కొట్టుకొనే క్రమంలో ఈ విషాదం చోటు చేసుకుంది. ప్రతి సంవత్సరం విజయదశమి పండుగ నాడు అర్ధరాత్రి ఇక్కడ కర్రల సమరం జరుగుతుంది. దీనినే బన్నీ ఉత్సవం అని కూడా అంటారు. మాత మాళమ్మకు, మల్లేశ్వరునికి కల్యాణం నిర్వహించిన అనంతరం.. కర్రల సమరం జరపడం ఇక్కడ ఆనవాయితీ. ఈ వేడుకలకు కర్ణాటక, తెలంగాణ తదితర రాష్ట్రాల నుంచి కూడా భారీగా తరలివస్తారు.ఉత్సవ విగ్రహాలు రక్షపడికి చేరాక.. రెండు రాతి గుండ్లకు కంచాభీరా వంశానికి చెందిన గొరువయ్య ఐదు చుక్కల రక్తాన్ని సమర్పిస్తాడు. కాలిపిక్కలో దబ్బణంతో ఒకవైపు నుంచి మరోవైపు లాగుతాడు.
వచ్చే రక్తాన్ని రాతి గుండ్లకు విసురుతుంటారు. ఉదయంలోపు రక్తపు మరకలను రాక్షసులు సేవిస్తారని నమ్ముతుంటారు. దేవరగట్టుకు ఎంతో మంది భక్తులు వస్తున్నప్పటికీ, ముఖ్యంగా పాల్గొనేది మాత్రం చుట్టూ ఉన్న గ్రామాలకు చెందిన వారే. దేవరగట్టు పరిసర గ్రామాలు నెరనికి, నెరనికి తండా, కొత్తపేట గ్రామస్తులు చెరువుకట్ట వద్దకు చేరి బన్నీ ఉత్సవాన్నిఘనంగా నిర్వహిస్తారు. మాతమాళమ్మ, మల్లేశ్వరునికి కల్యాణోత్సవం చేస్తారు. ఆ తర్వాత కర్రల సమరం ఉంటుంది. గాయపడినవారికి స్వామి వారికి చల్లే పసుపు పెడతారు. అలా చేస్తే.. తగ్గిపోతుందని భక్తుల నమ్మకం.

## ‘నేడు’, ‘రేపు’..బిహార్‌లో సిఇసి, కమిషనర్ల పర్యటన

### ఎన్నికల సన్నద్ధతపై పార్టీల ప్రతినిధులు, అధికారులతో సమీక్ష

**న్యూఢిల్లీ :** దేశ వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొన్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఒక కీలక ఘట్టం మొదలు అయ్యింది. బిహార్ రాష్ట్రంలో ఎన్నికల సన్నద్ధతను సమీక్షించడానికి ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) జ్ఞానేష్ కుమార్, ఎన్నికల కమిషనర్లు వివేక్ జోషి, ఎస్.ఎస్.నందు శనివారం నుండి రెండు రోజుల పాటు పాట్నాలో పర్యటిస్తారు. శుక్రవారం ఈ విషయాన్ని అధికారుల వెల్లడించారు. 243 మంది సభ్యులు కలిగిన బిహార్ శాసనసభ పదవీకాలం నవంబరు 22తో ముగియనుంది. ఈ నేపథ్యంలో బిహార్ రాష్ట్రంలో నవంబరులో, అక్టోబరు నెలాఖరు నుంచి బహుళ దశల్లో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత ఎన్నికల అధికారులు రాష్ట్రాలను సందర్శించడం సాధారణ సాంప్రదాయమని అధికారులు చెప్పారు. సిఇసి, ఎన్నికల కమిషనర్లు అక్టోబరు 4, అక్టోబరు 5తేదీలలో బిహార్ రాష్ట్రంలో ఉంటారని అధికారవర్గాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా ఎన్నికల కమిషన్ రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోలీస్ ఉన్నతాధికారులు, అధికార యంత్రాంగం, రాష్ట్ర ఎన్నికల అధికారులతో సమావేశమై ఎన్నికల సంసిద్ధత విషయమై సమీక్షిస్తారని చెప్పారు. బిహార్ ఎన్నికల కోసం ఎన్నికల సంఘం నియమించిన జనరల్, పోలీస్, వ్యయ పరిశీలకులు సిఇసి, ఇసిలకు విపులీకరించనున్నారు. బిహార్ ఓటర్ల జాబితకు సంబంధించిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ముగిసింది. తుది ఓటర్ల జాబితా సెప్టెంబరు 30న పబ్లిష్ అయ్యింది. బిహార్ రాష్ట్రంలో దాదాపు 7.42 కోట్ల ఓటర్లు ఉన్నారు. రెండు దశాబ్దాల తర్వాత నిర్వహించిన ప్రత్యేక సమగ్ర సవరణ కోట్లాది మంది నిజమైన ఓటర్లు ఓటు హక్కును కోల్పోయేలా చేసిందని అధికార పక్షం ప్రతిపక్ష పార్టీల నుంచి తీవ్రస్థాయి విమర్శలను ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ఓటర్ల జాబితా నుండి అర్హత కలిగిన ఏ పౌరుడి పేరునూ తొలగించబోమనిచ, అదే సమయంలో జాబితాలో అనర్హులైన ఏ వ్యక్తి పేరు కూడా ఉండదని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

**నేడు పాట్నాలో ‘ఇసి బృందం’తో రాజకీయ పార్టీల చర్చలు**

ఎన్నికలు జరుగనున్న బిహార్ రాష్ట్రంలో రాజకీయపార్టీలు శనివారం పాట్నాలో ఎన్నికల సంఘం (ఇసి) బృందంతో చర్చలు జరుపనున్నాయని ఒక అధికారి తెలిపారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ నేతృత్వంలోని ఎన్నికల కమిషనర్ల బృందం శనివారం రాష్ట్రంలో రెండు రోజుల పర్యటనను ప్రారంభిస్తుంది. గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధుల నుండి అభిప్రాయాలు స్వీకరించనుంది. అసెంబ్లీ ఎన్నికల తేదీని ఎన్నికల సంఘం త్వరలోనే ప్రకటించే అవకాశం ఉంది. బిజెపి, కాంగ్రెస్, జెడి(యు), ఆర్‌జెడి, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ ఇసి బృందంతో చర్చలు జరుపనున్న ప్రధాన పార్టీలుగా ఉన్నాయి. ఈ సమావేశానికి ఒక్కొక్క పార్టీ ముగ్గురు ప్రతినిధులను పంపించేందుకు అనుమతించారు.ఎన్నికల సంఘం సెప్టెంబరు 30న తుది ఓటర్ల జాబితాను ప్రచురించిన విషయం విదితమే. మొత్తం 7.42 కోట్లమంది వివరాలు ప్రచురించబడ్డాయి. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రారంభమైన నాటి నుంచి జూన్ వరకు 47లక్షల మందికి పైగా ఓటర్ల పేర్లు తొలగించబడ్డాయి.

**ఓటర్ల తొలగింపు వివాదంపై ఇసి ‘తప్పించుకునే’ ధోరణి : అలంద్ ఎమ్మెల్యే బి.ఆర్.పాటిల్**

తన అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్ల తొలగింపు వివాదంపై ఎన్నికల సంఘం ధోరణి తప్పించుకునేలా ఉందని, అది సరియైనదికాదని అలంద్ అసెంబ్లీ నియోజకర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే బి.ఆర్.పాటిల్ ఆరోపించారు. ఈ విషయంలో దర్యాప్తు జరుపుతున్న స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీమ్ (సిట్) కోరిన సమాచారాన్ని ఎన్నికల సంఘం అందజేయాలని అభ్యర్థించారు. ఆయన శుక్రవారం నాగ్‌పూర్‌లో విలేకరులతో కర్ణాటక రాష్ట్ర పాలసీ, ప్రణాళిక సంఘం వైస్‌చైర్మన్ పాటిల్ మాట్లాడుతూ 2023లో జరిగిన కర్ణాటక శాసనసభ ఎన్నికలలో తనను అలంద్ అసెంబ్లీ నియోజకవర్గంలో తనను ఓడించడానికి ఒక కుట్ర జరిగిందని ఆరోపించారు. అందుకు ఆటోమేటెడ్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి 6,018 ఓటర్లను తొలగించేందుకు ప్రయత్నం జరిగిందన్నారు. అలంద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్ల తొలగింపు కుంభకోణానికి ఎన్నికల సంఘం బాధ్యత వహించాలని డిమాండ్‌చేశారు. ఈ కుంభకోణంపై ఎన్నికల సంఘం స్పందన మరోసారి తప్పించుకునేదిగా, సరిపోనిదిగా, అత్యంత ముఖ్యమైనదిగా తప్పుదుమార్గాన్ని అనుసరించిందని పాటిల్ మండిపడ్డారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
దక్షిణమధ్య రైల్వే టెండరు నోటీసుల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడగలరు.

టెండర్ నోటీసు నం: 40/2025
తేదీ:03.10.2025. స్టోర్స్ వస్తువుల సరఫరా ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు
PUB/1237

కింది టెండర్లు ఆన్‌లైన్‌లో దుకాణాల దాఖలు చేయబడ్డాయి. టెండర్లు www.ireps.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించి తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో సమర్పించాలని అభ్యర్థించబడింది. టెండర్ వివరణ, Qty, EMD, SD వెబ్‌సైట్‌లలో చూడవచ్చు. మాన్యువల్‌గా సమర్పించిన ఆఫర్లు అంగీకరించబడవు. పోస్ట్ ద్వారా ఆఫర్లు స్వీకరించబడవు. టెండర్ ముగింపు సమయం టెండర్ గడువు తేదీ నుండి 14.30 గంటలు. అన్ని స్వదేశీ ఆఫర్‌ల కోసం, www.ireps.gov.inలో అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ సిస్టమ్ ద్వారా మాత్రమే EMD అంగీకరించబడుతుంది.

| టెండర్ సంఖ్య | సంక్షిప్త వివరణ |
|---|---|
| LS235597B | హెవీ డ్యూటీ టర్నింగ్ లాత్ |
| LS255231B | BRST/BOM/BWT వ్యాగన్ కోసం సెకండరీ లాషింగ్ చైన్ |
| 46251024 | డిస్‌కనెక్టింగ్ మరియు ఎర్తింగ్ పరికరం, 8 పోల్ 2 వే |
| 33231010C | ఫియట్ బోగీల తయారీకి 25 వస్తువుల సెట్ |
| 66257690 | ప్లాసర్ తయారీ ట్రాక్ మెషిన్ విడిభాగాలు |
| 38255013 | 10 అంగుళాల & 11 అంగుళాల BMBS బ్రేక్ సిలిండర్‌కు అనుకూలంగా తగిన రామ్ అసెంబ్లీ |

గమనిక :- టెండర్ తెరవడానికి గడువు తేదీలు: క్ర.సం. 01 తేదీ: 10.10.2025న, క్ర.సం. 02 తేదీ:17.10.2025న, క్ర.సం.03 తేదీ: 20.10.2025న, క్ర.సం.04 తేదీ: 27.10.2025న, క్ర.సం.05 తేదీ: 03. 11. 2025న, క్ర.సం.06 తేదీ: 23.10.2025న.
పైన పేర్కొన్న టెండర్లతో పాటు రూ.50 లక్షల కంటే ఎక్కువ విలువ కలిగిన ఇతర టెండర్లు కూడా ఉన్నాయి.
వివరాల కోసం, దయచేసి పైన ఉన్న రైల్వే వెబ్‌సైట్‌ను సందర్శించండి.
ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్స్ మేనేజర్/సికింద్రాబాద్

ఇ-టెండర్ ఆహ్వాన నోటీసు (https://ireps.gov.in ద్వారా)
PUB/1238

CE/C-V/SC మరియు CE/CII/SC నిర్మాణ సంస్థ, S.C.Railway, సికింద్రాబాద్, వరుసగా భారత రాష్ట్రపతి తరపున ఇ-టెండర్‌ను ఆహ్వానిస్తుంది:

1. NIT నం: 23-CAO-C-SC-2025 తేదీ: 29/09/2025 పని పేరు: SCR నిర్మాణ సంస్థ - నాందేడ్ డివిజన్ - ‘అకోలా-అకోట్ స్టేషన్ల మధ్య MG నుండి BGకి ట్రాక్ మార్పిడి: ఒక రైలు మాత్రమే వ్యవస్థను సంపూర్ణ బ్లాక్ వ్యవస్థగా మార్చడం సంపూర్ణంగా పనిచేయడం అకోట్ స్టేషన్‌లో టెర్మినల్ స్టేషన్, TTM సైడింగ్ ప్లాట్ఫారమ్‌లు, TTM విశ్రాంతి గదుల నిర్మాణం, క్రాసింగ్ స్టేషన్లకు సంబంధించిన కనెక్ట్ చేయబడిన పనులు, ఉగ్వే, పట్సుల్, గాంధీ స్మారక్ మరియు అకోట్ వద్ద ఉన్న స్టేషన్ భవనాలకు సంబంధించిన ఇతర పనులు, COP, FOB, ప్లాట్ఫారమ్‌లు మొదలైన వాటి కోసం ఇతర పనులు. పట్టాలు, స్లీపర్లు & పి-వే మెటీరియల్‌ల రవాణా, BG ట్రాక్‌ను వేయడం & లింక్ చేయడం మహారాష్ట్ర రాష్ట్రంలోని ఉగ్వే, పట్సుల్, గాంధీ స్మారక్ మరియు అకోట్‌లోని పాయింట్లు మరియు క్రాసింగ్లను అసెంబుల్ చేయడం, చొప్పించడం మరియు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఉపరితల కనెక్షన్ / కొత్త క్రాసింగ్ స్టేషన్.’ అంచనా వ్యయం: (రూ.) 20,83,39,574.55 EMD: (రూ.) 11,91,700.00 పూర్తి కాలం: 18 (పద్దెనిమిది) నెలలు. ప్రారంభ తేదీ: 21/10/2025 15:00 గంటలు

2. NIT నం: 24-CAO-C-SC-2025 తేదీ:29/09/2025 పని పేరు : SCR నిర్మాణ సంస్థ - సికింద్రాబాద్ - గుంటూరు విభాగం: పగిడిపల్లి స్టేషన్‌ల్ రైల్ ఓవర్ రైల్ (ROR) వంతెన నిర్మాణం, కట్ట & కటింగ్‌లో భూమి పనులను అమలు చేయడం, RDSO ప్రమాణాలకు అనుగుణంగా బ్యాంకెటింగ్, ప్రధాన వంతెనలు, చిన్న వంతెనలు & రోడ్ అండర్ బ్రిడ్జిలు (RUBలు) నిర్మాణం, బ్యాలస్ట్ సరఫరా & డంపింగ్, P.వే మెటీరియల్స్ రవాణా, BG ట్రాక్ వేయడం & లింక్ చేయడం, P&Cలను అసెంబ్లింగ్ & చొప్పించడం, లూప్ లైన్ల CTR మరియు బీబీనగర్ (యార్డ్‌తో సహా) మరియు బొమ్మాయిపల్లి (యార్డ్ మినహాయించి) మధ్య రైల్ ఓవర్ రైలు లైన్కు సంబంధించి విద్యుదీకరణ పనులతో సహా ఇతర సివిల్ పనులను అమలు చేయడం. అంచనా వ్యయం: (రూ.) 83,51,75,248.84 EMD: (రూ.) 43,25,900.00 పూర్తి కాలం: 24 (ఇరవై నాలుగు) నెలలు. ప్రారంభ తేదీ: 23/10/2025 15:00 గంటలు

i) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం, దయచేసి https://ireps.gov.in వెబ్‌సైట్‌ను లాగిన్ అవ్వండి.
ii) టెండరుదారులు తమ ఆఫర్లను టెండర్ సమర్పణ వ్యవధిలో, అంటే టెండర్ ముగింపుకు ముందు పదిహేను రోజుల వ్యవధిలో ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు.
iii) టెండరుదారులు టెండర్ సమర్పణ వ్యవధి ప్రారంభ తేదీ వరకు ఏదైనా కొరిజెండా (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడినవి) కోసం గమనించాలి.
చీఫ్ అడ్మిన్.ఆఫీసర్/Const./ సికింద్రాబాద్

టెండర్ నోటీసు నం. NED/E-23& 24 /2025-26 తేదీ. 18.09.2025
PUB/1239
టెండర్ నోటీసు నం. NED/E-23& 24 /2025-26 తేదీ. 18.09.2025

1. టెండర్ నం: NED/E-23/2025-26 పని పేరు: విద్యుత్ ఏర్పాట్ల ఏర్పాటు 1) ఆదిలాబాద్ స్టేషన్‌లోని అన్ని ప్లాట్‌ఫారమ్‌ల మొత్తం పొడవును కవర్ చేయడానికి ప్లాట్‌ఫారమ్ యొక్క విస్తరణ. 2) కిన్వాట్ స్టేషన్‌లోని అన్ని ప్లాట్‌ఫారమ్‌ల మొత్తం పొడవును కవర్ చేయడానికి ప్లాట్‌ఫారమ్ యొక్క విస్తరణ. సుమారు విలువ (రూ.) 31,37,524.00/- బిడ్ సెక్యూరిటీ : (రూ.) 62,800.00/- ఆఫర్ చెల్లుబాటు : 60 రోజులు పూర్తి చేసే కాలం : 12 నెలలు అందుబాటులో ఉంది: www.ireps.gov.in, నాందేడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ కింద ముగింపు తేదీ మరియు సమయం: 10.10.2025 యొక్క 15.00 గంటలు

2. టెండర్ నంబర్: NED/E-24/2025-26 పని పేరు: వాషిమ్ స్టేషన్‌లోని అన్ని ప్లాట్‌ఫారమ్‌ల మొత్తం పొడవును కవర్ చేయడానికి ప్లాట్‌ఫారమ్ కవర్‌చేసే పొడిగింపు - విద్యుత్ ఏర్పాట్లు. సుమారు విలువ (రూ.) 30,56,943.00/- బిడ్ సెక్యూరిటీ : (రూ.) 61,100.00/- ఆఫర్ చెల్లుబాటు : 60 రోజులు పూర్తి చేసే కాలం : 12 నెలలు అందుబాటులో ఉంది: www.ireps.gov.in, నాందేడ్ డివిజన్ అడ్మినిస్ట్రేషన్ కింద తేదీ మరియు సమయం ముగింపు సమయం: 10.10.2025 15.00 గంటలు. టెండర్ డాక్యుమెంట్ కోసం, అర్హత ప్రమాణాలు, ప్రత్యేక షరతులు మొదలైన వివరాల కోసం పైన పేర్కొన్న విధంగా మా వెబ్‌సైట్‌ను సందర్శించండి. ఆఫర్ సమర్పించే ముందు ఆన్‌లైన్‌లో ఏదైనా దిద్దుబాటు ప్రచురించబడిందో లేదో తనిఖీ చేయాలని సూచించబడింది.
డివిజనల్ రైల్వే మేనేజర్ (Elec.) నాందేడ్
A1559

మరిన్ని టెండర్ షరతులు / వివరాల కోసం మరియు టెండర్ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవడానికి, దయచేసి http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించండి.

ప్రజాపక్షం
శనివారం, 04 అక్టోబరు

# భాగవత్ ప్రసంగంలో ద్వైదీభావం

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) ప్రధాన కేంద్రం నాగ్‌పూర్‌లో ఏటా విజయదశమి నాడు ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహించటం ఆనవాయితీ. ఈసారి ఆ సంస్థ వందేళ్లు పూర్తి చేసుకుంది. సర్‌సంఘ్‌చాలక్‌గా పిలవబడే ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన నాయకుడు మోహన్‌భాగవత్ నాగ్‌పూర్‌లో ఈసారి విజయదశమి సందర్భంగా చేసిన ప్రసంగంలో వైరుధ్య భావాలు వ్యక్తమయ్యాయి. ప్రస్తుత కొనసాగుతున్న ఆర్థిక విధానంలో తప్పులు ఉన్నాయని, అవి ధనిక, పేదల అఘాతాన్ని పెంచగలదు, ఆర్థిక శక్తి కేంద్రీకృతం కావడం, దోపిడీదారులు మరింత సులువుగా దోపిడీ చేసుకునేందుకు కొత్త యంత్రాంగాలు బలోపేతమవడం, పర్యావరణానికి హాని కలగడం, తదితరాల వంటివాటికి దారి తీస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేయడం విడ్డూరమే. ఆర్‌ఎస్‌ఎస్ పరివారంలో అనేక సంస్థలలో రాజకీయ అంగమే భారతీయ జనతా పార్టీ. ఆ పార్టీ నేతృత్వంలోనే ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం కేంద్రంలో పదకొండేళ్ళుగా రాజ్యమేలుతున్నది. అసమానతలు తీవ్ర స్థాయిలో పెరగడం, సంపద గుప్పెడు మంది చేతుల్లో కేంద్రీకృతమవడం వంటి విపరిణామాలకు కారణమైన ఆర్థిక విధానాలకు బార్లా తెరిచింది ఈ ప్రభుత్వమే కదా!

నాలుగు రోజుల క్రితం భారతీయ సంపన్నుల జాబితాను హురున్ ఇండియా సంస్థ వెల్లడించింది. భారతదేశంలో బిలియనీర్ల (శతకోటీశ్వర్లు) సంఖ్య గడచిన 13 ఏళ్ళుగా గణనీయంగా పెరిగిన అంశం ఆ సంస్థ అధ్యయనంలో తేలింది. తాజా జాబితాలో 350 మందికి పైగా శతకోటీశ్వరుల సంపద విలువ మొత్తం 167 లక్షల కోట్లు. ఇది దేశ సంపద (స్థూల జాతీయోత్పత్తి)లో దాదాపు సగం. సంపన్నుల్లో మొదటి రెండు స్థానాలలో బిజెపి ప్రభుత్వానికి ప్రియతములైన ముఖేశ్ అంబానీ (9.55 లక్షల కోట్లు), గౌతమ్ అదానీ (8.15 లక్షల కోట్లు) కుటుంబాలే నిలిచాయి. ముఖ్యంగా అదానీని భారతీయ కార్పొరేట్ రంగ అగ్రగామిగా మార్చడంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, ఆయన సంస్థలకు పోర్టులు, విమానాశ్రయాలు, గనులు, ప్రభుత్వ రంగ సంస్థలను కట్టబెడుతున్న తీరు జగద్విదితమే. మరోవైపు ఆటవీ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు ఆదివాసీలను పొగొడుతున్నారు. ఇది పర్యావరణ హననానికి దారితీస్తున్నది. ఇవన్నీ సంఘ్ దళాధిపతికి తెలియకుండానే జరుగుతున్నాయా? స్వదేశీ, స్వావలంబనకు ప్రత్యామ్నాయం లేదని కూడా వక్కాణించారాయన. మరి వారి ప్రభుత్వమే కదా ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా అమ్ముతున్నది, విదేశీ పెట్టుబడిదారులు, పెట్టుబడుల వాటాను పెంచుతూ పోయింది.

ఇటీవల శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లో వెల్లడైన ప్రజాగ్రహాన్ని భాగవత్ ప్రస్తావిస్తూ, ప్రజాస్వామిక పద్ధతులలోనే ఆశించిన మార్పు సిద్ధిస్తుందని ప్రవచించారు. మరి దశాబ్దాలంగా ప్రజాస్వామ్యయుత ఉద్యమాలను, అసమ్మతిని కేంద్ర ప్రభుత్వ వర్గాలు అణిచివేస్తునే ఉన్నాయి. ప్రభుత్వ విధానాలపై నిరసన, అసమ్మతులను వ్యక్తంచేసిన వ్యక్తులు, సంస్థలు, ఉద్యమాలపై దేశద్రోహ ముద్రలను వేస్తున్నది సంఘ్ పరివారమే. తాజాగా లద్దాఖ్‌లో పర్యావరణ పరిరక్షణ, రాష్ట్ర హోదా, ఆరవ షెడ్యూలులో చేర్చాలని ఉద్యమిస్తున్న సోనం వాంగ్‌చుక్‌ను సైతం జాతీయ భద్రతా చట్టం కింద ఖైదు చేయబడ్డాడు. దేశ ప్రగతికోసం తన సృజనాత్మకతతో ఎన్నో వినూత్న పరికరాలు అందించిన ఆయనను దేశ ద్రోహిగా సామాజిక మాధ్యమాలలో దుష్ప్రచారం సాగిస్తుండడం ప్రత్యక్షంగా కనిపిస్తున్నది.

సర్‌సంఘ్‌చాలక్ ప్రసంగంలో మరొక అంశం సామాజిక ఐక్యత. మన దేశంలో అపారమైన వైవిధ్యత, అనేక భాషలు, పలు మతాలు, వైవిధ్య జీవన విధానాలు, అనేక ఆహార అలవాట్లు, కులం, ఉపకులాలు దేశం ఏర్పడినప్పటి నుంచే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అలాంటప్పుడు ఒకే దేశం, ఒకే భాష, ఒకే ఎన్నికలు, ఒకే పన్ను, ఒకే మతం వంటి విధానాలను ఎందుకు ముందుకు వస్తున్నట్లు? ఆహారపు అలవాట్ల ఆధారంగా తోటి పౌరులపై దాడులు ఎందుకు జరుగుతున్నట్లు? ముస్లింలు, క్రైస్తవులకు వ్యతిరేకంగా ప్రజలను ఉసిగొల్పి, ఐక్యతను భగ్నం చేస్తున్నదెందుకు? ఇవన్నీ చేస్తున్నదెవరు? ఆయన ప్రసంగంలో ఆర్‌ఎస్‌ఎస్ మూల సిద్ధాంతమైన హిందూ రాష్ట్ర పరోక్ష ప్రస్తావన ఉంది. అన్ని వైవిధ్యాలను ఆమోదిస్తూ, గౌరవిస్తున్నదే హిందూ రాష్ట్రీయత (హిందూ జాతీయత) అనేది మనందరినీ ఒక్కటిగా ఉంచుతుందన్నారు. ఆచరణలో మాత్రం భిన్నమైన వాతావరణం కనిపిస్తున్నది. ఇవన్నీ భాగవత్‌కు తెలియకుండానే జరుగుతుందనుకుంటే అది అమాయకత్వమే.

ఒక సంస్థ వందేళ్ళ సుదీర్ఘ ప్రయాణంలో దేశంతో ముడిపడిన కీలక అంశాలను, అందులో ఆ సంస్థ పాత్రను స్మరించుకోవడం సర్వసాధారణం. 1925లో ఏర్పడిన ఆర్‌ఎస్‌ఎస్ ప్రస్థానంలో దేశం ఎదుర్కొన్న అత్యంత కఠిన, కీలక పరీక్ష భారత స్వాతంత్ర్య సంగ్రామం. కానీ మోహన్ భాగవత్ ప్రసంగంలో ఆ అంశం ప్రస్తావన లేదు. దసరాకు ముందు రోజున ఢిల్లీలో ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ప్రత్యేక నాణాన్ని విడుదల చేసిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులకు ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు ఆశ్రయమిచ్చారని చెప్పడం వరకే ఆపేశారు. ఎందుకంటే, బ్రిటిష్ పరాధీనత నుంచి దేశానికి విముక్తి కల్పించేందుకు ప్రాణాలకు తెగించి పోరాడిన లక్షల మంది జాబితాలో చెప్పుకోవడానికి ఒక్క సంఘ్ పోరాటయోధుడు కూడా లేడు కాబట్టి. తమకు తాము గొప్ప దేశభక్తులు, జాతీయవాదులుగా చెప్పుకునే ఆర్‌ఎస్‌ఎస్, హిందూ మహాసభ నాయకులు, కార్యకర్తలెవ్వరూ బ్రిటీషువారిని ఎదురించిన దాఖలాలు లేవు. పైగా హిందూ మహాసభకు చెందిన సావర్కర్ ఆంగ్లేయులను క్షమాభిక్ష వేడుకొని, భవిష్యత్తులో వారిని ఏమాత్రం వ్యతిరేకించబోనని పదే పదే లేఖలు రాసి కాలాపానీ జైలు నుంచి బైటపడ్డారు. స్వాతంత్ర్య సంగ్రామంలో ఆర్‌ఎస్‌ఎస్ పాత్ర లేదనే వాస్తవం నుంచి దృష్టి మరల్చేందుకే కల్పిత గాథలు, కట్టు కథలతో ప్రజలను గందరగోళం పరచడం సంఘ్‌పరివార్ పని పరిపాటి. అందుకే తొలి ప్రధానిగా నెహ్రూ కంటే సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ గొప్పవాడని, ఆయన తొలి ప్రధాని అయ్యుంటే దేశ పరిస్థితి ఇలా ఉండేది కాదని ప్రచారం సాగిస్తుండటం ఒక ఉదాహరణ. జాతిపిత గాంధీని హత్యచేసినప్పుడు నాటి హోం మంత్రి పటేల్ స్వయంగా ఆర్‌ఎస్‌ఎస్‌ను నిషేధించడం విశేషం.

చెప్పేదొకటి చేసేదొకటి అనే నానుడి సంఘ్‌పరివార్‌కు అక్షరాల అతుకుతుంది. రాజ్యాంగానికి, సోషలిజం, సెక్యులరిజం, ప్రజాస్వామ్యానికి విధేయతగా ఉంటామని బిజెపి నిబంధనావళిలో రాసుకుంటారు. కానీ, వారి నేతలు, కేంద్ర మంత్రులే రాజ్యాంగం నుంచి సోషలిజం, సెక్యులరిజం పదాలను తీసివేయాలని అంటుంటారు. జాతిపిత మహాత్మాగాంధీని గౌరవిస్తామంటూనే, ఆయనను చంపిన గాడ్సేకు మందిరాలు కట్టి పూజిస్తుంటారు. కార్పొరేట్ అనుకూల, మితవాద విధానాలను ఆచరిస్తున్న ధనిక, పేద అంతరాలపై ఆందోళన వ్యక్తం చేస్తుంటారు.ఆర్‌ఎస్‌ఎస్ చరిత్ర తెలిసినవారికి మోహన్ భాగవత్ ప్రసంగంలో ద్వైదీభావం ఆశ్చర్యకరమేమి కలిగించదు.

# కెటిఆర్ నేర్చుకోవలసిందేమిటి?



ఎస్.కె. జకీర్

నాయకులుగా మనం ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా గెలుపొందవచ్చు. కానీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ స్వీప్ చేయడమే నిజమైన విజయం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పిసిసి అధ్యక్షునిగా మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యతలను చేపట్టిన సమయంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ క్యాడర్ గురించి, పార్టీ గురించి రేవంత్ గొప్పగా మాట్లాడారు. ''స్థానిక సంస్థల ఎన్నికల్లో సామాజికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన పార్టీ కార్యకర్తలు రాజకీయంగా సన్నద్ధం అయినప్పుడే కాంగ్రెస్ నిజమైన విజయం సాధించగలదు'' అని రేవంత్ రెడ్డి సూచించారు. ఇప్పుడు సరిగ్గా ఆ ఘడియ వచ్చింది. అధికార కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా ప్రదర్శించవలసి ఉన్నది.

కెసిఆర్ కంటే రేవంత్ రెడ్డికి రాజకీయాల్లో అనుభవం చాలా తక్కువ. అయినా పదేండ్ల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండే విధమైన ఆలోచనలతో రేవంత్ రెడ్డి ముందుకు వెడుతున్నారు. ఇందుకు గాను ఆయన తానే 'ఏక వీర' అనుకోకుండా కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది బిఆర్‌ఎస్ నాయకత్వం నేర్చుకోవలసిన పాఠం. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి బిఆర్‌ఎస్ నాయకత్వం నేర్చుకోవాలా? అనే ప్రశ్న సహజంగానే ఆశ్చర్యం కలిగిస్తుంది. ఎందుకంటే రాజకీయాల్లో కాకలు తీరిన బిఆర్‌ఎస్ నిర్మాత కెసిఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్... రేవంత్ రెడ్డి నుంచి పాఠాలు నేర్చుకోవలసి ఉందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

2028లో రెండోసారి అధికారంలోకి రావడానికి పార్టీ, ప్రభుత్వం మధ్య సమన్వయం మెరుగుపరచడానికి ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారు. 2023 విజయం సెమీ ఫైనల్ మాత్రమేనని, 2029 పార్లమెంట్ ఎన్నికలు ఫైనల్ అని పలు సందర్భాలలో రేవంత్ చెప్పారు. రాహుల్ గాంధీ ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగురవేయాలన్నది సిఎం ఆకాంక్ష. పార్టీ అధికారంలోకి వచ్చినందుకు గాను ఇక తమకు తిరుగులేదని విర్రవీగకుండా, పార్టీయే అంతిమం అని సిఎం చెబుతున్నారు.

కొంతమంది అదృష్టం అనే పదం వాడుతూ ఉండొచ్చు. కానీ 'సరైన సమయంలో సరైన చోట' ఉన్నప్పుడే అది వర్కవుట్ అవుతుంది. రేవంత్ రెడ్డికి అక్షరాలా ఇది వర్తిస్తుంది. పరిస్థితులను సద్వినియోగం చేసుకుంటేనే, తనకు అనుకూలంగా మలచుకుంటేనే కోరుకున్న పదవి వరిస్తుంది. పరిస్థితులన్నీకుదిరిన తర్వాతే రేవంత్ రెడ్డి సిఎం పదవి చేజిక్కించుకున్నారు. మంత్రి పదవి నిర్వహించకుండానే ఏకంగా ముఖ్యమంత్రి అయ్యారు. కాంగ్రెస్ హేమాహేమీలను వెనక్కు నెట్టివేసి సిఎం పీఠం సాధించిన నాయకుడుగా రేవంత్ ప్రత్యేక గుర్తిం పు పొందారు. కొంతమంది అదునుకోసం కాచుకొని ఉన్నారు. సిఎం పదవికి తాము అర్హులమేనని వాళ్ళనుకుంటున్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ ఇదివరకటిలా అసమ్మతిని సహించే స్థితిలో లేదు. కేంద్రంలో తిరుగులేని ఇందిరాగాంధీ లాంటి నాయకత్వం ఉన్నప్పుడు రాష్ట్రాల్లో బలమైన, ఎదురులేని నాయకులు లేకుండా వాళ్లకు పోటీగా ఇద్దరినో,ముగ్గురినో ఎప్పుడూ అధిష్టానం ప్రోత్సహించేది. అది చరిత్ర.

ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నవేళ అలాంటి వాతావరణం చెల్లుబాటు అయ్యింది. ఇప్పుడు అంత బలమైన నాయకత్వం రాష్ట్రాల్లోనూ లేదు. అలాంటి ఇమేజ్ ఉన్నవారు లేకపోతే మొదటికే మోసం అని కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ నిర్ధారణకు వచ్చింది. అందువల్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఆచి,తూచి అడుగులు వేస్తున్నారు. పార్టీకి, పాలనకు మధ్య సమన్వయానికి చెందిన ప్రాధాన్యాన్ని సిఎం గుర్తించి మసలుకుంటున్నారు. సంస్థాగతంగా నిర్మాణం బలోపేతంపై సిఎం రేవంత్, పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ రెడ్డి దృష్టి కేంద్రీకరించారు. మంత్రులు గాంధీభవన్‌లో కూర్చొని పార్టీ కార్యకర్తలు, ప్రజల సమస్యలు తెలుసుకునే ప్రక్రియ నూతన పరిణామం.

రాష్ట్రాల్లో నాయకత్వ సంక్షోభాలను, విభేదాలను కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ సమర్థంగా హ్యాండిల్ చేస్తోంది. చీటికీ మాటికీ ముఖ్యమంత్రును మార్చే ఆనవాయితీకి తెరపడడం రేవంత్ కు సానుకూల అంశం. స్థానిక నాయకులకు తగిన స్వేచ్ఛ ఇస్తున్నారు. రేవంత్ రెడ్డి ఇంటిపోరు ఎదుర్కోవడం కష్టం కాదు. రేవంత్ దూకుడు స్వభావం ఆయనకు మరింత సానుకూల అంశం. కాంగ్రెస్‌లో 'దూకుడు' వెలితిని పూరించగల నాయకుడిగా రేవంత్ ముందుకు దూసుకువచ్చారు. దూసుకుపోవడమే కాదు, అవసరం అయితే నెట్టుకుని, నెట్టేసి కూడా ముందుకుపోగలగిన స్వభావం ఆయనది.

కాగా ప్రస్తుతం బిఆర్‌ఎస్ పార్టీ 'అస్తిత్వ ముప్పు'ను ఎదుర్కుంటున్నట్టు స్వయంగా ఆ పార్టీ కార్యకర్తలే చెబుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత బిజెపి పుంజుకోవడం బిఆర్‌ఎస్ 'పుణ్యమే'నన్న విశ్లేషణ ఉన్నది. 2023 అసెంబ్లీ ఎన్నికలలో 119 స్థానాలకు గాను 64 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. బిఆర్‌ఎస్ 39 స్థానాలకు పరిమితమైంది. 2018లో కేవలం ఒక సీటు మాత్రమే పొందిన బిజెపి 14% ఓట్లతో 8 అసెంబ్లీ సీట్లు గెలుచుకోవడం తేలికగా తీసుకోవలసిన అంశం కాదు.

ఇలాంటి సన్నివేశం ఎప్పుడైనా టిఆర్‌ఎస్‌లో, తదనంతర బిఆర్‌ఎస్ లో కనిపించిందా? పార్టీ క్యాడర్‌ను అధికారంలో ఉన్న పదేండ్లలో బిఆర్‌ఎస్ నాయకత్వం ఖాతరు చేయలేదన్న ఫిర్యాదు ఉన్నది. కార్యకర్తల బాగోగులు పార్టీ నాయకత్వం పట్టించుకోలేదన్న విమర్శలు ఉన్నవి. 'పార్టీ అంటే మేమే, మేమే పార్టీ' అనే వైఖరితో కెసిఆర్, కెటిఆర్ ప్రవర్తించిన కారణంగా పార్టీ కింది స్థాయి శ్రేణులన్నీ భగభగ మండిపోయాయి. 'కుటుంబ పాలన' కు వ్యతిరేకంగానే ప్రజలు తీర్పు ఇచ్చారు. అయినా బిఆర్‌ఎస్ నాయకత్వంలో 'అహంకార' ప్రదర్శన తగ్గుముఖం పట్టడం లేదు. ఇప్పటికీ ఆ ధోరణిలో మార్పు కానరావడం లేదని పార్టీ నాయకులు అంటున్నారు.



''పరిపాలనపై దృష్టి సారించడం ద్వారా మేము మా పార్టీ వ్యవహారాలను విస్మరించాం'' అనే వాస్తవ లోకంలోకి రావడానికి బిఆర్‌ఎస్ నాయకులకు, మరీ ముఖ్యంగా తండ్రీ, కొడుకులకు 'ఇగో' అడ్డం వస్తున్నది. పార్టీని నిర్లక్ష్యం చేయడమన్నది 2024 నుంచే మొదలు కాలేదు. 2001 నుంచి కూడా కెసిఆర్ 'ఒంటెత్తు పోకడ'లతోనే పార్టీని నడిపారు. ఉవ్వెత్తున ఎగసిన 'ఉద్యమ తుపాను'లో కెసిఆర్ పొరబాట్లు, తప్పులు కొట్టుకుపోయాయి. ఉద్యమం 'పై చేయి' సాధించిన సందర్భాలలో సహజంగానే రాజకీయపార్టీ కార్యకలాపాల్లోని లోటుపాట్లు ఎవరికీ కనిపించలేదు. ప్రజల ఫోకస్ మొత్తం ఉద్యమ కార్యాచరణపైన ఉన్నందున కెసిఆర్ నాయకత్వ వైఫల్యాలు కానరాలేదు.

ఏ పార్టీలోనయినా అత్యంత ముఖ్యమైనది సంస్థాగత నిర్మాణం. అది టిఆర్‌ఎస్‌లో మొదటినుంచీ లేదు. గ్రామస్థాయి నుంచి తెలంగాణ భవన్‌కు సమగ్ర సమాచార పంపిణీ వ్యవస్థ లేదు. నిష్పాక్షిక విశ్లేషణలు, నివేదికలు కెసిఆర్, కెటిఆర్ కు చేరే అవకాశాలు లేవు. ఒకవేళ చేరినా ఆయా సమాచారాన్ని వాళ్లిద్దరూ అలక్ష్యం చేసే రకం. తమకు తెలిసిన దానికన్నా ఇంకొకరికి ఎక్కువ విషయాలు, వాస్తవాలు తెలిసే చాన్సు లేదని కెసిఆర్ నమ్ముతుంటారు. అదే ఒరవడి కెటిఆర్ లోనూ కనిపిస్తున్నది.

కాగా ప్రస్తుతం కెసిఆర్ కుటుంబంలో కలహాలు, కవిత తిరుగుబాటు, ఆమె సస్పెన్షన్ వంటి పరిణామాలతో బిఆర్‌ఎస్ పార్టీ 'అస్తిత్వ ముప్పు'ను ఎదుర్కుంటున్నట్టు ఆ పార్టీ కార్యకర్తలే చెబుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత బిజెపి పుంజుకోవడం బిఆర్‌ఎస్ 'పుణ్యమే'నన్న విశ్లేషణ ఉన్నది. పార్లమెంటు ఎన్నికల్లో జీరో ఫలితాలు రావడంతో ఆ పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ మరింత నీరుగారిపోయారు. ఆయన ఎర్రవల్లి ఫార్మ్ హౌజ్ లోనే మకాం పెట్టారు. ప్రజలు, పార్టీ క్యాడర్ కు అత్యంత అరుదుగా కెసిఆర్ దర్శన భాగ్యం లభిస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికలలో 119 స్థానాలకు గాను 64 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. బిఆర్‌ఎస్ 39 స్థానాలకు పరిమితమైంది. 2018 లో కేవలం ఒక సీటు మాత్రమే పొందిన బిజెపి 14% ఓట్లతో 8 అసెంబ్లీ సీట్లు గెలుచుకోవడం తేలికగా తీసుకోవలసిన అంశం కాదు.

2001 తర్వాత టిఆర్‌ఎస్ పార్టీ సంస్థాగతంగా 'రాజకీయ వ్యవహారాల కమిటీ' వంటి విభాగం కొంతకాలం పనిచేసింది. అనంతర కాలంలో ఆ కమిటీ జాడ లేదు. కెసిఆర్ కు మొదటి నుంచీ విద్యార్థి, యువజన, మహిళ, కార్మిక, రైతు సంఘాలంటే 'గిట్టదు'! అందువల్ల పార్టీకి అనుబంధ సంఘాలతో పనిలేదని భావించేవారు. మేధావులు, విద్యావంతుల డిమాండ్‌తో ఆలస్యంగా అవి ఆవిర్భవించాయి. కానీ అవి క్రియాశీలంగా పనిచేసిన దాఖలాలు స్వల్పం. సింగరేణి బొగ్గుగని కార్మిక సంఘం గౌరవాధ్యక్షురాలిగా ఎమ్మెల్సీ కవిత పనిచేశారు. పార్టీ అంతర్గత వ్యవహారాలపై మాట్లాడి, తండ్రి కెసిఆర్‌కు లేఖలు రాసిన తర్వాత ఆమెకు పార్టీ హైకమాండ్‌తో టరమ్స్ దెబ్బతిన్నాయి. దాంతో కవిత అమెరికాలో ఉండగానే సింగరేణి బొగ్గుగని కార్మిక సంఘం గౌరవాధ్యక్షునిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను నియమించారు. ఈ చర్య కవితకు ఇంకా ఆగ్రహం తెప్పించింది. పార్టీతో తెగతెంపులకు సిద్ధపడడంతో ఆమెను సస్పెండ్ చేశారు.

పరాజయ పరాభవంతో కుమిలిపోతున్న బిఆర్‌ఎస్ తెలంగాణలో మనుగడ సాగించాలంటే భవిష్యత్తు కోసం తన ప్రణాళికపై పునరాలోచించవలసి ఉన్నది. 17 పార్లమెంటరీ స్థానాల్లో ఒక్కటి కూడా బిఆర్‌ఎస్ గెలవలేకపోయింది. అసెంబ్లీ ఎన్నికల్లో, లోక్‌సభ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ చేతిలో ఓటమిని చవిచూసిన బిఆర్‌ఎస్ నాయకులు గుణపాఠాలు నేర్చుకొని సంస్థాగత బలంపై దృష్టి సారించవలసి ఉన్నది. ఆ పార్టీ ఎల్లప్పుడూ తెలంగాణ సెంటిమెంట్‌పై ఆధారపడుతూ వస్తున్నందున, ఆ 'సెంటిమెంటు'కు కాలం చెల్లింది. దాన్ని మళ్ళీ ఇస్త్రీ చేసి జనంలో వదిలినా ప్రయోజనం శూన్యమనే విశ్లేషణలున్నవి.

ఇక తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత దూకుడు మామూలు గా లేదు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలకు ఆమె ప్రణాళికలు రచించారు. జిల్లాల్లో పర్యటనల సందర్భంగా మేధావులు, కవులు, కళాకారులు, రచయితలు, తెలంగాణవాదులు, విద్యావంతులతో విస్తృతంగా మేధోమథనం చేయబోతున్నారు. జాగృతి రాష్ట్ర కమిటీని, అనుబంధ సంఘాలను అక్టోబర్ 2 న ప్రకటించి సంచలనం సృష్టించారు. విద్యార్థి విభాగం మొదలుకొని అన్ని స్థాయిల్లో తెలంగాణ జాగృతిని బలోపేతం చేయాలని కార్యాచరణ మొదలుపెట్టారు.

మరో వైపు పార్టీ కమిటీలను డిసెంబర్‌లోగా ప్రకటించనున్నట్టు గత ఏప్రిల్‌లో బిఆర్‌ఎస్ అధ్యక్షుడు కెసిఆర్ ఇచ్చిన హామీ నెరవేరే పరిస్థితులు కానరావడం లేదు. అయినప్పటికీ 'గల్లీ నుంచి ఢిల్లీ' వరకు బిఆర్‌ఎస్ గాలి వీస్తోందని ఇటీవల అచ్చంపేట సభలో కెటిఆర్ చెప్పారు.'కెసిఆర్ ఎవరికీ బొట్టు పెట్టి పంపితే ఆ వ్యక్తే అభ్యర్థి' అని కూడా ఆయన అన్నారు.

కెసిఆర్ బొమ్మ చూసి జనం ఓట్లు వేసే రోజులు పోయాయని కెటిఆర్ కు ఎవరు చెప్పాలి? ఆయన ఎవర్ని అభ్యర్థిగా నిలబడితే వాళ్ళను ప్రజలు ఓట్లు వేసి ఎందుకు గెలిపించాలి? బిఆర్‌ఎస్ సిద్ధాంత రాహిత్యంతో కొట్టుమిట్టాడుతున్నది. తెలంగాణకు చెందిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఉప రాష్ట్రపతిగా పోటీచేస్తే ఆ ఎన్నికలకు గైరుహాజరయి బిఆర్‌ఎస్ పరువు పోగొట్టుకున్నది. కవిత సంధించిన 'సామాజిక తెలంగాణ' నినాదాని కి పార్టీ నుంచి కనీస స్పందన లేదు. 'సామాజిక తెలంగాణ' తమ సిలబస్‌లో లేనట్టుగానే బిఆర్‌ఎస్ ప్రవర్తిస్తున్నది.

## జంతు సంక్షేమమే మానవాళి మనుగడకు మూలం

పాతరాతి యుగం నుంచి నేటి వరకు కూడా ప్రపంచ మానవాళి ఆహారం, ఔషధాలు, గృహనిర్మాణం, ఇంధనం, వస్త్రాల కోసం వనాలపై లేదా అటవీ వృక్ష జంతుజాలాలపై ఆధారపడి ఉంటున్నాడు. మానవ తప్పిదాలతో జంతువుల సంఖ్య తగ్గడం, జీవ వైవిధ్యానికి విఘాతం కలగడం జరుగుతున్నది. అన్ని రకాల వృక్ష జంతు జాతులతో మనిషి కలిసి స్నేహంగా జీవితాలను గడపని యెడల రాబోయే తరాలు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

మన పిల్లలకు అపార సంపదలను సంపాదించిపెట్టినప్పటికీ తాగడానికి చుక్క శుద్ధ నీరు, పోల్చడానికి పరిశుద్ధ గాలి లేనపుడు మనిషి వద్ద ఎన్ని ఉన్నా నిరర్థకమే అవుతాయని తెలుసుకోవాలి. పర్యావరణ వ్యవస్థను కాపాడడం, జీవ వైవిధ్యాలను సంరక్షించడం, సహజ ప్రక్రియలను నియంత్రించడం, మానవ జాతికి కనీస అవసరాలు తీర్చడం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరడానికి వన్యప్రాణులు అమూల్య సేవలను అందిస్తున్నాయి. జంతువుల పరిరక్షణ అవసరాలను ప్రజల్లో ఏకరువు పెట్టడానికి, హెచ్చరికలు చేయడానికి సెయింట్ ఫ్రాన్సిస్ ఆఫ్ అస్సిసీ ఫీస్ట్ డే రోజు ప్రతి ఏట 04 అక్టోబర్ ప్రపంచ జంతు సంక్షేమ దినోత్సవం లేదా వరల్డ్ యానిమల్ వెల్ఫేర్ డే నిర్వహిస్తున్నది. నేటి జీవజాతుల్లో దాదాపు ఒక్క మిలియన్ వరకు అంతరించే అంచన ఉన్నాయని భయంకర వాస్తవమే నిజమైతే మానవ శాంతియుత జీవనం బుగ్గిపాలు కావడం తప్పనిసరి.

జీవవైవిధ్య పరిరక్షణకు లేదా పునర్నిర్మాణానికి ప్రతి ఏట 143 బిలియన్ల డాలర్ల నిధులను ప్రపంచ దేశాలు అందిస్తున్నాయని, ఈ సత్కార్య నిర్వహణకు 824 బిలియన్ డాలర్లు అవసరం అవుతాయని, కనీసం ఏడాదికి 500 బిలియ న్ డాలర్లు అయినా ప్రపంచ దేశాలు వెచ్చించాలని ఐరాస ప్రధాన కార్యదర్శి పేర్కొనడం విశేషం.

ప్రపంచ జంతు సంక్షేమ దినం వేదికగా ప్రజలకు అవగాహన కల్పించడం, వన్యప్రాణులను కాపాడే సంస్థలు లేదా వ్యక్తులను గుర్తించడం, ఆర్థిక నిధుల సేకరణ, ప్రభుత్వాల చొరవ లాంటివి, వన్యప్రాణుల పరిరక్షణ ఆవశ్యకతను వివరించే కార్యశాలలు, సెమినార్లు, ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ అవగాహనలు, నిధుల సేకరణ కార్యక్రమాలు, ప్రపంచ దేశా ల సమన్వయ సహకారాలు లాంటివి నిర్వహించాలి

**(04 అక్టోబర్ ప్రపంచ జంతు సంక్షేమ దినోత్సవం సందర్భంగా)**

## సత్ఫలితాలను అందిస్తున్న అంతరిక్ష పరిశోధనలు

ప్రపంచవ్యాప్తంగా 04 నుంచి 10 అక్టోబర్ వరకు ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు లేదా వరల్డ్ స్పేస్ వీక్ వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటున్న శుభ సందర్భంగా ప్రపంచ మానవాళి, ముఖ్యంగా విద్యాలయాల్లో చదువుకుంటున్న విద్యార్థినీవిద్యార్థులు, యువతరం రేపటి అంతరిక్ష ఘన చరిత్రకు నేడు గట్టి పునాదులు వేయడానికి యువత పూనుకోవాలి. 04 అక్టోబర్ 1957 రోజున మానవ నిర్మిత తొలి ఉపగ్రహం 'స్పుత్నిక్1' అంతరిక్ష కక్షలోకి ప్రవేశపెట్ట బడింది. అదే విధంగా 10 అక్టోబర్ 1967 రోజున ఐరాస చొరవతో అంతరిక్ష పరిశోధనలతో శాంతి స్థాపనకు మాత్రమే కృషి చేయాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ రెండు చారిత్రాత్మ క అంతరిక్ష ఘటనలకు గుర్తుగా 04 నుంచి 10 అక్టోబర్ వరకు ఈ వారోత్సవాలు పాటించడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల్లో భాగంగా భారతదేశవ్యాప్తంగా డాక్టర్ సచిన్ బాంబా నేతృత్వంలో విద్యాలయాల్లో యువతకుఅంతరిక్ష శాస్త్రం పట్ల అవగాహన కలిపిస్తూ భవిష్యత్తులో వారు అంతరి క్ష రంగాన్ని కెరీర్‌గా తీసుకునే విధంగా ప్రేరణ కల్పించడానికి కృషి జరుగుతున్నది.

ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల వేదికగా మన ఇస్రో సాధించిన ఘనకార్యాలను నేటి యువతకు వివరించడం, భారత అంతరిక్ష టెక్నాలజీలో వస్తున్న పెను ఆధునిక మార్పులను ఎక్కువగా పెట్టడం, నేటి యువతరాన్ని అంతరిక్ష రంగం వైపుకు ఆకర్షించడం, అంతరిక్ష రంగంలో వస్తున్న టెక్నాలజీ మార్పులను ఆసక్తికరంగా ప్రయోగ పూర్వకంగా వివరించడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడం ఉచితంగా ఉంటుంది. భారతీయ యువతను 'స్టెమ్' కోర్సుల వైపు ఆకర్షించడానికి స్పేస్ ఆన్ వీల్స్, స్పేస్ ట్యూటర్స్‌లను వినియోగించడం, అంతరిక్ష ఆవిష్కరణ గూర్చి విడమర్చి తెలుపడం, జాతీయ అభివృద్ధితో పాటు సమైక్యతను సాధించడం, విద్యాలయాల్లో అంతరిక్ష అంశాల్లో పలు పోటీలను నిర్వహించడం లాంటివి నిర్వహించాలి. 2025 ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల ఇతివృత్తంగా అంతరిక్షంలో ఆవాసం లేదా లివింగ్ ఇన్ స్పేస్ అనబడే అంశాన్ని తీసుకొని వివరించడం కొనసాగుతున్నది. సాంప్రదా య ఖగోళ శాస్త్రంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానం చేస్తూ ముందుకు సాగడం ముఖ్యమని కూడా అవగాహన కల్పించడం జరుగుతోంది. అంతరిక్ష శాస్త్రం పట్ల యువత దృష్టిని ఆకర్షిస్తూ, వారిని అంతరిక్ష కోర్సుల వైపు మరల్చడం అనే ప్రధాన ఉద్దేశంతో పలు కార్యక్రమాలను పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించడం నేటి అవసరంగా భావించాలి. ఇస్రో శాస్త్రవేత్తలతో ముఖాముఖి, ప్లానిటోరియం సందర్శనం, శాస్త్రజ్ఞులతో ప్రసంగాలు, అంతరిక్ష అంశాల్లో పోటీలు, శుభాంశ్ శుక్లా లాంటి వ్యోమగాములతో ప్రసంగాలు లాంటివని ఏర్పాటు చేయడం వల్ల మంచి ఆశించిన ఫలితాలు సిద్ధిస్తాయని నమ్మాలి. కమ్యూనికేషన్స్, వాతావరణ మార్పులు, విపత్తుల ముందస్తు అంచనాలు, టెలివిజన్ ప్రసారాలు, వ్యవసాయరంగ ప్రయోజనాలు, విపత్తు నివారణ చర్యలకు ఉపక్రమించడం, దేశ ఆర్థికాభివృద్ధి, జీవన ప్రమాణాలు పెరగడం, స్మార్ట్‌ఫోన్/ఆన్‌లైన్ లాంటి అనువర్తనాలను కలిగిస్తున్న ఇస్రో సేవల కు కృతజ్ఞతలు తెలియజేద్దాం, అంతరిక్ష శాస్త్రవేత్తలకు సలాం కొడదాం.

## వెలిగించిన ఒక దీపశిఖ, చైతన్యదీప్తికి ఆలంబన...ఎంఎస్ ఆచార్య

సామాన్య రచయితలకు పెద్దదిక్కు, జర్నలిస్టులను తయారు చేసిన కళాశాల జనధర్మ వారపత్రిక. 1958 నుంచి 1994 దాకా ఎంఎస్ ఆచార్య జీవించారు. 'ఎంతో ఉత్కృష్ట లక్ష్యంతో అలనాడు మీరు సాహసంతో వేసిన ముందడుగు, చూపిన వెలుగుబాటలో ఈవేళ ఎందరో ఉన్నారు. ఒక అశోక్, ఒక శ్రీధర్, మరెందరో? గ్రామీణ విద్యుత్ వినియోగదారుల అవస్థలు, విద్యారంగకువ్యవస్థ, నడ్డి విరిగిన రైతన్నల కడగండ్ల గాథలు, స్వాతంత్ర్య సమరయోధుల స్వీయగాథలు, సమస్యల భావచిత్రాలు ఒకటేమిటి సకల కళా సమాహారంలా నడుస్తున్న చరిత్రకు అద్దం పట్టింది జనధర్మ అనీ ఎంఎస్ ఆచార్య షష్టిపూర్తి సందర్భంలో 1988లో ప్రచురించిన ఒక అభినందన సంచికలో ప్రముఖ కీర్తిశేషులు పెండ్యాల చిన రాఘవరావు రచించిన ఆచార్య జీవనగాథ ఇది, 'ముప్పయ్యేండ్లనాడు దిక్కు కోసం కొట్టుమిట్టాడుతున్న సామాన్యులు, సాహిత్యోపజీవులకు మీ 'జనధర్మ' నిజానికి పెద్ద దిక్కే అయ్యి నిలిచింది. పెద్ద పత్రికలు చేయలేని పనిని చిన్నపత్రికలు చేసి చూపించ గలవు. అన్న సత్యాన్ని రుజువు చేసిన ఘటికులు మీరు. తెలుగునాట ఓ కొత్త పత్రిక పుట్టడమే ఓ వింత. బట్టకట్టి పదికాలాల పాటు బతకటం మరింత వింత. 'వరంగల్ వాణి' దినపత్రికగా ఎదిగిపోవడం నేపథ్యంలో కష్టాల గడగండ్లను, చిరునవ్వుతో స్వీకరించే మీ స్థితప్రజ్ఞత అమోఘం. 'వననూలి' వంటి నిరంతర రచనా వ్యాసంగ దీర్ఘ నిమగ్నత. చెప్పకనే చెప్పే అక్షర సత్యాలు! పట్టు వదలని విక్రమార్కులు మీరు! అనవరత జాగరూ కతే ప్రజాస్వామ్యం సాఫల్యానికి రక్ష. మనుగడకూ. అభిప్రాయ ప్రకటనా స్వేచ్ఛయే శ్రీరామ రక్ష!1988 లో అద్భుతమైన సన్మానాన్ని పొంది జనం నాల్కలపై నిలిచి అభిమానం చూరగొని. చంద్రునికో నూలుపోగులా మనసులో ఒక పొంగు ప్రేమాభిమానాలు పెల్లుబికిన ఆనందవేళ ఆచార్యా స్వీకరించండీ అని అభినందన సంచికను రూపొందించారు. పేరున్న పెద్ద పత్రికలు మా ఊరి ని చిన్నచూపు చూసినప్పుడు, స్థానిక వార్తలకు స్థానం కరువైనప్పుడు, మీరు వెలిగించిన ఒక దీపశిఖ మారుమూల గ్రామాల్లోని ఈనాటి చైతన్యదీప్తికి ఆలంబనమైంది'. ఇవి ప్రముఖ కీర్తిశేషులు పెండ్యాల చిన రాఘవరావు అన్నారు. అందుకే ఆచార్యా! మీకీ అభినందనలు! శత సహస్ర మాసపూర్ణ జీవితం, దైన్యమెరుగని శేషజీవితం, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని కాంక్షిస్తూ, ఆకాంక్షిస్తూ మరోసారి అభినందిస్తూ అని ఆయన అన్నారు. అంతటి ఉన్నతులందరూ వరంగల్లు తెలిసిన వారు ఆప్యాయంగా పిలుచుకున్నవారు.



### 'పేపర్ అయ్యగారు'

ఎంఎస్ ఆచార్య అంటే జనధర్మ ఆచార్య అని పాఠకులకు తెలుసు.'పేపర్ అయ్యగారు','జనధర్మ అయ్యగారు' పెద్ద అయ్యగారు అంటే ప్రింటింగ్ ప్రెస్ లో కార్మికులందరికీ తెలుసు. జనధర్మ తో నిర్వహణ ఆ తరువాత వరంగల్ వాణి పత్రికలు రూపొంచిన తరువాత ఆయన 'జనవాణి' గా అర్థమవుతుంది. పరిపాలకులకు ఏలికలకు ఎం ఎస్ ఆచార్య ఒక హెచ్చరికగా. జనధర్మ జర్నలిస్ట్. 'ఆచార్యో భవ'... అని పెద్దలు నమస్కరించే వ్యక్తి. వరంగల్ వాణి 'జనవాణి'గా ఏలికలకు హెచ్చ రికగా నిలిచినాయి నేడు' అని రాఘవరావు వివ రించారు. రాఘవరావు వరంగల్లులో జనధర్మకు తన దేశ స్వాతంత్ర్య పోరాట గాథను సీరియల్గా అద్భుతంగా రచించారు.

ఆరోజుల్లో రాఘవరావు సీరియల్ చదవడానికి ఎందరో ఎదురు చూసే వారు. నేను ప్రెస్లో కంపోజ్ చేస్తున్న రోజుల్లో రాఘవరావు తన రచన భాగాలను స్వయంగా వచ్చిd నాన్నతో గంటలకొద్దీ మాట్లాడుతూ ఉంటే నేనే కంపోజ్ ఆపేసి, మా చుట్టూ ఉన్న వర్కర్లు కూడా ఒక్క అక్షరం కూడా వదలకుండా వినడం నాకు తెలుసు.

సూర్యాపేటలో పుట్టిన ఎంఎస్ ఆచార్య వరంగల్లు నెల్లికుదురులో పెరిగారు. 'అదృష్టవశాత్తు మీ బిడ్డలు సైతం వన్నె తెస్తున్నవారైనాడు పత్రికా ప్రపంచానికి. అది చాలు మీ జన్మసార్థకతకు, ధన్యతకు! ఈ ముప్ప య్యేండ్ల మన స్నేహబంధాన్ని ఎట్లా మరచిపోగ లను నేను! విశిష్టాచార సంప్రదాయాల కుదురు మీ నెల్లికుదురు! మీ మాడభూషణం వారి కుదురు విద్వత్తుకు కుదురు! ఎదుటివారికి బెదురు! పండితులైన మా మాతగారి సరసన మీ తాతగారొకరు. ద్రావిడ ప్రబంధాల గోష్ఠి కాలక్షేపం చేస్తూ ఉండేవా రని గుర్తు చేస్తున్నాను' అంటూ రాఘవరావుగారు పేర్కొన్నారు. తన అభినందన రచనలో రాఘవ రావు ఈ విధంగా ముగించారు. 'మిత్రమా! మన మైత్రీబంధం జన్మాంతరాలదని, ఈ ప్రాంతం ప్రతి సామాజిక జీవనవృత్తంలో మీ ప్రమేయం లేని ఏ కార్యక్రమమూ, ఏసత్కార్యమూ లేదేమో, మాలోని ప్రతిభావ్యుత్పత్తుల మూలంగా ఇక్కడ ఏ ఒక్కరికీ ఏమాత్రం మేలు జరిగినా అందుకు పరోక్షంగా కారణభూతులు మీరే. అందుకే ఆచార్యా! మీకీ అభినందనలు! శత సహస్ర మాసపూర్ణ జీవితం, దైన్యమెరుగని శేషజీవితం, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని కాంక్షిస్తూ, ఆకాంక్షిస్తూ మరోసారి అభినందిస్తూ అని పెండ్యాల చిన రాఘవరావు అన్నారు. ఒక తెలంగాణ వీరుడు,స్వాతంత్ర్య సమర యోధు డు, జర్నలిస్టు, వరంగల్ వాణి దినపత్రిక, జనధర్మ వారపత్రికల ఎడిటర్70 సంవత్సరాల వయసులో గుండెపోటుతో 12 జులై 1994న కాలధర్మం చెందారు.

మాడభూషి శ్రీధర్
**మాజీ సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషనర్,**
**మహీంద్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆఫ్ లా**

## వనం విడిచి జనంలోకి రండి

మావోయిసులకు పెద్దపల్లి ఎసిపి కృష్ణ పిలుపు

ప్రజాపక్షం/పెద్దపల్లి : మావోయిస్టులు వనం విడిచి జనంలోకి రావాలని, ఉద్యమంలో ఉండి సాధించేది ఏమీ లేదని జనజీవన స్రవంతిలో కలిసి పోవాలని ఎసిపి గజ్జి కృష్ణ అన్నారు. గురువారం మావోయిస్టు నేత కంకణాల రాజిరెడ్డి గ్రామమైన కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేటలో రాజిరెడ్డి తల్లి వీరమ్మను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎసిపి గజ్జి కృష్ణ మాట్లాడుతూ ఉన్న ఊరును కన్నతల్లి తండ్రులను విడిచి అడవిలో ఉండి సాధించేదేమీ లేదన్నారు. రాజిరెడ్డి లొంగిపోయి వృద్ధాప్యంలో ఉన్న తల్లి వీరమ్మ యోగక్షేమాలు చూడాలన్నారు. లొంగిపోతే ప్రభుత్వం నుండి వచ్చే రివార్డుతో పాటు ఉపాధి కల్పిస్తామన్నారు. అనంతరం వీరమ్మకు దసరా పండుగ సందర్భంగా బట్టలు, పండ్లు బియ్యం అందించారు. ఎసీపీ వెంట సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి ,ఎస్సై వెంకటేష్, తదితరులు ఉన్నారు.



## నేటినుంచి అమ్రాబాద్ రిజర్వుటైగర్ సఫారి సేవలు

ప్రజాపక్షం/అచ్చంపేట : నల్లమల అందాలను యాత్రికులకు, ప్రకృతి ప్రేమికులు తిలకించే విధంగా నేటినుంచి సఫారి టూర్‌ను ప్రారంభిస్తున్నారు. జూలై నుంచి సెప్టెంబర్ వరకు సఫారిసేవలు నిలిపివేశారు. పెద్దపులులు, ఇతర వన్యప్రాణుల సంతానోత్పత్తి సమయం కాబట్టి ఈ సఫారీ సేవలు నిలిపివేశారు. అనంతరం అక్టోబర్ 2నుంచి తిరిగి ప్రారంభించారు.



నల్లమల అడవిప్రాంతంలోని టైగర్ రిజర్వు ప్రాంతమైన మన్ననూరు అడవులను వాటి అందాలను చూసేందుకు శనివారం నుంచి వీక్షకులు రావొచ్చని తెలిపారు.

## నూతన గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



ప్రజాపక్షం/ఉట్కూర్: మదాసి మాదారి కుర్వ నూతన గ్రామ సంఘం అధ్యక్షులు కాట్రపల్లి హనుమంతు ఉపాధ్యక్షులుగా అధ్యక్షులుగా చంద్రమోళ్ళ సాలె కిష్టప్ప ఉందే కోడ్ నర్సింహులు ప్రధాన కార్యదర్శిగా ఎం ఎస్ సిద్దు కార్యదర్శిగా కోనపోళ్ళ నరసింహ కోశాధికారిగా భూలోరో బాల కిష్టప్ప ప్రచార కమిటీ కార్యదర్శిగా కోనపోళ్ళ శివకుమార్ ను శుక్రవారం పెద్దపొర్ల గ్రామం కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని లింగప్ప అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చిత్తనూర్ ఆశప్ప నారాయణపేట తాలుకా అధ్యక్షులు సింగారం హనుమంతు మక్తల్ తాలూకా అధ్యక్షులు ఒబ్లాపూర్ అంజప్ప మక్తల్ మండల అధ్యక్షులు లింగప్ప మక్తల్ మండలం అధ్యక్షులు నర్సింలు సంఘం నాయకులు ఉట్కూర్ శీను ఉట్కూర్ ఆశప్ప పులి మామిడి గజలప్ప కొల్కూర్ లింగప్ప తుపాటు మాదాసి మదారి కురవ కులస్తులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి రోజున జోరుగా కల్తీ కల్లు విక్రయాలు



పట్టించుకోని ఆబ్కారీ శాఖ అధికారులు

ప్రజాపక్షం/ధన్వాడ : మండల కేంద్రంలో గాంధీ జయంతి తదితర సెలవు రోజుల్లో ముందు రోజు నుంచి ఆబ్కారీ శాఖ సంబంధించిన వారికి సమాచారం తెలుపుతుంది. కానీ గాంధీ జయంతి సెలవు దినంలో కూడా మండల కేంద్రంలో కల్లు అమ్మకాలు జోరుగా జరిగాయి. ఆబ్కారీ శాఖకు మామూళ్లు ఇవ్వడంతో వారి ప్రోత్సాహంతో శుక్రవారం తెరుచుకొని ఉందని విమర్శలు వెలువెత్తుతున్నవి. కల్తీకల్లు పచ్చని సంసారంలో చిచ్చు పెడుతుంది. ప్రతి గ్రామాలలో పొద్దంతా పనిచేసి సంపాదించిన సొమ్మును కల్లు తాగుతూ కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. గ్రామాలలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహించడంలో కుటుంబాలు పెడదారి పడుతున్నవి. ఇప్పటికైనా ఆబ్కారీ శాఖ గ్రామాలలో అనుమతులు లేని కల్లు కంపౌండ్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బోనస్‌పై స్పందించిన మంత్రి



ప్రజాపక్షం/కృష్ణ : యాసంగిలో పండించిన వరి ధాన్యం కొనుగోలు బోనస్‌పై టైరోడ్డు అఖిలపక్షాల ఆధ్వర్యంలో జరిగింది. ఈ విషయాన్ని మండల అధ్యక్షులు రాజప్ప గౌడ్ క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఈ విషయంపై మంత్రి స్పందించి వారి యొక్క పిలుపు మేరకు శుక్రవారం మంత్రిని కలవడం జరిగిందన్నారు రాజప్ప గౌడ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి రైతులందరిని సాధారణంగా ఆహ్వానించి వరి బోనస్ అనేది స్టేట్ పాలసీ అవ్వడం వల్ల ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి క్యాబినెట్లో చర్చించి తదుపరి నిర్ణయానికి అనుగుణంగా ఎలాగైనా రైతుల ఖాతాలో డబ్బులు వేసే విధంగా ప్రయత్నం చేస్తానని మంత్రి రైతులందరికి మాత ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే మొన్న కురిసిన అకాల వర్షాల, కృష్ణ , భీమా నదుల వరదల కారణంగా నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన మంత్రి ప్రభుత్వం తీసుకెళ్లి తగిన పరిష్కారం చేసే విధంగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజప్ప గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్, మండల కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలి



ప్రజాపక్షం/వెల్దండ : క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని కొట్రసేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పొనుగోటిరవీందర్‌రావు అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని కొట్రగ్రామంలో కేపిఎల్ సీజన్ 6 నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో వ్యవహరించి గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని సూచించారు. ఈ క్రీడల్లో మొదటిబహుమతి గెలుపొందిన గెలిక్టిక్‌పోర్స్ జట్టుకు కొట్ర సీనియర్ క్రీడాకారులు కొప్పు నిరంజన్, ముంగల్చెట్టివెంకట్, పోనుగోటి గోవర్ధన్‌రావు, రామోజుప్రమోద్‌ల చేతులమీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు, రవీందర్, శ్యాంపూరి అల్లాజి, శ్రీనివాసులు, పర్వతాలు, జగన్, శ్రీకాంత్, రాము, విష్ణువర్ధన్, చంటి, ఆర్గనైజర్లు అశోక్ పాల్గొన్నారు.

## ఘనంగా దసరా ఉత్సవాలు

ప్రజాపక్షం/అచ్చంపేట : అచ్చంపేట నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో దసరా ఉత్సవాలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. సుదూరప్రాంతాలనుంచి దసరా సందర్భంగా ప్రజలంతా తమ వాహనాలతో రావడంతో రోడ్లన్నికిక్కిరిసిపోయాయి.

# ఎల్లవేళలా దుర్గమ్మ ఆశీస్సులు

ప్రజాపక్షం/వీపనగండ్ల : నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , కల్వరాల గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన నవరాత్రి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి, శ్రీ దుర్గామాతను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి జూపల్లి, అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి. శాంతి, సౌభాగ్యం సుఖసంతోషాలతో గ్రామ ప్రజలు జీవించాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. తర్వాత దుర్గామాత కమిటీ సభ్యులు మంత్రి జూపల్లిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నర్సింహ, గ్రామ కాంగ్రె పార్టీ సీనియర్ నాయకులు, దుర్గామాత కమిటీ సభ్యులు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొని మంత్రికి స్వాగతం పలికారు. పండుగ సందర్భంగా గ్రామమంతా వేడుకల వాతావరణంగా మారింది.



# ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు మృతి

ఇద్దరికి గాయాలు



ప్రజాపక్షం/జడ్చర్ల : జడ్చర్ల పట్టణంలో గల నేతాజీ చౌరస్తా వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. దసరా పండుగ రోజున గురువారం రాత్రి పది గంటలకు రవి యాదవ్ అనే వ్యక్తి తన బంధువులకు జమ్మి పెట్టేందుకు వెళుతుండగా చర్లపల్లి నుంచి మద్యం సేవించి అతివేగంగా బైక్‌పై వచ్చిన ముగ్గురు యువకులు ఢీకొట్టడంతో రవియాదవ్ అక్కడికక్కడే మృతి చెందినట్టు వారు పేర్కొన్నారు. అదేవిధంగా చర్లపల్లి నుంచి వస్తున్న ముగ్గురు యువకుల్లో శివ యాదవ్, సన్నీ యాదవ్‌కు గాయాలయ్యాయి. మరో యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. వీరి మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా గతంలో అనేక పర్యాయాలు చర్లపల్లి నుంచి అతిగా మద్యం సేవించి వచ్చే యువకులు వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగినట్టు పట్టణంలో చర్చించుకుంటున్నారు. ఇటీవల స్వామి దేవాలయం తదితర ప్రాంతాలలో అతిగా మద్యం సేవించిన యువకులు కారు, ద్విచక్ర వాహ నాలపై అతివేగంగా వచ్చి ఇతరులను ఢీకొట్టడంతో అనేక మంది మృత్యు వాతపడ్డారు. ఇకనైనా పోలీసులు స్పందించి చర్లపల్లి గ్రామంలో యువకులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.



# కేతేపల్లిలో ఉమ్మడి పాలమూరు జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నీ

ప్రజాపక్షం/పాన్‌గల్ : మండల పరిధిలోని కేతేపల్లి గ్రామంలో ఉమ్మడి పాలమూరు జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను కేతేపల్లి గ్రామ నివాసులు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సిఐ) కేతూరి నర్సింహ, హైకోర్టు అడ్వకేట్ రవికుమార్‌లు ప్రారంభించారు. శుక్రవారం కేతేపల్లి ఉన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన యువకులు నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ప్రతి ఒక్కరు ఒక లక్ష్యం ఎంచుకుంటే లక్ష్యం చేరేందుకు పట్టుదలతో వృత్తి చేసి రంగంలో రాణించి గ్రామానికి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. పోటీలో గెలుపొందిన విజేతలకు గ్రామానికి చెందిన యువకులు అన్వేష్, రామకృష్ణలు మొదటి బహుమతిగా రూ. 20వేలు ద్వితీయ బహుమతిగా మీనిగా శంకర్ రూ. 10వేలు అందజేయడం జరుగుతుందన్నారు. క్రీడా పోటీల్లో మొత్తం 14 జట్లు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. క్రీడలకు ఆర్థిక సాయం చేసిన గ్రామ నాయకులకు నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులు నాయుడు, బీజేపీ నియోజకవర్గ కో కన్వీనర్ సంగణమోని అన్వేష్, సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు, గోపీ గౌడ్ సత్యనారాయణ, నిర్వాహకులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు క్రీడాకారులు పాల్గొన్నారు.



# బిజ్వార్‌లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవం



ప్రజాపక్షం/ఉట్కూర్ : ఉట్కూర్ మండలంలోని బిజ్వార్‌లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్దోత్సవం ఘనంగా ముఖ్య వక్త నర్సింగప్ప మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 1925 లో స్థాపించడం జరిగిందని తెలిపారు. ఆనాడు హెడ్గెవార్ దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నాటిన విత్తనం నేడు మహా వృక్షంగా మారి దేశంలో నిస్వార్థంగా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. దేశం కోసం, ధర్మం కోసం లక్షలాది మంది స్వయం సేవకులు , వివిధ క్షేత్రాలలో అనేక కార్యక్రమాలు చేస్తున్నారని కులాల, వర్గాల, రకరకాల ప్రజలను ఐక్యమత్యం చేసి హిందూ సంఘటన కోసం సంఘం పని చేస్తుందని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ఉన్నతి కోసం కృషి చేస్తుందని తెలిపారు. యుద్ధాలు, సునామీలు, వరదలు, తుఫానులు, భయంకరమైన రోగాలు, విపత్తులు సంభవించినప్పుడు ప్రాణాలు లెక్కచేయకుండా ముందుండి సేవలు చేసేది సంఘ్ స్వయం సేవకులు మాత్రమే అని అన్నారు. ప్రతి కుటుంబం నుండి ఒక స్వయం సేవకుని ఆర్‌యస్ యస్ లో పని చేయుటకు పంపిస్తే విశ్వకళ్యాణం భారత్ ద్వారానే సాధ్యం అవుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ ను వాడడం తగ్గించాలని, చెట్లు నాటి కాలుష్యాన్ని అరికట్టాలని అనేక కార్యక్రమాలు సంఘం చేస్తుందని అన్నారు. అదేవిధంగా శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన శమీ పూజలో స్వయం సేవలలో పాల్గొన్నారు. శమీ వృక్షానికి పూజారి నరసింహ చారి పూజలు చేశారు. దేవాలయ అధ్యక్షులు దొరోల్ల కృష్ణయ్య ఆయుధ పూజ చేసిన ఆయుధంతో జమ్మి కొట్టారు. అందరూ జమ్మి తీసుకొని మొదట ఆంజనేయ స్వామికి జమ్మి పెట్టారు. ఆ తర్వాత పూజారి దగ్గర జమ్మి తీసుకొని ఒకరికి ఒకరు జమ్మి పెట్టుకొని దసరా శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఆయా కార్యక్రమంలో భూపాల్ రెడ్డి, హెచ్. నర్సింహా, శివ కుమార్, సుధాకర్ రెడ్డి, అశోక్, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, రాజప్ప, సూర్యకాంత్, మహేష్ గౌడ్, రాజమూరి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడే నాయకత్వాన్ని గెలిపించుకుందాం

ప్రజాపక్షం/వీపనగండ్ల : తెలంగాణలో యూరియా కొరత వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇది కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య పాలనను సూచిస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.జబ్బార్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతాంగానికి అన్యాయం చేసే కేంద్రం ప్రజా వ్యతిరేక విధానాలపై కఠినంగా వ్యతిరేకించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థులను ఓడించాలనే జబ్బార్ పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై పోరాడే నాయకత్వాన్ని ముందుకు తేవడానికి సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు స్థాయిలలో పార్టీ బలమైన నేపథ్యం కలిగిన గ్రామాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం అధ్యయనం చేసి ఉద్యమాలు నిర్వహించే సిపిఎం నాయకులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం. కృష్ణయ్య, మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. కృష్ణయ్య, రవిప్రసాద్, మండల నాయకులు ఖాజా హుస్సేన్, నిరంజన్, వి.కృష్ణయ్య, బాలగౌడ్, నాగరాజ్, ఆశన్న, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎల్‌ఓసి అందజేసిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/పెబ్బేరు : పెబ్బేరు మండల పరిధిలోని రాంపురం గ్రామానికి చెందిన కుమారి బుడగజంగం దీపిక తీవ్ర అనారోగ్యానికి గురైన సందర్భంగా వారి ఆర్థిక స్థితిగతులను మండల కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణరెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా, చిన్నారికి మెరుగైన చికిత్స కోసం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఎల్‌ఓసి 1,50,000 మంజూరు చేయించి, శుక్రవారం వనపర్తి నివాసంలో చిన్నారి కుటుంబ సభ్యులకు అందజేశారు. తమ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఎల్‌ఓసి మంజూరు చేసిన ఎమ్మెల్యేకి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు సత్యానారాయణ రెడ్డి, రాంమోహన్ రెడ్డి, భగవంతు నాయుడు, బాలరాజుయాదవ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రేమొద్దుల ప్రాథమిక పాఠశాలకు రూ.50వేల విరాళం




ప్రజాపక్షం/పాన్‌గల్ : మండల పరిధిలోని రేమద్దుల ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త, వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు పిట్ల కతాల్ శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయ బృందానికి రూ. 50వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ బృందం ఒక కోరిక మేరకు పాఠశాలలో విద్యార్థులకు అవగాహన జ్ఞానం పెంపొందించేందుకు పాఠశాలకు స్వాతంత్ర్య సమరయోధులు భారత దేశ చిత్రపటం ప్రపంచ దేశ చిత్రపటాల పెయింటింగ్ వేసేందుకు తమవంతు సహకారంగా రూ. 50వేల విరాళం అందజేసినట్లు తెలిపారు. గతంలో కూడా విద్యాభివృద్ధి కోసం పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు సౌండ్ సిస్టం అందజేయడం జరిగింది. వారు భవిష్యత్తులో కూడా తనవంతు సహకారం ఎప్పుడూ అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం విద్యార్థులు దాతకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నివర్గాలు కలుపుకుంటు పోయేదే ఆధార్‌పార్టీ లక్ష్యం

ప్రజాపక్షం/అచ్చంపేట : అన్నివర్గాలను కలుపుకుపోయేందుకే ఆధార్‌పార్టీ ఏర్పాటుచేశామని ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు నేరేడుసత్యం అన్నారు. శుక్రవారం పట్టణంలో ఆధార్‌పార్టీ అధ్యక్షతన జిల్లా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌సి ఎస్‌టి బిసి మైనార్టీలతోపాటు అగ్రవర్ణ పేదలను కూడా అభివృద్ధి కాంక్షిస్తుందని అన్నారు. కార్యక్రమానికి స్థానిక వైద్యుడు డాక్టర్ ఎంఎంగౌడ్ మాట్లాడుతూ సామాజికన్యాయం చేసేందుకే ఈపార్టీ ఏర్పడిందన్నారు. తెలంగాణలో బిసిలు అన్నిరకాలుగా నష్టపోతున్నారని , ఏవర్గానికి న్యాయం జరగడంలేదన్నారు. ప్రస్తుతం తమపార్టీ వచ్చే స్థానికసంస్థల ఎన్నికలబరిలో పాల్గొంటున్నారని తెలిపారు. తమపార్టీ గుర్తు చపాతిరోలర్ గుర్తు అని తెలిపారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బాలు, నాయకులు మల్లిఖార్జున పాల్గొన్నారు.

## 101 రకాల శాఖాహార పిండి వంటలతో కొత్త అల్లుడికి విందు



ప్రజాపక్షం/కొత్తకోట : కొత్తకోట పట్టణానికి చెందిన మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ కుటుంబ సభ్యులు అయిన గుంత సహన సురేష్ దంపతుల కూతురు సింధును గత నెలలో వరంగల్ పట్టణానికి చెందిన లిఖిత్‌కు ఇచ్చిన వివాహం జరిపించారు. పెళ్లైన తర్వాత మొదటి పండుగ విజయ దశమికి అల్లుడు ఇంటికి రాగా పసందైన వంటలతో కొత్త అల్లుడికి విందు భోజనం ఏర్పాటు చేయాలని మర్యాదలలో గోదావరి జిల్లాల వారికి ధీటుగా ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రాంతానికి చెందిన నూట ఒక్క రకాల పిండి వంటలతో విందు భోజనం ఏర్పాటు చేసి భారీ అరిటాకులో వడ్డించి విందు ఏర్పాటు చేశారు. ముందే తెలివిలో చతురుడు అయిన అల్లుడు దసరాకు సరదాగా మామగారిని ఆటపట్టించాలని అన్ని ఒక్కొక్కటిగా లెక్కించడం మొదలు పెట్టాడు. తీరా చూస్తే 101కి బదులుగా 100 రకాల పిండి వంటలు మాత్రమే ఉండటంతో అల్లుడు మామను ఎలాగైనా సరదాగా మామను మారం చేయాలనే ఉద్దేశంతో ముందుగా చెప్పినట్లుగా నూట ఒక్క రకాలు కావాల్సిందేనని పట్టుబట్టాడు. లేనిపక్షంలో తులం బంగారం ఇవ్వాలని ఆడగటంతో విధిలేని పక్షంలో అడిగింది ముందే కొత్త అల్లుడు అని తులం బంగారం ఇవ్వక మామగారికి తప్పలేదు.

# పార్టీకి పూర్వ వైభవం తీసుకొద్దాం

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ మెజార్టీ స్థానాలు కైవసం చేసుకోవాలి

రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్‌స్వామి పిలుపు

ప్రజాపక్షం/ సిద్దిపేట : స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కృషిచేస్తామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. సిద్దిపేటలో శుక్రవారం కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గం ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్‌తో కలసి ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జి గడ్డం వివేక్‌స్వామితో కలసి ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ సర్పంచ్, ఎంపిటిసి, జెడ్‌పిటిసి స్థానాలను కైవసం చేసుకోవాలన్నారు. సర్పంచ్. జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలను కాంగ్రెస్ నాయకులు కలసికట్టుగా కృషిచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. పదిసంవత్సరాలు కెసిఆర్‌కు అధికారం ఇస్తే తెలంగాణ రాష్ట్ర సంపదను దోచుకుంటున్నారన్నారు. కెసిఆర్ చేసిన అప్పులను తీరుస్తూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కోసం పాటుపడుతున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ ఉనికి కాపాడుకునేందుకు బిఆర్ఎస్ నాయకులు కావాలని ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఎన్నికలు ఉన్నాయని ప్రజల ముందుకు వచ్చి బిఆర్ఎస్ నాయకులు మళ్లీ మోసంచేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ నేతల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. కలిసి కట్టుగా శ్రమించి కాంగ్రెస్ పూర్వ వైభవం తీసుకొద్దామన్నారు. సిద్దిపేట జిల్లా ప్రజలకు,పార్టీ శ్రేణులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో గంప మహేందర్‌రావు, ముద్దం లక్ష్మి, బొమ్మల యాదగిరి, మార్క సతీష్, కౌన్సిలర్ సాకి ఆనంద్, పయ్యావుల ఎల్లం, రియాజొద్దీన్, కలిమోద్దీన్, దేవులపల్లి యాదగిరి, మండల అధ్యక్షుడు తప్పెట శంకర్, బర్మ రాంచంద్రం, కోమిలి భిక్షపతి, రాములు, మీసం మహేందర్, కవిత, రజని, వహాబ్ తదితరులు, నాయకులు పాల్గొన్నారు.



## ఆపదలో ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** ఆపదలో ఆర్థిక సహాయం మనిషికి చాలా ఓదార్పు ఇస్తుందని డిసిసి జిల్లా వైస్ ప్రెసిడెంట్ కళ్లెం రాఘవ రెడ్డి అన్నారు. పోచంపల్లి మండలం జూలూర్ గ్రామంలో ఆయన ఇటీవల మరణించిన కాంగ్రెస్ కార్యకర్త కోటయ్య కుటుంబ సభ్యులను గురువారం కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేసి రూ.10 వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కాసుల అంజయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లా వెంకట్‌రెడ్డికి శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/దేవరకొండ:** సిపిఐ జాతీయ కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన మాజీ ఎంఎల్‌ఏ కామ్రేడ్ పల్లా వెంకట్‌రెడ్డిని గురువారం దేవరకొండ మండలంలోని పడమటిపల్లి గ్రామంలో పల్లా వెంకట్‌రెడ్డి నివాసంలో ప్రజా ప్రతినిధులు, సిపిఐ రాష్ట్ర నాయకులతో కలిసి పూల బోకే అందించి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత బాలునాయక్. అనంతరం నియోజకవర్గంలో జరగబోయే స్థానిక సంస్థలపై పల్లా వెంకట్‌రెడ్డితో బాలునాయక్ చర్చించారు. ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్ పాల్గొన్నారు.



## వ్యాపారాలతో స్వయం సంవృద్ధి

### దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** యువత ఉద్యోగాలతో పాటు వ్యాపారాలతో జీవితంలో స్వయం సంవృద్ధి సాధించాలని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని నల్లగొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీనివాస పెయింట్స్ అండ్ ఎలక్ట్రికల్ షాపును ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎంఎల్‌ఏ మాట్లాడుతూ సొంత వ్యాపారాలు ఏర్పాటు చేసుకొని తమతో పాటు పది మందికి ఉపాధి కల్పించడం ఆదర్శనీయం అని అన్నారు. యాజమాన్యం బొడ్డుపల్లి శ్రీనివాస్, బొడ్డుపల్లి భానులు ఎంఎల్‌ఏ బాలునాయక్‌కు, ప్రజా ప్రతినిధులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, కోట్ల జగదీష్‌పటేల్, సిఏపల్లి మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు, నక్కెర సాయి, బొడ్డుపల్లి వెంకటయ్య, లింగయ్య, గణేష్, జగదీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన ఈనెల 1న పట్టణంలో చోటు చేసుకుంది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 48 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి పట్టణంలోని రాజీవ్‌చౌక్ వద్ద కొన్ని రోజులుగా భిక్షాటన చేస్తూ అనారోగ్యంతో బాధపడుతూ గత నెల 30న అపస్మారక స్థితిలో పడిపోయాడు. గమనించిన స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా అక్కడ చికిత్స పొందుతూ ఆ వ్యక్తి ఈనెల 1న మృతిచెందాడని తెలిపారు. మృతిచెందిన వ్యక్తి గురించి ఎవరికైనా వివరాలు తెలిస్తే టూటౌన్ పోలీస్‌స్టేషన్ 8712670150, 9966498185 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## యువతలో భక్తి భావం పెరగాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** యువతలో భక్తి భావం పెంపొందినప్పుడే సమాజంలో మరింత మార్పు వస్తుందని జిల్లా అదనపు ఎస్‌పి రమేష్ అన్నారు. నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న చంద్రగిరి విలాస్ కాలనీలో శుక్రవారం నిర్వహించిన దుర్గామాత శోభాయాత్రను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. భక్తి భావం పెరగడం మూలంగా ప్రతి ఒక్కరు సన్మార్గంలో ముందుకు వెళ్తారని తెలిపారు. జిల్లాలో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా దుర్గా మాత శోభా యాత్రలకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో ఇతర శాఖల సమన్వయంతో పూర్తిస్థాయి ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై సైదా బాబా, కాలనీ నాయకులు లోడంగి గోవర్ధన్, చందన్ యాదవ్, రత్నాకర్ రావు, పున్న కృష్ణ,శంకర్, రవీంద్రనాథ్ సుధాకర్,సత్తయ్య, శ్రీను, సైదులు, వెంకటేశ్వర్లు వెంకన్న, భవాని స్వాములు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ గెలుపు కోసం కృషి : కంచర్ల




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** కులాల ప్రస్తావన లేకుండా, అందరూ కలిసి కట్టుగా, బిఆర్ఎస్ అభ్యర్థుల విజయం కోసం పనిచేయాలని నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నల్లగొండలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కంచర్ల మాట్లాడుతూ మోసపు మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రజలలో చులకన అయిందని ఎక్కడికక్కడ వారి నాయకులు ప్రజలను దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రతి పనికి ఇంత అని రేటు గట్టి నక్కలాఎదురు చూస్తున్నారని తాను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు పనులు చేయించుకుని లబ్ధి పొంది, తీరా ఎన్నికల అయినప్పుడు పార్టీకి వెన్నుపోటు పొడిచారన్నారు. తనను కూడా అవమానపరిచే విధంగా వ్యవహరించారని వీటన్నిటికీ రేపటి స్థానిక సంస్థల్లో ప్రజలు సమాధానం చెప్పబోతున్నారని అన్నారు, రిజర్వేషన్ల కారణంగా కొంతమందికి పోటీ చేసే అవకాశం లభించకపోవచ్చని, వారంతా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండూరు సత్యనారాయణ, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దేప వెంకటరెడ్డి, గాదె రాంరెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కృష్ణార్జున రెడ్డి, పార్టీ కార్యదర్శి బడుపుల శంకర్ గుండె బోయిన జంగయ్య పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న నల్లగొండ తహసీల్దార్ పరశురాం



**ప్రజాపక్షం/నలగొండ టౌన్ :** అత్యవసర స్థితిలో డయాలసిస్ పేషెంట్ కు రక్తం అవసర పడటంతో సోషల్ మీడియా,వాట్సాప్ గ్రూప్ లలో వచ్చిన ఎమర్జెన్సీ మెసేజ్‌ని చూసి వెంటనే నల్లగొండ తహసీల్దార్ పరుశురాం వెంటనే స్పందించి శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తానే స్వయంగా వెళ్లి పేషంట్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి రక్తదానం చేశారు. సమయానికి స్పందించి రక్తదానం చేసి ఎమ్మార్వో పరుశురాం ప్రాణదాతగా నిలిచారంటూ పలువురు అభినందనలు తెలిపారు. అధికారిక బాధ్యతలతో పాటు మానవీయత కోణం చూపిన అరుదైన ఘటన అని పలువురు అభిప్రాయపడుతున్నారు.





## శాంతించిన కృష్ణమ్మ...

### 6లక్షల నుంచి 2 లక్షల క్యూసెక్కులకు తగ్గిన ఇన్ ఫ్లో... సాగర్‌లో పర్యాటకుల సందడి

**ప్రజాపక్షం/నందికొండ:** గత కొన్ని రోజులుగా ఉధృతంగా ప్రవహించి ఉగ్రరూపం చూపిన కృష్ణమ్మ శాంతిస్తోంది. రెండు రోజులుగా కృష్ణానది ఉధృతి తగ్గడం అందులో ఇన్‌ఫ్లో ఆరు లక్షల క్యూసెక్కుల నుంచి రెండు లక్షల క్యూసెక్కుల వరకు తగ్గిపోవడంతో ప్రాజెక్ట్ అధికారులు క్రస్ట్ గేట్ల ఎత్తును తగ్గించారు. గత కొన్ని రోజులుగా 26 గేట్లను 15 అడుగుల మేరా పైకి లేపి నీటిని దిగివకు విడుదల చేయగా వరద ఉధృతి తగ్గిపోవటంతో 26 గేట్ల ఎత్తును 5 అడుగుల మేర కుదించి 202956 క్యూసెక్కుల నీటిని క్రస్ట్ గేట్ల ద్వారా దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి సాగర్ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో గా 261176 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతూ ఉంటే 256244 క్యూసెక్కుల నీటిని మొత్తం అవుట్ ఫ్లో గా దిగివక విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ ప్రస్తుత రిజర్వాయర్ నీటిమట్టం 590 అడుగులకు 587.20 అడుగులుగా ఉండి నీటి నిల్వ 312.0450 టీఎంసీలకు 305.6242 టీఎంసీలుగా ఉన్నది. కుడికాలువ ద్వారా10040 క్యూసెక్కులు, ఎడమ కాలు ద్వారా 7937క్యూసెక్కులు ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుంచి విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 33211క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దసరా సెలవులు చివరి రోజుకు చేరుకోవడంతో శుక్రవారం సాగర్ లో పర్యాటకుల సందడి నెలకొంది వరసగా సెలవులు రావడంతోఆహ్లాదకరమైన వాతావరణంలో సేద తీరెందుకు ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ లో శుక్రవారం పర్యాటకులు పోటెత్తారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు సాగర్ అందాలను తిలకించడానికి వచ్చారు అందులో సాగర్ ప్రాజెక్టు గేట్లు తెరిచి ఉంచడంతో విద్యార్థులు పర్యాటకులు తరలి క్రస్ట్ గేట్ల ద్వారా జాలు వారుతున్న కృష్ణమ్మ అందాలను తిలకించారు. ఆ తరువాత లాంచీలో నాగార్జునకొండకు వెళ్లి అక్కడి మ్యూజియంలోని విశేషాలు, బుద్ధుని అవశేషాలు, మాన్యుమెంట్స్ తదితర ప్రాంతాలను సందర్శించారు. అక్కడినుంచి సాయంత్రం వేళలో ఎత్తిపోతల జలపాతం, బుద్ధవనం తదితర ప్రాంతాలను సందర్శించారు. కృష్ణానదిలో నాగార్జునకొండకు లాంచీ ప్రయాణం తమకు ఎంతో ఆనందాన్ని, ఆహ్లాదాన్ని కలిగించిందని ప్రయాణికులు తమ అనుభూతిని వ్యక్తపరిచారు.

## వాసవి భవన్‌కు శంకుస్థాపన



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో ప్రముఖ వ్యాపారులు, వాసవి భవన్ ట్రస్ట్ చైర్మన్ తోట శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న వాసవి భవన్ నూతన భవనం శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రముఖ పారిశ్రామికవేత్త సుధాకర్ పివిసి కంపెనీ చైర్మన్ మీలా మహదేవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి భవన్ సూర్యాపేట పట్టణంలో ఆర్యవైశ్యులకు ఒక వేదికగా ఉండబోతుందని వ్యాపారులకు కావల్సిన సమాచారం ఇవ్వడానికి శిక్షణ కార్యక్రమాలు చేయడానికి, సెమినార్లు, జిఎస్‌టి వంటి వాటి మీద అవగాహన సదస్సులు నిర్వహించడానికి వాసవి భవన్ కేంద్రంగా ఉంటుందన్నారు. కరోనా సమయంలో వాసవిభవన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని, పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసినట్లు తెలిపారు. మహిళలు కుట్టు మిషన్ల ద్వారా మాస్కులు తయారు చేసి కరోనా సమయంలో ప్రజలకు అందజేశారని వారన్నారు. ఈ భవన నిర్మాణానికి సహకరిస్తున్న సుధాకర్ పివిసి ఎండి మీలా మహదేవ్‌కు, దాతలకు, ట్రస్ట్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్య సంఘం అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర్లు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, వాసవి భవన్ ట్రెజరర్ మిర్యాల సుధాకర్, సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ, కోటగిరి రాధాకృష్ణ, ఇమ్మడి సోమనర్సయ్య, కక్కిరేణి చంద్రశేఖర్, సింగిరికొండ రవీందర్, రాచర్ల కమలాకర్, రాచర్ల వెంకటేశ్వర రావు, కలకోట లక్ష్మయ్య, రాచకొండ శ్రీనివాస్, ఇంకా పలువురు వాసవిక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## సుఖ సంతోషాలతో జీవించాలి

**ప్రజాపక్షం/మునుగోడు:** ప్రతి ఒక్కరు భగవంతుని ఆశీస్సులతో సుఖ సంతోషాలతో జీవించాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. విజయదశమి సందర్భంగా గురువారం ఆయన సొంత గ్రామమైన ఎగలగూడం గ్రామంలో జమ్మి చెట్టుకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామ ప్రజలు మహిళలు వివిధ పార్టీల నాయకులు ఆయనకు శాలువాతో సన్మానించారు..కార్యక్రమంలో తిర్పారి వెంకటేశ్వర్లు, సురిగి చలపతి, ఈదులకంటి కైలాస్,మేకల శ్రీనివాసరెడ్డి, గోపాగోని సైదులు, కటుకూరి వెంకన్న కట్కూరి లింగస్వామి, గోపగోని ఉదయ్, సురిగి లింగస్వామి పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి

### మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన పార్టీ జిల్లా కమిటి, మండల, పట్టణ కార్యదర్శుల సంయుక్త సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశవాదులను, అవినీతిపరులను ఓడించాలన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే సిపిఎం పార్టీని గెలిపించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బలమైన ప్రాంతాలలో సొంతంగానే పోటీ చేస్తామన్నారు. బిజెపి ఏతర పార్టీలతో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తామన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి , జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి, కొలిశెట్టి యాదగిరిరావు, ములకలపల్లి రాములు, నాగారపు పాండు, పారేపల్లి శేఖర్ రావు, మట్టిపెల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పాలకవర్గం బాధ్యతల స్వీకరణ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్(2025/27) నూతన పాలకవర్గం శుక్రవారం స్థానిక మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ప్రమాణ స్వీకారోత్సవం చేసి బాధ్యతలు స్వీకరించారు. అధ్యక్షుడిగా గౌరు శ్రీనివాస్, కార్యదర్శి1(ప్రధాన కార్యదర్శి)గా భోగవెల్లి వెంకటరమణచౌదరి, ఉపాధ్యక్షులుగా గోళ్ల రామ్‌శేఖర్, కార్యదర్శి2గా పొలిశెట్టి ధనుంజయ, కోశాధికారిగా గందె రాముతోపాటు పది మంది డైరెక్టర్లు గౌరు శంకర్, నీలా పాపారావు, రాయిని శ్రీనివాస్, పోతుగంటి కృష్ణ, మలిగిరెడ్డి మాధవరెడ్డి, కొమ్మన పట్టాభిరామ్, గోపి, ఆతుకూరి గురునాథం, గుర్రం వెంకటరత్నం, శ్రీరంగం నర్సయ్యలు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని రైస్ మిల్లర్స్, బంధువులు, స్నేహితులు, శాలువాలలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మి ల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కర్నాటి రమేష్, గుడిపాటి శ్రీనివాస్, మి ల్లర్స్ మాజీ ఉపాధ్యక్షుడు గంట సంతోష్‌రెడ్డి, బండారు కుశలయ్య, రంగా రంజిత్, కర్నాటి లక్ష్మీ నారాయణ, రంగా శ్రీధర్,అంతయ్య, మాశెట్టి శ్రీనివాస్, రంగా రవి కుమార్, అల్లాని రమేష్, నాగరాజు తదితర రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి రెస్టారెంట్ ప్రారంభం



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** పట్టణంలో నూతనంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య ఏర్పాటు చేసిన వేణుగోపాలస్వామి రెస్టారెంట్ కన్వెన్షన్ హాల్ ను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యజమాని యాదయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఊశయ్య, మాజీ జడ్పీటీసీ సభ్యుడు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పాశం శ్రీనివాసరెడ్డి, చెరువుగట్టు మాజీ సర్పంచ్ నేతగాని కృష్ణ,పట్టణ అధ్యక్షుడు జెర్రి పోతుల భరత్ పాల్గొన్నారు.

## 5న జల్సా ఏ సిరతున్‌నబీ...

### సామూహిక వివాహాల కోసం ఏర్పాట్లు పూర్తి

**ప్రజాపక్షం/దేవరకొండ :** ఈద్గా కమిటీ, మదర్సా మిస్బా ఉల్ ఉలుమ్, ఇస్లాహే ముఆష్ రా కమిటి ఆధ్వర్యంలో ఈనెల 5న ఆదివారం దేవరకొండ పట్టణంలోని స్థానిక అఖ్సా మస్జీద్‌లో జరిగే 35వ జల్సా ఏ సిరతున్ నబీ సభకు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయని ఈద్గా కమిటి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ అజీముద్దీన్, మహ్మద్ ఇలియాస్ పటేల్‌లు శుక్రవారం పేర్కొన్నారు.ఆదివారం జరగబోయే జల్సాలో సామూహిక వివాహాలు జరుగుతాయని వెల్లడించారు. దాదాపు నగరం నుండి మూడు వేల మంది హజరయ్యే ఈ జల్సాకు స్థానిక అఖ్సా మస్జీద్(చిన్నదర్గా)లో ఏర్పాటు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హైదరాబాద్, నల్గొండ, వరంగల్‌తదితర ప్రాంతాల నుండి ముఖ్య అతిధులుగా హాజ్రత్ మౌలానా మహ్మద్ అబ్దుల్ రహీం బ నయిమ్ సాబ్, హాజ్రత్ మౌలానా ముఫ్తి సయ్యద్ అంజద్ అలీ ఖస్మీ సాబ్, హాఫీజ్ అబ్దుల్ అజీజ్ సాబ్, హాజ్రత్ మౌలానా మహ్మద్ ఉమర్ అభిదీన్ ఖాస్మీ సాబ్, హాజ్రత్ మౌలానా ఎహ్సానోద్దీన్ సాబ్, హాజ్రత్ మౌలానా నిజామోద్దీన్ సాబ్, నాజీమ్ జల్సా హాజ్రత్ మౌలానా ఖవి సాబ్, ముఫ్తి జావీద్ హుస్సేన్ ఖాస్మీసాబ్ ప్రత్యేక ఆహ్వానీతులుగా ఎంఎల్‌ఏ బాలునాయక్ హజరవుతున్నట్లు తెలిపారు.

## మతసామరస్యానికి ప్రతీకలు పండుగలు

**ప్రజాపక్షం /వేములపల్లి:** మతసామరస్యానికి పండుగలు ప్రతీకాలు అని హెల్పింగ్ హ్యాండ్ వేములపల్లి అధ్యక్షుడు ఎండి అమీర్ షరీఫ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన విజయదశమి పురస్కరించుకొని హిందూ మత భక్తులందరికీ శీతల పానీయాలు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగలు మత సమావేశానికి ప్రతీకలని హెల్పింగ్ యార్డ్ ఆధ్వర్యంలో హిందూ ముస్లిం సోదరులకు హెల్పింగ్ హ్యాండ్ స్వచ్ఛంద సంస్థ ఒక వారధిగా ఉంటుందని మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఎస్కే జావీద్ ఉపాధ్యక్షులు ఎంఏ అబ్దుల్ రహీం ఎండి బాబర్ అలీ రషీద్ లతీఫ్ ఇమామ్ షరీఫ్ అబ్దుల్ రెహమాన్ నసరత్ అలీ గులాం అహ్మద్ గులాం అహ్మద్ ఉన్నారు.





## ప్రజావాణి రద్దు

### యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**ప్రజాపక్షం/యాదాద్రి :** స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరుగుతుందని, జెడ్పిటిసి ఎంపీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని, ఫిర్యాదులు ఇచ్చేందుకు రావద్దని తెలిపారు.

## నింగికెగిసిన నికార్సైన నేత

### క్రమశిక్షణ కలిగిన నాయకుడు... కరుడుగట్టిన కాంగ్రెస్ వాది... పదవులకు వన్నెతెచ్చిన రాంరెడ్డి దామోదర్‌రెడ్డి...



**ప్రజాపక్షం/సూర్యాపేట :** నికార్సైన నేత నింగికెగిసాడు. క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా... కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా దాదాపు 5 దశాబ్ధాలు ఎత్తిన జెండాను వీడకుండా కడవరకు కొనసాగిన మహానేత కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి. వేల కోట్ల విలువైన వందలాది ఎకరాల భూములను, ఇతర ఆస్తి పాస్తులను తెగనమ్మి తుంగతుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించిన ధీరుడుగా పేరొందాడు. విద్యార్థి దశ నుండే యువజన నాయకుడిగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన రాంరెడ్డి దామోదర్ రెడ్డి పార్టీలో వివిధ హోదాలలో పనిచేశారు. తుంగతుర్తి, సూర్యాపేట నియోజక వర్గాల నుండి ఐదు సార్లు శాసనసభ్యులుగా ఎన్నికై రెండు సార్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రిగా పదవులు చేపట్టి వాటికి వన్నెతెచ్చి మహానేతగా పేరు తెచ్చుకున్నారు. చిన్నారుల నుండి ముసలి వారి వరకు ఆయనను అందరూ ముద్దుగా టైగర్ దామన్నగా పిలుస్తారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలిసారిగా గళం విప్పి తన శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేసి ఢిల్లీలోని పార్టీ పెద్దలను ఆలోచింపజేసి తెలంగాణ ముద్దుబిడ్డగా పేరు తెచ్చుకున్నాడు. ఉమ్మడి ఖమ్మం జిల్లా లింగాల గ్రామంలో 14 సెప్టెంబర్ 1952లో ఆయన జన్మించిన ఆయన తుంగతుర్తికి చెందిన ఉప్పునూతల సర్వోత్తమ్‌రెడ్డి కౌసల్యదేవిల కుమార్తె వరూధుని దేవిని వివాహమాడి ఇల్లరికపు అల్లుడయ్యాడు. ఆయనకు ఏకైక కుమారుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి ప్రస్తుతం ఆయన కాంగ్రెస్ పార్టీలో ఏఐసిసి సభ్యులుగా కొనసాగుతున్నారు.

కాంగ్రెస్ పార్టీలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి చేపట్టిన పదవులకు ఎంతో వన్నెతెచ్చాడు. తుంగతుర్తి నియోజక వర్గం నుండి నాలుగు పర్యాయాలు శాసనసభ్యులుగా, సూర్యాపేట నియోజక వర్గం నుండి ఒక పర్యాయం శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. 1991 నుండి 1992 వరకు మాజీ ముఖ్యమంత్రి నెదురుమల్లి జనార్థన్ రెడ్డి క్యాబినెట్‌లో భూగర్భ జల వనరుల శాఖ మంత్రిగా పని చేశారు. 2004 2008 వరకు మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి క్యాబినెట్‌లో ఐటి మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2009లో తుంగతుర్తి నియోజక వర్గం ఎస్‌సి రిజర్వుడ్ కావడంతో సూర్యాపేట నియోజక వర్గం జనరల్ కావడంతో ఇక్కడి నుండి పోటీచేసి శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు.

# క్రీడ

## ఆదివారం పాకిస్థాన్‌తో మ్యాచ్..



# 'షేక్‌హ్యాండ్'పై బిసిసిఐ కీలక నిర్ణయం!

మహిళల వన్డే వరల్డ్ కప్‌లో అదిరే బోణీ కొట్టిన భారత్ రెండో మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను ఢీకొట్టనుంది. కొలంబో వేదికగా జరుగబోయే ఈ మ్యాచ్‌లోనూ విజయంపై కన్నేసింది టీమిండియా. అయితే.. ఆసియా కప్ ట్రోఫీ వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో దాయాది టీమ్ క్రికెటర్లతో హర్మన్‌ప్రీత్ కౌర్ సేన హ్యాండ్‌షేక్ చేస్తుందా? లేదా? అనే అంశంపై జోరుగా చర్చ సాగుతోంది. ఏసీసీ, పీసీబీ అధ్యక్షుడైన మొహ్సిన్ నఖ్వీ తీరుతో ఆగ్రహంగా ఉన్న బిసిసిఐ ఈ విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. పురుషుల జట్టు మాదిరిగానే పాక్ ప్లేయర్లతో 'నో షేక్‌హ్యాండ్‌విధానం పాటించాలని సూచించింది. 'శత్రుదేశాల విషయంలో భారత ప్రభుత్వం ఆదేశాలను శిరసావహించే బిసిసిఐ వరల్డ్ కప్‌లోనూ పాకిస్థాన్ క్రికెటర్లతో కరచాలనం చేయొద్దని నిర్ణయం తీసుకుంది. ఆదివారం జరుగబోయే మ్యాచ్ టాస్ సమయంలో పాక్ కెప్టెన్‌తో కరచాలనం.. ఫొటోషూట్‌ను కూడా భారత కెప్టెన్ నిరాకరిస్తుంది. ఆసియా కప్‌లో భారత పురుషుల జట్టు దాయాది టీమ్ విషయంలో అనుసరించిన విధానాన్నే వరల్డ్ కప్‌లో మహిళల టీమ్ పాటించనుంది' అని బిసిసిఐ సన్నిహిత వర్గాలు వెల్లడించినట్టు పిటిఐ కథనం పేర్కొంది. ప్రపంచ కప్ తొలి పోరులో కోహోస్ట్ శ్రీలంకపై విజయంతో భారత జట్టు శుభారంభం చేయగా.. బంగ్లాదేశ్ చేతిలో పాక్ దారుణ ఓటమి చవిచూసింది. దాంతో.. లీగ్ దశలో ముందంజ వేయాలంటే ఈ మ్యాచ్ ఫాతిమా సనా జట్టుకు చాలా కీలకం. కానీ, ఫామ్‌లో ఉన్న టీమిండియా.. పాక్ ఆశల్ని కల్లలు చేసేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటివరకూ వరల్డ్ కప్‌లో చిరకాల ప్రత్యర్థులు 11 పర్యాయాలు తలపడగా.. భారత్ అన్నింటా విజయాలతో ఆధిపత్యం చెలాయించింది.

### మూడు మ్యాచుల్లోనూ

పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య సంబంధాలు మరింతగా దెబ్బతిన్నాయి. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న ఆ దేశంతో ఆటలే కాదు ఒప్పందాల విషయంలోనూ కఠిన వైఖరినే ఎంచుకుంది భారత ప్రభుత్వం. ఈ నేపథ్యంలో.. ఇటీవలే ముగిసిన ఆసియా కప్‌లో టీమిండియా ఆటగాళ్లు మూడు మ్యాచుల్లోనూ పాక్ క్రికెటర్లతో షేక్ హ్యాండ్ చేయలేదు. ఫైనల్లో పాక్‌పై 5 వికెట్ల విజయంలో సూర్యకుమార్ యాదవ్ సేన జయభేరి మోగించింది.

ఆసియా క్రికెట్ మండలి అధ్యక్షుడి హోదాలో మొహ్సిన్ నఖ్వీ విజేతలకు ట్రోఫీ ప్రదానం చేసేందుకు వచ్చాడు. కానీ, పాక్ ప్రభుత్వంలో మంత్రి అయిన చేతుల మీదుగా ట్రోఫీ తీసుకునేందుకు టీమిండియా క్రికెటర్లు ఇష్టపడలేదు. తమకు యూఏఈ క్రికెట్ చీఫ్ ట్రోఫీని అందించాలని వారు కోరారు. కానీ, నఖ్వీ మాత్రం అందుకు అంగీకరించలేదు. అందర్నీ ఆశ్చర్యపరుస్తూ తనతో పాటు ట్రోఫీని తీసుకెళ్లాడు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన బిసిసిఐ అతడిపై ఐసీసీకి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమైంది.

# రో..కోలు వచ్చేస్తున్నారు

## మైదానంలో ఇక రచ్చరచ్చే!







క్రికెట్ అభిమానులకు గుడ్‌న్యూస్. భారత స్టార్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు మళ్లీ మైదానంలోకి దిగనున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత ఒక్క అంతర్జాతీయ మ్యాచ్ కూడా ఆడని ఈ ఇద్దరూ ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో బరిలోకి దిగనున్నారు. టీమిండియా జెర్సీతో మరోసారి తమ తడాఖా చూపించనున్నారు రోకో. ఆసీస్‌తో మూడు వన్డేల సిరీస్ కోసం నేడు (అక్టోబర్ 4) స్క్వాడ్‌ను ప్రకటించే అవకాశాలున్నాయి. ఇప్పటికే ఫిట్‌నెస్ టెస్టులోనూ పాసైన ఈ ఇద్దరు స్క్వాడ్‌లో ఉండడం ఖాయమని తెలుస్తోంది.

షెడ్యూల్ ప్రకారం వైట్ బాల్ సిరీస్ కోసం భారత జట్టు అక్టోబర్‌లోనే ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. సిరీస్‌కు సమయం దగ్గరపడడంతో అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్టర్లు వన్డే, టీ20 స్క్వాడ్ ఎంపికపై కసరత్తు చేస్తున్నారు. వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్న విరాట్, హిట్ మ్యాన్‌లను ఈ సిరీస్‌కు ఎంపిక చేయడంపై ఎలాంటి సందేహాలు లేవు. అయితే.. రోహిత్‌కే పగ్గాలు అప్పగిస్తారా? లేదా? అనేది తెలియాల్సి ఉంది. భారత్, ఆసీస్ మధ్య అక్టోబర్ 19న పెర్త్‌లో తొలి వన్డే జరుగనుంది. అనంతరం అడిలైడ్‌లో అక్టోబర్ 23న రెండో వన్డే.. ఆపై అక్టోబర్ 25న సిడ్నీలో మూడో మ్యాచ్ ఉంటాయి. వన్డే సిరీస్ ముగియగానే సూర్యకుమార్ సారథ్యంలోని బృందం 5 మ్యాచ్‌ల పొట్టి సిరీస్ కోసం కంగారూ దేశంలో వాలిపోనుంది. ఇరు జట్ల మధ్య అక్టోబర్ 29 నుంచి నవంబర్ 8 వరకు టీ20 సిరీస్ జరుగనుంది. నిరుడు టీ20 వరల్డ్ కప్ గెలుపొందిన తర్వాత పొట్టి క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విరాట్, రోహిత్.. ఇంగ్లాండ్ పర్యటనకు ముందే టెస్టులకూ అల్విదా చెప్పేసి అందర్నీ ఆశ్చర్యపరిచిన విషయం తెలిసిందే.

# ఫోకస్ సైన్స్

## దూదిపింజలు అనుకుంటే పొరపాటే



మేఘాలను దూదిపింజలతో పోల్చడం ఆనవాయితీగా వస్తున్నది. కవులు మేఘాలను ఎంతో తేలికైనవిగానూ, కోమలమైనవిగానూ అభివర్ణించడం మనకు తెలుసు. కానీ, అవి నిజంగానే దూదిపింజల్లా ఉంటాయనుకుంటే పొరపాటే. ఎందుకంటే, అవి వాస్తవంగా చాలా బరువైనవి. మనం ఎండగా ఉండే రోజులలో చూస్తున్న పఫ్ఫీ తరహా ఒక సాధారణ క్యూమ్యులస్ మేఘం ఆకాశంలో ఉన్న లక్షలకొద్దీ నీటి చినుకులు లేదా ఐస్ క్రిస్టల్స్‌ను కలిగి ఉంటుంది. ఈ నీటి చినుకులు కలిపి ఒక మేఘానికి మొత్తం బరువు మిలియన్ల పౌండ్లు దాటి ఉండవచ్చు. అయితే, ఈ భారీ బరువుని ఉన్నప్పటికీ, మేఘాలు ఆకాశంలో తేలుతూ ఉంటాయి, ఎందుకంటే నీటి చినుకులు చాలా పెద్ద పరిమాణంలో విస్తరిస్తూ ఉంటాయి, అందువల్ల అవి చుట్టూ ఉన్న గాలి కంటే తక్కువ సాంద్రత కలిగి ఉంటాయి. ఈ సాంద్రత తేడా, అలాగే వేడి గాలి కరెంట్లు పైకి ఎగురుతూ ఉండటం వల్ల మేఘాలు ఆకాశంలో నిలబడిపోతాయి. ఈ గమనశీలత, సమతుల్యతలో ఉంది. ప్రతి చినుకు సూక్ష్మ పరిమాణంలో ఉంటుంది కాబట్టి అది గాలి కరెంట్లు వీటిని సులభంగా పైకి తీసుకెళతాయి. ఈ చిన్న చినుకులు బిలియన్ల సంఖ్యలో కలసి ఉండగా, అవి ఒక ఘన పదార్థంలా కనిపిస్తాయి.


వాస్తవానికి, మేఘం అనేది ఆకాశంలో కొన్ని కిలోమీటర్ల వెడల్పుతో పిండి మబ్బుల లాగా ఉంటుంది. అందుకే ఇది మొత్తం బరువు ఎక్కువగా ఉన్నా, ఆకాశంలో సులభంగా తేలుతూ.. వేగంగా పరుగులు పెట్టగలుగుతుంది.

## గొప్ప ఆవిష్కరణ



'సెల్సియస్' విధానంలో తాపమానాన్ని కొలవడం సాధారణం. స్వీడన్‌కు చెందిన ఖగోళ శాస్త్రవేత్త ఆండర్స్ సెల్సియస్ ఈ విధానానికి రూపకల్పన చేశాడు. 1742లో ఆయన తన ఉష్ణోగ్రత ప్రమాణాన్ని రూపొందించాడు. అయితే, అప్పట్లో ఆయన రూపొందించిన విధానంలో '0' డిగ్రీలు నీరు మరిగే స్థాయిని, 100 డిగ్రీలు నీరు గడ్డకట్టే స్థాయిని సూచించేవి. అంటే మనం ఇప్పుడు వాడుతున్న విధానానికి పూర్తి విరుద్ధంగా ఉండేది. ఆయన మరణం తరువాత, 1744లో ఆయన సహచరులు, ముఖ్యంగా కార్ల్ లిన్నేయస్ అనే శాస్త్రవేత్త, ఈ స్కేలు సులభంగా ఉపయోగించుకునేలా 0 డిగ్రీలను నీరు గడ్డకట్టే స్థాయిగానూ, 100 డిగ్రీలను నీరు మరిగే స్థాయిగా మార్చాడు. ఈ మార్పు వలన మనం ఇప్పటికీ ఉపయోగిస్తున్న సెల్సియస్ స్కేలు ఏర్పడింది. ఆండర్స్ సెల్సియస్ అద్భుత ఆవిష్కరణ మన జీవితంలో ఒక భాగమైంది. అతను వృత్తిపరంగా ఖగోళ శాస్త్రవేత్త. ఆయన స్వీడన్‌లోని ఉప్సాలా విశ్వవిద్యాలయంలో ఖగోళశాస్త్ర ప్రొఫెసర్‌గా పనిచేశాడు. ఖగోళ పరిశోధనలలో కీలక భూమిక పోషించాడు. భూమి ధ్రువ ప్రాంతాల్లో గోళాకార వక్రత గురించి కూడా ఆయన పరిశోధించాడు. కాగా, ఆయన రూపకల్పన చేసిన ఉష్ణోగ్రత స్కేలును మొదట్లో 'సెంటీగ్రేడ్ స్కేల్' అని పిలిచేవారు. అది 0 నుండి 100 వరకు భాగాలుగా విభజించబడింది కాబట్టి ఆ పేరు ఉపయోగించేవారు. 1948లో అంతర్జాతీయ ప్రమాణ సంస్థ దీన్ని అధికారికంగా సెల్సియస్ అని పేరు ఖరారు చేశారు. సెల్సియస్ స్కేలు ప్రపంచంలో విస్తృతంగా ఉపయోగిస్తారు, కానీ అమెరికా మరియు కొన్ని దేశాలు ఇప్పటికీ ఫారెన్‌హీట్ స్కేలును వాడుతున్నాయి. అంటే, సెల్సియస్ తన జీవితకాలంలో రూపొందించిన ప్రమాణం మనం వాడుతున్న దానితో తారుమారుగా ఉండేది. కానీ ఆయన మరణం తర్వాత సవరిస్తూ, సులభంగా అర్థమయ్యే విధంగా మార్చడంతో అది ప్రపంచ ప్రమాణంగా మారింది.

## క్వాంటం శబ్దంపై మారుతున్న నమ్మకాలు!



క్వాంటం వ్యవస్థలకు క్వాంటం శబ్దం అంతరాయం కలిగిస్తుందన్న సిద్ధాంతాన్ని దాదాపుగా శాస్త్రవేత్తలంతా అంగీకరిస్తున్నారు. అయితే, ఈ నమ్మకాలను సవాలు చేస్తూ, క్వాంటం శబ్దం కొన్ని సందర్భాల్లో క్వాంటం వ్యవస్థల శక్తిని పెంచుతుందని కొత్త అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ వ్యవస్థల పునరుద్ధరణకు క్వాంటం శబ్దం సహకరిస్తుందని, అదే సమయంలో కొన్నిసార్లు చిక్కులు కూడా సృష్టించగలదని బెంగళూరులోని రామన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఆర్ఆర్ఐ), కోల్‌కతాలోని ఐఐఎస్ఇఆర్ శాస్త్రవేత్తల బృందం పరిశోధన గుర్తించింది. క్వాంటం ఎంటాంగిల్మెంట్ అనేది క్వాంటం మెకానిక్స్‌లో రెండు లేదా అంతకంటే ఎక్కువ కణాలు ఒకదానితో ఒకటి అనుసంధానించబడిన ఒక అరుదైన ఘటనను సూచిస్తుంది. అంటే ఒక కణం యొక్క స్థితి దూరంతో సంబంధం లేకుండా తక్షణమే మరొక కణం స్థితిని నిర్ణయిస్తుంది. ఇది క్వాంటం కంప్యూటింగ్, క్వాంటం క్రిప్టోగ్రఫీ, క్వాంటం కమ్యూనికేషన్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలకు ఆధారం. క్వాంటం ఎంటాంగిల్మెంట్ రెండు రకాలు. మొదటిది ఇంట్రాపార్టికల్ ఎంటాంగిల్మెంట్. ఇక్కడ ఒకే కణం యొక్క విభిన్న లక్షణాలు (ఉదా. స్పిన్ మరియు మార్గం) చిక్కుకుపోతాయి. రెండోది ఇంటర్‌పార్టికల్ ఎంటాంగిల్‌మెంట్. ఇది చాలా సాధారణ రూపం. ఇందులో ప్రత్యేక కణాల మధ్య ఎంటాంగిల్‌మెంట్ ఉంటుంది. కాగా, క్వాంటం శబ్దం అనేది ఒక వ్యవస్థ దాని పర్యావరణంతో పరస్పర చర్య చేయడం వల్ల ఉత్పన్నమయ్యే యాదృచ్ఛిక ఆటంకాలను సూచిస్తుంది. ఇది తరచుగా పొందిక (డీకోహెరెన్స్) కోల్పోవడం, చిక్కుపడడం వంటి క్వాంటం లక్షణాల క్షీణతకు దారితీస్తుంది. క్వాంటం శబ్దాలను యాంప్లిట్యూడ్ డంపింగ్ (శక్తి నష్టం), ఫేజ్ డంపింగ్ (ఫేజ్ కోహెరెన్స్ కోల్పోవడం), డిపోలరైజింగ్ నాయిస్ (క్వాంటం స్థితి యొక్క యాదృచ్ఛికీకరణ) అనే మూడు రకాలుగా వర్గీకరించవచ్చు. యాంప్లిట్యూడ్ డంపింగ్ ఇంట్రాపార్టికల్ సిస్టమ్స్‌లో చిక్కును సృష్టించగలదు.. సంరక్షించగలదు.. లేదా పునరుద్ధరించగలదని అధ్యయనం కనుగొంది. అయితే ఫేజ్ డంపింగ్ మరియు డిపోలరైజింగ్ శబ్దం తక్కువ ప్రభావవంతంగా ఉంటాయి. అలాగే, ఇంటర్‌పార్టికల్ ఎంటాంగిల్‌మెంట్‌తో పోలిస్తే ఇంట్రాపార్టికల్ ఎంటాంగిల్‌మెంట్ శబ్దానికి ఎక్కువ స్థితిస్థాపకంగా ఉన్నట్లు కూడా కనుగొన్నారు. ఇది శబ్దం కింద పునరుజ్జీవనం లేదా ఉత్పత్తి లేకుండా స్థిరమైన క్షయాన్ని మాత్రమే చూపించింది. ఈ అధ్యయనం వాస్తవిక గ్లోబల్ నాయిస్ మోడల్‌ను ప్రవేశపెట్టింది. వివిధ రకాల శబ్దాల కింద చిక్కు ప్రవర్తనను అంచనా వేయడానికి ఖచ్చితమైన విశ్లేషణాత్మక సూత్రాన్ని అభివృద్ధి చేసింది. వాస్తవ ప్రపంచ, ధ్వనించే వాతావరణాలకు సరిపోయే స్థితిస్థాపక క్వాంటం వ్యవస్థలను రూపొందించడానికి ఒక విలువైన సాధనాన్ని అందిస్తుంది.

## స్వాతంత్ర్య పోరాటంలో మహాత్ముడి పాత్ర ఎనలేనిది : తాటిపాముల



**ప్రజాపక్షం/వరంగల్ :** బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా భారతదేశ స్వాతంత్ర్యంకై సాగిన పోరాటానికి మహాత్మా గాంధీ నాయకత్వం వహించి నిర్వహించిన పాత్ర ఎనలేనిదని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. గురువారం మహాత్మా గాంధీ 156 వ జయంతి సందర్భంగా వరంగల్ కొత్తవాడలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ చెప్పిన శాంతి, అహింస సిద్ధాంతాలు, సహాయ నిరాకరణ, సత్యాగ్రహం లాంటి పోరాటాలు ఉద్యమరూపాలు ప్రపంచాన్నే ప్రభావితం చేశాయన్నారు. ఆయన నడవడిక, నిరాడంబర జీవితం , పాటించిన నైతిక విలువలు నేటికీ ఆదర్శనీయమన్నారు. జాతిపితగా గాంధీజీని దేశ ప్రజలు తమ గుండెల్లో ఎల్లప్పుడూ ఉంచుకుంటారన్నారు. సమాజంలో అస్పృశ్యత, అంటరానితనం, కుల, మత వివక్ష పోవాలని, మతసామరస్యంతో ప్రజలంతా అన్నదమ్ముల్లాగా కలిసి మెలిసి శాంతియుతంగా జీవించాలని గాంధీ కోరుకున్నారన్నారు. గాంధీజీ కలలు కన్న సమాజం కోసం, ఆయన ఆశయాల సాధన కోసం అంకితభావంతో కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో లింగబత్తిని శంకర్, పల్నాటి సుధాకర్, బొద్దుల ప్రశాంత్, పెండ్యాలరాజేంద్ర చారి, దూడం పెద్దులు, బైరపాక సుహాస్, రమ, పుణ్యవతి, రాధ, స్వప్న, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## 5న సిపిఐ సన్నాహక సమావేశం




**ప్రజాపక్షం/ ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంత ముగింపు సభను పురస్కరించుకుని ఈనెల ఐదున ఖమ్మంలో జరిగే ఆహ్వాన సంఘ సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్‌కె జానిమియా కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ నగర సమితి సమావేశం శుక్రవారం ఏనుగు గాంధీ అధ్యక్షతన స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో జరిగింది.ఈ సమావేశంలో జానిమియా మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల ముగింపు వేడుక డిసెంబర్ 26న జరగనుందని ఈ వేడుకకు సంబంధించి ఐదున జరిగే ఆహ్వాన సంఘ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యదర్శి రాజా, అతిథులుగా బినయ్‌విశ్వం, కె నారాయణ, అజీజ్ పాషా, పువ్వాడ నాగేశ్వరరావు, చాడ వెంకటరెడ్డి, పల్లా వెంకటరెడ్డి లతో పాటు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, పాండిచ్చేరి రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ఖమ్మం నగరం నుంచి పెద్ద సంఖ్యలో సిపిఐ కార్యకర్తలు హాజరై ఆహ్వాన సంఘ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని జానిమియా కోరారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, పోటు కళావతి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, ఏరియా కార్యదర్శులు వరదా నర్సింహారావు, నూనె శశిధర్, జిల్లా సమితి సభ్యురాలు తాటి నిర్మల, ఎస్‌కె సైదా తదితరులు పాల్గొన్నారు.

# పండుగలు ఐకమత్యానికి వేదికలు

కూనంనేని సాంబశివరావు



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** పండుగలు ఐకమత్యానికి వేదికలుగా నిలుస్తాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. అనాధిగా వస్తున్న ఆచారాలను గౌరవిస్తూ ప్రజలు పండుగలను జరుపుకోవాలని ఆయన ఆకాక్షించారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మంటపాలను కూనంనేని సందర్శించారు. దసరా ఉత్సవాలలో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పండుగలను ఐఖ్యతతో ఉత్సాహభరిత వాతావరణంలో జరుపుకోవడం ద్వారా ప్రజల్లో సమానత్వం ఏర్పడుతుందని చెప్పారు. ఉత్సవాల్లో పేదలను కూడా భాగస్వామ్యులను చేయడం ద్వారా వారిలో కూడా సంతోష వాతావరణం ఏర్పడుతుందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో కుల మతాలకు అతీతంగా సోదరభావంతో పండుగలు జరుపుకోవడం మంచిదన్నారు. ప్రజలు భక్తి మార్గాన్ని ఎంచుకోవడం ద్వారా రాగద్వేషాలు దూరమవుతాయన్నారు. కార్యక్రమంలో డిఎస్‌పి అబ్దుల్ రెహమాన్, సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా, పార్టీ కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, ఎస్‌కే ఫహీమ్, జిల్లాసమితి సభ్యులు వండ వెంకట్, మునిగడప వెంకన్న, రమణమూర్తి, ఖయ్యూం, కమల్, మధు, తూముల శ్రీను, మండలరాజు, పాటి మోహన్, మాజీ కౌన్సిలర్లు యూసుఫ్, ధర్మరాజు, మునిగడప పద్మ, భూక్యా శ్రీనివాస్, మాచర్ల శ్రీను, బోయిన విజయ్, సత్యనారాయణ చారి, దుర్గతో పాటు అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సబ్బండవర్గాల అభ్యున్నతికి పోరాటాలు

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** సబ్బండ వర్గాల అభ్యున్నతికి సిపిఐ పోరాడుతుందని సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య అన్నారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో శేషగిరి భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు అవుతున్న సందర్భంగా ఉత్సవ ముగింపు సభ సన్నాహక సమావేశానికి తరలాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పట్టణ సహాయకార్యదర్శి మునిగడప వెంకటేశ్వర్లు, నేరెళ్ల శ్రీనివాస్, కొల్లాపూర్ ధర్మరాజు, బోయిన విజయకుమార్, పోలోజు సత్యనారాయణ చారి, మర్రి గోపి పాల్గొన్నారు.



## సింగరేణి లారీడ్రైవర్లు, క్లీనర్లకు ఇన్సెంటివ్ ఇవ్వడంలో నిర్లక్ష్యం

ఎఐటియుసి బెల్లంపల్లి రీజియన్ ప్రెసిడెంట్ బోగే ఉపేందర్



**ప్రజాపక్షం/రెబ్బెన :** అర్హులైన లారీ డ్రైవర్లు, క్లీనర్లకు స్పెషల్ ఇన్సెంటివ్ రూ. 5,500 వెంటనే చెల్లించాలని ఎఐటియుసి బెల్లంపల్లి రీజియన్ ప్రెసిడెంట్ బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. లారీ డ్రైవర్లకు స్పెషల్ ఇన్సెంటివ్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ గోలేటి సిహెచ్‌పి వద్ద ఎఐటియుసి ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్పెషల్ ఇన్సెంటివ్‌ను ఇప్పటివరకు లారీ డ్రైవర్లు, క్లీనర్లకు చెల్లించకపోవడం వల్ల కార్మికులు పండుగ పూట పస్తులు ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏరియా జనరల్ మేనేజర్ నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని ఆయన ఆరోపించారు. పండుగ సందర్భంలో కార్మికులకు అందాల్సిన సంస్థ ఇన్సెంటీవ్‌ను ఇవ్వక పోవడంతో వారు పండుగలను ఎలా జరుపుకుంటారని ఆవేదన వ్యకం చేశారు. సంస్థ ఉన్నతాధికారులు స్పందించి అర్హులైన డ్రైవర్లు, క్లీనర్లకు స్పెషల్ ఇన్సెంటివ్ రూ. 5,500 వెంటనే చెల్లించాలని కోరారు. నిర్లక్ష్యం వహించిన ఏరియా జనరల్ మేనేజర్‌తో పాటు ఇతర అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రాయిల్లా నర్సయ్య, కార్మికులు అశోక్, సతీష్, రాజశేఖర్, రాజలింగ్, శ్రీకాంత్, శ్రీనివాస్, రవీందర్, రాజన్న, వెంకటేష్, హనుమంతు, శ్యామ్‌రావు, విష్ణువర్ధన్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యం

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు సరెడ్డి పుల్లారెడ్డి



**ప్రజాపక్షం/మణుగూరు :** స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీశ్రేణులు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పినపాక సిపిఐ కార్యాలయంలో మండల, కార్యవర్గ సభ్యుడు సమావేశం మన్నెం ఐలయ్య అధ్యక్షత జరగగా సరెడ్డి పుల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ పినపాక మండలంలో ఎంపిటిసి, జడ్‌పిటిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీలో నిలిచేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని కోరారు. స్థానిక సంస్థలు ఎన్నికలలో పొత్తులు ఉన్నా లేకున్నా పోటీలో సిపిఐ నిలుస్తుందన్నారు. గతంలో సిపిఐ పోటీ చేసి విజయం సాధించిన విషయం అందరికి తెలుసని, అధికారం ఉన్నా లేకున్నా ప్రజల సమస్యలపై నిత్యం పోరాటం కొనసాగించిన సిపిఐనీ ప్రజలు గెలిపించుకోవాలని అవసరం ఉందన్నారు. సమావేశంలో సిపిఐ పినపాక మండల కార్యదర్శి పద్మనాభ రాజు, జిల్లా సమితి సభ్యులు గడ్డం మనోహరచారి, పత్తిపాటి నాగేశ్వరరావు, ఏఐటియుసి పినపాక మండల కార్యదర్శి తోగటి కుమార్, తత్రపల్లి వెంకన్న, ఐలయ్య, నరసింహారావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

**కొణిజర్ల :** స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రాబాబు, దొండపాటి రమేష్ తెలిపారు. మండలంలో అత్యధిక స్థానాల్లో సిపిఐ పోటీ చేయనున్నట్లు వారు తెలిపారు. శుక్రవారం కొణిజర్ల మండల కేంద్రంలోని దొండపాటి భవన్‌లో పాపకంటి సుదర్శన్ అధ్యక్షతన సిపిఐ మండల సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిపిఐ శ్రేణులు సిద్ధంగా ఉన్నట్లు వారు తెలిపారు. పార్టీ బలంగా ఉన్న గ్రామ పంచాయతీల్లో, ఎంపిటిసి స్థానాల్లో సిపిఐ అభ్యర్థులు పోటీ చేస్తారన్నారు. జెడ్పిటిసి స్థానానికి కూడా సిపిఐ పోటీ చేస్తుందన్నారు. పోటీ చేసేందుకు కూడా పార్టీలో ఆశావాహులు ఎక్కువగా ఉన్నారని పార్టీ నిర్ణయం మేరకు అభ్యర్థులను ఎంపిక చేస్తామన్నారు. మిత్రపక్షంగా ఉండే పార్టీలతో పొత్తులు పెట్టుకునే అవకాశం కూడా ఉందన్నారు. గతంలో కొన్ని పార్టీలో పొత్తులు పెట్టుకుని అనైతిక పొత్తులకు పాల్పడ్డారన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కమ్యూనిస్టుల సత్తా ఏమిటో అందరికీ తెలుసన్నారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఎంపిటిసి, జడ్‌పిటిసి స్థానాల్లో పోటీలో నిలిచేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని కోరారు. సమావేశంలో మండల కార్యదర్శి గడల భాస్కర్‌రావు, సహాయ కార్యదర్శి స్వర్ణ రమేష్, మణిగ కోటేశ్వరరావు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, పివి రావు, వెంపటి పరశురాములు, కంపసాటి వెంకన్న, పిట్టల రాంబాబు, ఎం.చిన్నవెంకటి, అచ్చన శ్రీనివాసరావు, యాసా వెంకటేశ్వరరావు, పిడియాల వెంకటి, పెనుగొండ వెంకటి పాల్గొన్నారు.



# మహానగరి

గ్రేటర్ హైదరాబాద్ GREATER HYDERABAD

## రావణ దహనంలో పాల్గొన్న అసెంబ్లీ స్పీకర్

ప్రజాపక్షం/వికారాబాద్ : వికారాబాద్ పట్టణంలో ని ఆలంపల్లిలో జరిగిన దసరా ఉత్సవాల్లో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పాల్గొని శ్రీ అనంతపద్మనాభ స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అశ్వవాహనంపై ఉరేగింపులో పాల్గొని అనంతరం శమీపూజ నిర్వహించారు. బోనమ్మ గుళ్ల వద్ద రావణ దహనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## ఈటలకు దసరా శుభాకాంక్షలు

ప్రజాపక్షం/నాగారం: దసరా పండుగను పురస్కరించుకుని నాగారం నాయకులు మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్‌ను మర్యాద పూర్వకంగా కలసి మెడలో కండువాను వేసి విజయదశమి శుభా కాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి,మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్,దాత్రిక స్వప్న,రామ క్కపేట రవీందర్‌రెడ్డి,ఎండి జలీల్ తదితరులు పాల్గొన్నారు.




## నాగారంలో ఘనంగా దసరా వేడుకలు

ప్రజాపక్షం/నాగారం: నాగారం మున్సిపాలిటీ పరిధిలో పలు కాలనీలలో దసరా పండుగను ఘనంగా జరుపుకున్నారు. నాగారం ఓల్డ్ విలేజ్‌లో దసర పండుగను పురస్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు. త్రిపుర సుందరి పీఠం పంతులు చిట్టిపెద్ది రాంకుమార్‌శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం జమ్మిని ఒకరికీ ఒకరూ ఇచ్చుకుని అలయ్ బలయ్ తీసుకుని దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, నాయకులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, మల్లేష్‌యాదవ్, అన్నంరాజు శ్రీనివాస్, బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, నిమ్మల శ్రీనివాస్, సాయినాథ్‌గౌడ్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

ప్రజాపక్షం/చర్లపల్లి: కరెంటు షాక్ తగిలి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ సాయిలు తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్లాపూర్ మెట్ మండలం గౌరెల్లి గ్రామానికి చెందిన పి.శివకుమార్(30) వృత్తిరీత్యా ఎలక్ట్రిషియన్‌గా కుషాయిగూడ నేషనల్ సౌండ్స్‌లో పనిచేస్తున్నాడు. కుషాయిగూడ వెంకటేశ్వరస్వామి టెంపుల్‌లో ఎలక్ట్రిక్ పనిచేస్తుండగా విద్యత్ షాక్ తగిలి కిందపడిపోయాడు. వెంటనే చికిత్స నిమిత్తం శ్రీకర రాఘవేంద్ర ఆసుపత్రికి తరలించగా అప్పటి కే మృతి చెందాడని డ్యూటీ డాక్టర్ పరీక్షించి నిర్ధారించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## కదిలే రైలు ఎక్కబోయి కిందపడ్డ మహిళ.... రక్షించిన మహిళా కానిస్టేబుల్

ప్రజాపక్షం/చర్లపల్లి: కదిలే రైలు ఎక్కబోయి ప్రమాదానికి గురికావద్దని చర్లపల్లి రైల్వే స్టేషన్ ఆర్‌పిఎఫ్ ఎస్ఐ అనిల్ తెలిపారు. శుక్రవారం చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫాం నంబర్ 4లో ఆగిన ముంబాయి లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ నుండి జెఫా అమీరుల్ దఫాదార్ అనే మహిళ దిగి తిను బండారాలు తీసుకుంటుండగా రైలు కదులడంతో కంగారుగా పరుగెత్తు కుంటూ ఎక్కబోయి కిందపడిపోయింది. గమనించిన ఆర్‌పిఎఫ్ మహిళ కానిస్టేబుల్ విజయ కాపాడి సురక్షితంగా రైలును ఎక్కించారు. కదిలే రైలును ఎక్కేందుకు యత్నించొద్దని ఆయన అన్నారు.

## మహేష్ కుమార్‌గౌడ్‌కు శుభాకాంక్షలు


ప్రజాపక్షం/శామీర్‌పేట : టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్‌రెడ్డి, ఎ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జీడిపల్లి వేణుగోపాల్‌రెడ్డిలు ఆయన నివాసంలో కలిసి దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు.



## మీ అందరి కోసం నేనున్నా...

# దసరా పండుగ రోజున సిఎం రేవంత్ సందడి

ప్రజాపక్షం / కొడంగల్ : కొడంగల్ ప్రజలందరి కోసం నేనున్నా అంటు దసరా పండుగ రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొడంగల్ లో సందడి చేశారు. కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తరుణంలో అత్యంత వెనుకబడిన కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది. రేవంత్‌రెడ్డి సమక్షం లో వేల కోట్ల నిధులు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం కొడంగల్‌లో పెను మార్పులు తీసుకువస్తున్న నేపథ్యంలో ప్రజల నుంచి ఎంతో ఆదరాభిమానాలు చూరగొంటు న్నారు. ఈ క్రమంలోనే దసరా పండుగను పురస్క రించుకుని గురువారం తన సొంత గ్రామమైన కొండరెడ్డిపల్లిలో సంబరాలు ముగించుకుని రాత్రి 11 గంటల ప్రాంతంలో రోడ్డు మార్గాన కొడంగ ల్ లోని తన నివాసానికి చేరుకున్నారు. రాత్రి నియోజకవర్గ ముఖ్యనేతలు ఘన స్వాగతం పలి కారు. శుక్రవారం ఉదయం కొడంగల్‌లో జరుగు తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నియోజకవర్గ కార్యకర్తలతో ప్రత్యేకం గా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తు తన వద్దకు వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. దీంతో నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలతో పాటు జిల్లాలోని నలు మూలల నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకు లు ఎంతో హర్షం వ్యక్తం చేస్తు నూతనోత్సా హంతో రేవంత్‌రెడ్డి జిందాబాద్ అంటు నినాదా లు చేశారు. వీరితో పాటు తాండూర్, పరిగి



ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహార్‌రెడ్డిలతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణిలున్నారు.

**జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి :** కొడంగల్ నియోజకవర్గంలోని అర్హులైన జర్నలి స్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని టియుడ బ్లుజె(ఐజెయు) రాష్ట్ర కమిటి సభ్యులు శ్రీకిషన్ సమక్షంలో కొడంగల్ జర్నలిస్టులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2009 నుంచి ఎమ్మెల్యేగా కొనసా గిన రేవంత్‌రెడ్డి ఆనాడే అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఎంతో కృషి చేయడం జరిగిందని కాని ఆనాటి నుంచి నేటివరకు జర్న లిస్టులకు ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు గాని, ఇండ్ల స్థలాలు గాని నోచుకోలేదని సిఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన రేవంత్‌రెడ్డి త్వరలోనే కొడంగల్‌లో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలతో పాటు సంక్షేమ పథకాలు కూడా వర్తింపజేసేందు కు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. వీరిలో కొడంగల్ జర్నలిస్టులు పకీరప్ప, పృథ్వి రాజ్, అర్గె అనంతప్రసాద్, కానుకుర్తి రమేష్, బొంకూర్ నరేష్ పటేల్, శ్రీకాంత్, నరేందర్, గోపాల్, రాకేష, అంజిలప్ప, శ్రీనివాస్, నర్సి ములు, నర్సింహా, ఉమాపతిగౌడ్, గోకూల్, అబీద్, సంజీవ్, తదితరులున్నారు.

## ఈత సరదా....

# గంగలో కలిసిన రెండు పసి ప్రాణాలు

### గ్రామంలో అలుముకున్న విషాదఛాయలు

ప్రజాపక్షం/కొడంగల్ : దసరా పండుగ రోజున ఊరిఅంత ఏకమై బతుకమ్మలతో ఆడిపడే సమ యంలో కొంతమంది చిన్నారు లు చెరువు వద్దకు చేరి నీళ్లలో అడుకుంటుండగా ఒక్కసారి ఇద్దరు చిన్నారులు గంగమ్మ ఒడిలోకి చేరి మృత్యువాత పడిన ఘటనతో ఆ గ్రామంలో విషాదశాయలు అలుముకున్నాయి. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండల పరిధి లోని అల్లీఖాన్‌పల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి పాండుయ కూతురు రుక్షిత(12), అదే గ్రామా నికి చెందిన ఉదారి రాములు కూతురు ప్రణతి(13) వీరు ఇరువురు దుద్యాల జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్నారు. దసరా సెలవుల నేపథ్యంలో ఊరంత బతుకమ్మ



సందడిలో ఉండగా కొంత మంది పిల్లలందరు గ్రామ శివారులోని చెరువు దగ్గరికి పోయి నీటిలో ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు ఇరువురు నీటి గుంతలోకి జారుకుని మునిగిపోయారు. విషయం గమనించిన తోటి పిల్లలు కేకలు వేయ డంతో సమీపంలో ఉన్న వారు గమనించి చెరువు లోకి దూకి పిల్లలను కాపాడే ప్రయత్నం చేశారు. చాలా సేపటి తరువా త పిల్లలను బయటికి తీసు కురావడంతో ఒక అమ్మాయి మృతి చెందగా మరో అమ్మాయి కొన ఊపిరి తో కొట్టుమిట్టాడు తుండగా సిపిఆర్ చేసి కోస్గి ప్రభుత్వాస్పత్రికి తర లిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందడం జరి గిందని తెలిపారు. అయితే చెరువు ఒడ్డు న అధి కారుల నిర్లక్ష్యంతో కొంతమంది కాంట్రాక్టర్‌లు మట్టిని తీసివేయడం పెద్ద పెద్ద గుంతలు చేయడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని స్థాని కులు ఆరోపించారు. వేసవికాలంలో చెరువులో నీళ్లులేని సమయంలో ఇలాంటి ఘటనలకు పాల్పడటం జరిగిందని పేర్కొన్నారు. దీనిపై పలు మార్లు అధికారులకు వ్రాత పూర్వకం గా ఫిర్యా దులు చేసినా పట్టించుకోలేదని వాపోయారు.

## ఆది గురువు పండరీనాథ్‌కు ఘన సన్మానం

ప్రజాపక్షం/నవాబుపేట్: ఒక మనిషి పుట్టినప్ప టి నుంచి మరణించేదాకా ప్రతిక్షణం ఏదో ఒక కొత్త విషయాన్ని నేర్చుకుంటూనే ఉంటాడు. నేర్చుకొనే ప్రక్రియలో అతని వెనుక ఉండి ముందుకు నడిపించేది గురువే.. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు కలగలసిన రూపం గురువు. అందుకే మాతృదేవో భవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ: తరువాత అంతటి మహోన్నత స్థానాన్ని పొందేది గురువే.అలాంటి గురువు నవా బుపేట్ మండలంలోని అక్నాపూర్ గ్రామంలో మొట్టమొదటి గురువుగా ఎంతోమం దికి విద్యాబ్యాసం నేర్పిన పండరినాథ్ కు పూర్వ విద్యార్థులు, గ్రామ ప్రజలు గురువారం అక్నా పూర్ గ్రామంలో హనుమాన్ మందిరం దగ్గర ఘనసన్మానం చేశా రు. 42 సంవత్సరాల క్రింద తమ ఊరి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు నేడు మళ్లీ అక్నాపూర్ గ్రామానికి వస్తున్నాడని సంతోషంతో పూర్వ విద్యార్థులు బ్యాండ్ భజంత్రీలతో, పూలవాన కురిపిస్తూ, టపాసులు పేలుస్తూ ఊరంతా పండు గ వాతావరణంతో ఆధునిక గురువుకి ఘనంగా ఆహ్వానం పలికారు. పాఠశా



లలో 1972–1984 మధ్యకాలంలో విద్యాబో ధన చేసిన విశ్రాంత ఉపాధ్యాయులు యం. పండరీనాథ్ పూర్వ విద్యార్థులు వారి సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు. పుష్కర కాలం పాటు గ్రామానికి సేవలందించి ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్ది వారి జీవితాలలో వెలుగులను నింపిన మహానుభావుడని ప్రశంసిం చారు. మీరు పెట్టిన అక్షర భిక్షతోనే ఈరోజు మా ఊరిలో చాలామంది ప్రభుత్వ ఉద్యోగులుగా వ్యాపారవేత్తలుగా సంఘ సేవలో సమాజ సేవలో గుర్తింపు పొంది వివిధ రంగాలలో ఎదిగేటం దుకు బాటలు వేశారని పొగిడారు. అభిమానంతో కొందరు శిష్యులు గజమాల వేయగా మిగిలిన శిష్యులు నూతన వస్త్రములతో, బంగారు ఉంగరంతో, శాలువా పూలదండలతో సన్మానించి గురువు గారి పాదాలకు ప్రణమిల్లి వారి ఆశీ స్సులు తీసుకొని తమ అనుభవా లను పంచుకున్నారు. పండరీ నాథ్ పూర్వ విద్యార్థులు గోవిందోళ్ల నర్సింలు గౌడ్, బేగరి దేవదాస్, భానూరి నర్సిములు, గోవిందోళ్ల రమేశ్, జంగం పరమేశ, తలారి ఆశీర్వాదం, బేగరి బుచ్చయ్య, ఈదులపల్లి శ్రీనివాస్ గౌడ్, కౌకుంట్ల బందయ్యగౌడ్, పసుల లక్ష్మణ్, తలారి శివరాం, బేగరి బందయ్యలతో పాటు గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు. అంబేద్కర్ యువ జన సంఘం, ఛత్రపతి శివాజీ యువజన సంఘం, కొమురం భీమ్ యువజనసంఘం, శివ సేన యువజన సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## సిఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు

ప్రజాపక్షం/పరిగి: పరిగి నియోజకవర్గం పరిధిలోని వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఎమ్మెల్యే రామ్మోహ న్‌రెడ్డి కొడంగల్ పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దాంతి పార్థసారధి, పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ అయూబ్ డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు లు పాల్గొన్నారు.



## దెబ్బతిన్న రోడ్లకు మరమత్తులు చేసిన సిద్ది రాములు

ప్రజాపక్షం/బంట్వారం:భారీ వర్షాల కారణంగా బంట్వారం మండల కేంద్రంలో ఆర్అండ్‌బి రోడ్లు పూర్తి తెగిపోయి రోడ్లు ధ్వంసం కావడంతో, జిల్లా సంబంధిత ఆర్అండ్‌బి శాఖ దృష్టిలో ఉంచి రోజులు గడుస్తున్నా, ప్రత్యేక పాలన వ్యవస్థ, మండల నాయకులు కూడా ఏమీ పట్టనట్లు ఉంటే స్థానిక నాయకులు బంట్వారం గ్రామం చెందిన జంగం సిద్ది రాములు ముందుకు వచ్చి తన స్వంత ఖర్చులతో తోర్‌మామిడి నుండి బంట్వారం మీదుగా కోత్త ధరి నుంచి నూర్నంపల్లి వాగు వరకు మరమత్తులు చేయించారు. నాయకులు సిద్ది రాములు స్థానిక గ్రామంలో ఎవ్వరికి ఎలాంటి సమస్య వచ్చిన కూడా



నేనున్నానంటూ గ్రామస్థులకు వెన్నంటే ఉన్న వ్యక్తి సిద్ది రాములు స్వామి, గ్రామంలో నీటి సమస్య ఉందంటే తన సొంత ఖర్చులతో గ్రామస్థులకు, గ్రామ ప్రజలకు వాటర్ ట్యాంకుతో నీటిని సరఫరా చేస్తున్నారు. తనకు ఎలాంటి పాలన వ్యవస్థ లేకపోయినా ఏమీ ఆశించకుండా తన వంతు సేవ చేస్తూనే గ్రామ, మండల ప్రజల మన్ననలు పొందున్నారు.

## కన్నుల పండువుగా దుర్గామాత ఊరేగింపు

ప్రజాపక్షం/శామీర్‌పేట : తూంకుంట మున్సిపాలిటి దేవరయాంజాల్‌లో నవరాత్రి కమిటి ఉత్సవాల్లో బాగంగా తొమ్మిది రోజులు పూజలందుకున్న అమ్మవారి ఊరేగింపును కన్నుల పండవగా నిర్వహించారు. జిల్లా ఆర్‌టిఎ మెంబర్ బీమిడి జైపాల్‌రెడ్డి, మాజి ఎంపిపి నాలుక యాదగిరి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల చివరి రోజున అమ్మవారు ధరించిన చీరలను వేలం పాటలో భక్తులు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కళామండళి అధ్యక్షుడు ఎన్ఐ అశోక్, గోల్డ్ శ్రీనివాస్, హరిగోపాల్, నర్సింహారెడ్డి, శ్రీనివాస్, మాజి కౌన్సిలర్ నర్సింగరావుగౌడ్, బక్కొల యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన నవరాత్రి దుర్గమ్మ ఉత్సవాలు

ప్రజాపక్షం/మేడ్చల్ మల్కాజిగిరి : తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవర యాంజాల్‌లో దసరా సందర్భంగా నిర్వహించిన నవరాత్రి దుర్గమ్మ ఉత్స వాలు శుక్రవారం ముగిసాయి. తొమ్మిది రోజుల పాటు అమ్మవారు దర్శనమి చ్చిన వివిధ అలంకరల మధ్య భక్తులు పెద్ద సంఖ్యలో భక్తి శ్రద్దలతో పూజల్లో పాల్గొన్నారు. శుక్రవారం అమ్మవారి చీరలను వేలంపాట ద్వారా విక్రయిం చిన అనంతరం అమ్మవారిని గ్రామంలోని పలు వీధుల్లో ఊరేగింపుగా శోభా యాత్ర నిర్వహించి నిమజ్జనం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి, ఆల్వాల్ సొసైటి డైరెక్టర్ నాలుక యాదగిరి, జాతీయ కళామండలి అధ్యక్షుడు వై.అశోక్, మేడ్చల్ జిల్లా ఆర్టీఏ సభ్యులు భీమిడి జైపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, రామాలయం ధర్మకర్త హరిగోపాల్, మాజీ ధర్మకర్తలు పట్నం నర్సింహారెడ్డి, బక్కొల శ్రీనివాస్, నర్సింరావు, తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా షట్‌డౌన్ ఎందుకు? మనపై ప్రభావం ఎంత?

ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక శక్తి అయిన అమెరికా లో ఒక వింత సమస్య తరచుగా తలెత్తుతుంది. అదే ప్రభుత్వ కార్యకలాపాల నిలుపుదల లేదా షట్‌డౌన్. ఇది కేవలం తాత్కాలిక పాలనాపరమైన ఇబ్బంది కాదు. రాజకీయ నాయ కులు దేశ బడ్జెట్ విషయంలో ఒక నిర్ణయానికి రాలేకపోతే, దేశ కార్యకలాపాలే ఆగిపోయే ప్రమాదకరమైన సంక్షోభం ఇది. అమెరికాలో ప్రభుత్వ కార్యకలాపాలు సజావుగా సాగా లంటే అక్కడి పార్లమెంటు అయిన కాంగ్రెస్ ఖర్చు పెట్టడానికి చట్టపరమైన అనుమతి ఇవ్వాలి.

ఈ విధానం యాంటీడిఫిషియెన్సీ చట్టం(ఎడిఏ) అనే పాత చట్టంలో ఉంది. ఫెడరల్ ప్రభుత్వ కార్యకలాపాలకు నిధులు అందించేందుకు పార్లమెంట్ తప్పనిసరిగా ప్రతి సంవత్సరం ఒక బడ్జెట్‌ను లేదా తాత్కాలిక ఖర్చు బిల్లును ఆమోదించాలి. ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి, అంటే అక్టోబర్ 1వ తేదీలో పు, కాంగ్రెస్ ఈ నిధుల బిల్లులను ఆమోదించడంలో విఫల మైతే, ప్రభుత్వం లో అత్యవసరం కాని విభాగాల సేవలు తాత్కాలికంగా మూసివేయబడతాయి. దీనినే ప్రభుత్వ షట్ డౌన్ అంటారు.

గత దశాబ్దాలలో ఈ పరిస్థితి తరచుగా సంభవించడం పెరి గింది. ఇది ఒక సాధారణ ప్రక్రియ లోపం కాస్తా, అపారమైన నష్టం కలిగించే శక్తివంతమైన రాజకీయ అస్త్రంగా మారింది. కొన్ని నిధులను ఆమోదించి, మరికొన్నింటిని ఆమోదించక పోతే అది పాక్షిక షట్‌డౌన్ అవుతుంది. ఇది అధ్యక్షుడు ఇష్ట పూర్వకంగా తీసుకునే నిర్ణయం కాదు. బడ్జెట్ కేటాయిం పుల్లో కాంగ్రెస్ విఫలమైనప్పుడు చట్టం ప్రకారం స్వయంచా లకంగా జరిగే ప్రక్రియ ఇది. అందుకే, ఈ వైఫల్యానికి కారణం, పరిష్కారం రెండూ కాంగ్రెస్ చేతుల్లోనే ఉంటాయి. నిజాని కి, ఈ చట్టాన్ని డబ్బు వృథా కాకుండా ఉండాలనే ఉద్దే శంతో తెచ్చారు. కానీ ఇప్పుడు, రాజకీయ పార్టీలు తమ విధా నపరమైన డిమాండ్లను నెరవేర్చుకోవడానికి బడ్జెట్ ఆమో దాన్ని అడ్డుకోవడం ద్వారా దీనిని ఒక రాజకీయ ఒత్తిడి సాధ నంగా ఉపయోగిస్తున్నాయి. షట్‌డౌన్‌కు అసలు అధికారం అమెరికా రాజ్యాంగంలోని ప్రాథమిక నిర్మాణంలో ఉంది. యుఎస్ రాజ్యాంగంలోని ఆర్టికల్ I, సెక్షన్ 9, క్లాజ్ 7 ప్రకారం, 'చట్టం ద్వారా చేసిన కేటాయింపుల పర్యవసా నంగా తప్ప, ఖజానా నుండి డబ్బు తీయరాదు.' ప్రభుత్వ ఖజానాపై అంతిమ అధికా రం పూర్తిగా కాంగ్రెస్‌కే చెందు తుంది. దీని అర్థం, ప్రభుత్వ కార్యకలాపాలు సాగడానికి కాంగ్రెస్ డబ్బును ఆమోదించాలి. ఒకవేళ ఆమోదించకపోతే, చట్టబద్ధంగా కార్యకలాపాలు ఆగిపోతాయి. కాంగ్రెస్ నిధు లను ఆమోదించడంలో విఫలమైతే, చట్టాన్ని గౌరవించి, ఖర్చును ఆపడం తప్పనిసరి.

**అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం:** అమెరికా ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కాబట్టి, ఇక్కడి ఆర్థిక అనిశ్చితి వల్ల ప్రపంచ స్టాక్ మార్కెట్లు, విదేశీ మారక మార్కెట్లు, వస్తువుల మార్కెట్లలో అస్థిరత పెరుగుతుంది. అమెరికా ప్రభుత్వం తన బడ్జెట్‌ను నిర్వహించలేకపోవడం ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారుల విశ్వాసాన్ని దెబ్బతీస్తుం ది. ఇది ప్రపంచ పెట్టుబడుల ప్రవాహాన్ని తగ్గిస్తుంది. అంతేకాక, ద్రవ్యోల్బణం వంటి కీలక ఆర్థిక సమాచారాన్ని సేకరించే సంస్థలు ఆగిపోతాయి.

**మన దేశంపై ప్రభావం:** అత్యంత తక్షణ, బాధాకరమైన ప్రభావం హెచ్1బి వీసా, గ్రీన్ కార్డ్ ప్రక్రియల్లో ఏర్పడిన అంతరాయం. నిధుల కొరత కారణంగా యుఎస్ కార్మిక శాఖలోని ఫారిన్ లేబర్ సర్టిఫికేషన్ కార్యాలయం అన్ని కార్య కలాపాలను నిలిపివేస్తుంది. కొత్త హెచ్1బి వీసా పిటిషన్‌ను దాఖలు చేయడానికి లేదా ఉద్యోగాన్ని మార్చడానికి, ముందుగా లేబర్ కండిషన్ అప్లికేషన్ను డీఓఎల్ ధృవీకరిం చాలి. ఓఎఫ్ఎల్‌సీ పనిచేయకపోవడంతో కొత్త ఎల్సీలు దాఖలు చేయడానికి వీలు లేకుండా పోయింది. దీని అర్థం హెచ్1బి వ్యవస్థ నుండి అత్యధికంగా లబ్ధి పొందుతున్న నైపుణ్యం గల భారతీయ నిపుణులు వేలాది మంది అనిశ్చి తిలో చిక్కుకున్నారు. వారి ఉద్యోగ మార్పిడులు, కొత్త నియా మకాలు నిరవధికంగా ఆగిపోయాయి.

**ప్రజాస్వామ్యానికి హెచ్చరిక:** అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ అనేది రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం ఉప యోగించే ఒక ఖరీదైన ఆయుధం. దీనివల్ల వందల కోట్ల డాలర్ల నష్టం, ప్రజలకు కష్టాలు, దేశ ప్రతిష్ఠకు నష్టం తప్ప, దీర్ఘకాలికంగా పెద్దగా లాభం లేదు. ఎక్కువ మందికి ప్రయో జనం కలిగించే పెన్షన్లు, ఆరోగ్య సంరక్షణ వంటివి ఆగవు కాబట్టి, సామాన్య ప్రజలు వెంటనే ఇబ్బంది పడ రు. దీంతో రాజకీయ నాయకులకు త్వరగా రాజీ పడాల్సిన అవసరం కనిపించదు, సంక్షోభ భారం ఎక్కువగా ఉద్యోగులు, చిన్న వ్యాపారాలపై పడుతుంది.

ఈ సమస్యను సృష్టించిన కాంగ్రెస్ నాయకులు, షట్‌డౌన్ సమయంలో కూడా జీతాలు తీసుకుంటూ తమ కార్యకలాపా లను కొనసాగిస్తారు. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశం తన సొంత బడ్జెట్‌ను ఆమోదించుకోలేక పదేపదే ఇలా పాలనను స్తంభింపజేయడం ఒక విచిత్రమైన, విచారకరమైన విషయం. అమెరికా తన విశ్వసనీయతను కోల్పోవడం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మొత్తానికే మంచిది కాదు. రాజకీయ వైరుధ్యాలు సహజమే అయినప్పటికీ, దేశ అభివృ ద్ధిని, ప్రజల జీవితాలను ప్రభావితం చేసే కీలక నిర్ణయాల విషయంలో రాజీ పడటం ఎంత అవసరమో ఈ అమెరికన్ షట్‌డౌన్ స్పష్టంగా చెబుతున్న హెచ్చరిక.

# మహానగరి
గ్రేటర్ హైదరాబాద్ GREATER HYDERABAD

## మత సామరస్యానికి ప్రతీక దర్గా ఉర్సుఉత్సవాలు

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**ప్రజాపక్షం/కొందుర్గు:** మత సామరస్యానికి దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రతీక అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం కొందుర్గు మండల కేంద్రంలో ఉన్న దర్గా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొని ఛాదర్ సమర్పించి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఆధ్యాత్మిక చింతనతో ఉత్సవాలను నిర్వహించుకునేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ ఫయుం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. కార్యక్రమంలో షాద్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నేతలు రాములు గౌడ్, మల్లేష్ గౌడ్, నరేందర్, మహేందర్, బోరిగె యాదయ్య, భ్యాగరి రవి, ఎండి అజీమ్ తోపాటు మైనార్టీ నేతలు పాల్గొన్నారు.

## దుర్మార్గంపై గెలిచిన ధర్మానికి ప్రతీక దసరా పండుగ

ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** దుర్మార్గంపై గెలిచిన ధర్మానికి ప్రతీక దసరా పండుగ అని, ప్రతి ఒక్కరు ధర్మంగా నడుచుకునేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలోని జానంపేట లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో దసరా ఉత్సవాల సందర్భంగా జమ్మి చెట్టుకు పూజలు చేశారు. అనంతరం ఒకరికొకరు దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక ధోరణి ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని, క్రమశిక్షణతో ధర్మంగా నడుచుకున్నప్పుడే భవిష్యత్ బంగారుమయంగా ఉండేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుత రాజకీయాల్లో నేతలు వ్యవహరిస్తున్న తీరుపై మండిపడ్డారు. నేతలు వివిధ రంగాల్లో, హోదాల్లో పనులు చేస్తున్నా ధర్మాన్ని తప్పి వ్యవహరిస్తున్నారని వివరించారు. ధర్మాన్ని తప్పడమే కాకుండా స్వాలభం కోసం చేయరాని తప్పులు చేస్తున్నారని మండిపడ్డారు. చెడుపై మంచి విజయం సాధించిన దానికి ప్రతీక విజయదశమి వేడుకలు నిర్వహించుకుంటున్నామని గుర్తు చేశారు. అనంతరం రావణాసురుని దహన కార్యక్రమాలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మోహన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జమ్మి చెట్టు పూజా కార్యక్రమంతోపాటు రవణాసురుని దహన కార్యక్రమాన్ని వైభవంగా చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం ఏర్పడింది. డివిజన్‌లోని ఆరు మండలాల్లో దసరా పండుగ వేడుకలు కన్నుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు, మాజీ చైర్మెన్ నరేందర్, అందె బాబయ్య తోపాటు వివిధ రాజకీయ పార్టీల నేతలు, పట్టణ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, భక్తులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో దసరా ఉత్సవాలు

**ప్రజాపక్షం/కొందుర్గు:** దసరా ఉత్సవాలను మండలంలో ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులందరు ఐక్యమత్యంతో అమ్మవారికి పూజలు చేసి భక్తులు ఆధ్యాత్మిక చింతనతో భజన కార్యక్రమాలు చేపట్టారు. శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయం నుండి దేవునిగుడి వరకు ఊరేగింపుగా వెళ్ళి జమ్మిచెట్టుకు పూజలు చేసి ఒకరికొకరు దసరా శుభాకాంక్షలు తెలిపారు. గ్రామస్తులందరు సుభిక్షంగా ఉండే విధంగా చూడాలి అంటూ అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదయ్య, దేవాలయ చైర్మెన్ కృష్ణయ్య, సత్యం, బోయ శంకర్, బోయ కృష్ణ, ప్రభుదాస్, మాణెయ్య, లక్ష్మ య్య, కృష్ణయ్య గౌడ్, రామయ్య గౌడ్, వెంకటయ్య, కొమరబండ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## పోటాపోటీగా సాగిన అమ్మవారి చీరల వేలం

రూ.13లక్షలు పలికిన దుర్గామాత చీరలు



**ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్:** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో నిత్య పూజలు అందుకున్న అమ్మవారి 11చీరలకు వేలం పాటలో రూ.13లక్షలకు పైగా పలికింది. శుక్రవారం ఫరూక్‌నగర్ మండల పరిధిలోని మధురాపురం గ్రామంలోని హనుమాన్ దేవాలయం ఆవరణలో ప్రతిష్ఠించిన అమ్మవారికి 11రోజుల పాటు నిత్య పూజలు నిర్వహించారు. దసరా పండుగ రోజు దుర్గామాతకు పూజలు చేసిన కదించిన తరువాతే మరోసటి రోజు అమ్మవారి ఊరేగింపు, నిమర్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి చీరల వేలం పాటలో గ్రామంలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం, వేలం పాట పోటాపోటీగా సాగడం జరిగింది. దాంతో అమ్మవారి 11చీరలకు రూ.13లక్షలకు పైగా వేలం పాటలో భక్తులు దక్కించుకున్నారు. అమ్మవారి ఊరేగింపు భజన కీర్తనలు, ఖడ్గాలు, మహిళల నృత్యాలు, కోలాటాలతో కోలాహలంగా నిర్వహించారు. మధురాపురం గ్రామంలో విఘ్నేశ్వర స్వామి లడ్డూ రూ 12లక్షల పలుకగా అమ్మవారి చీరలు ఏకంగా రూ.13లక్షల 55వేల 149రూపాయలు పలికాయి. అదే విధంగా మండల పరిధిలోని రాయికల్ గ్రామంలో శ్రీ దుర్గామాత సేవా సమితి ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి లడ్డూ వేలం పాటలో రూ.1.70లక్షలకు నక్కల యశోద కుమారులు దక్కించుకున్నారు. 11రోజుల పాటు నిత్య పూజలు అందుకున్న అమ్మవారి లడ్డూను అందించారు.

## ప్రజా సమస్యలపై పోరాటం



**ప్రజాపక్షం/వికారాబాద్ రూరల్ :** దసరా సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షున్ని కలసి దసరా శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు గాయాజ్ , పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే నివాసనికి వెళ్లి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దసరా పండుగ అంటేనే చెడుపై మంచి సాధించడం త్వరలో మంచి రోజులుకుడా రవాలని అకాంక్షించారు. ప్రజా సమస్యలపై నిత్యం పోటరం చేస్తున్నరని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కుటుంబానికి శుభాలు కలగాలని తెలిపారు.

# ‘స్థానిక’ సమరానికి కలిసొచ్చిన పండుగలు

ఎన్నికల నోటిఫికేషన్ జారీతో పల్లెల్లో మొదలైన రాజకీయ సందడి

రిజర్వేషన్లతో కంగుతిన్న ప్రధాన పార్టీలు

ఎంపిటిసి, జడ్పిటిసిల టికెట్ల కోసం అధిష్టానం వద్దకు పరుగులు

మద్దతు కూడగట్టెందుకు విందులు, వినోదాలు

**ప్రజాపక్షం/షాద్‌నగర్:** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణకు నోటిఫికేషన్ జారీ కావడంతో రాజకీయ పార్టీల నేతలు సమరానికి సన్నద్ధమంటున్నారు. తెలంగాణ రాష్ట్ర పండుగల్లో ప్రత్యేకమైన దసరా పండుగ స్థానిక సమరానికి కలిసి వచ్చిందని చెప్పవచ్చు. ఎన్నికల బరిలో ఉండే అభ్యర్థులు స్థానికుల నుండి మద్దతు కుడగట్టేందుకు విందులు, వినోదాలు ఇస్తూ ఉత్సాహ పరుస్తున్నారు. ఈ సారి రిజర్వేషన్లు తమకు అనుకులంగా వచ్చాయి..తాను ఎన్నికల బరిలో ఉంటాను..తనకు అవకాశం ఇవ్వాలంటూ పోటీలో ఉండనున్న అభ్యర్థులు విందులు, వినోదాలతో అభ్యర్థిస్తున్నారు. ఊహించిన దానికంటే స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు భిన్నంగా రావడంతో పోటీలో ఉండాలనుకున్న అభ్యర్థులు మాత్రం కంగుతినిపోయారు. లక్షలు ఖర్చు చేసుకొని పంచాయతీల అభివృద్ధికి కృషి చేయడంతోపాటు యువజన సంఘాలను పోషించుకుంటు వస్తే చివరకు నిరాషే మిగిలిపోయిందని నేతలు చర్చించుకుంటున్నారు. కొంతమంది నాయకులు పార్టీ అధిష్టానం వద్దకు వెళ్ళి కన్నీరు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో రాజర్వేషన్లు అనుకూలంగా రాలేవని, సర్పంచ్ ఎన్నికల్లో సైతం వస్తాయని ఆశిస్తే అందులో కూడా నిరాషే మిగిలిందని నేతలు లబోదిబొమంటున్నారు. రిజర్వేషన్లు అనుకూలంగా వచ్చిన అభ్యర్థులు మాత్రం టికెట్లు పొందేందుకు పార్టీ అధిష్టానాల వద్దకు పరుగులు తీస్తున్నారు. అన్నా..ఈ సారీ నాకు అవకాశం వచ్చింది..నేను పోటీ చేస్తాను..నాకు టికెట్ ఇవ్వండి అంటూ నేతలు అధిష్టానాల ముందు అభ్యర్థిస్తున్నారు.




అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి, బిఎస్పీ, సిపిఐ, సిపిఎం పార్టీలకు చెందిన నేతలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. స్థానిక సమరానికి రాష్ట్ర ఎన్నికల కమీషన్ సమరశంఖం పురించడంతో నేతలు పార్టీ అధిష్టానం చర్చల్లో బిజిబిజిగా ఉండిపోతున్నారు. మరోవైపు అధికారులు పోలింగ్ బూత్‌ల వారిగా ఓటర్ల జాబితాను సిద్ధం చేసుకుంటూ సిబ్బంది ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. రియల్ ఎస్టేట్ పూర్తిగా పడిపోవడం, వ్యాపారాలు అంతంత మాత్రంగానే ఉండటంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు నేతలు పెద్దగా ఉత్సాహం చూపించడం లేదన్నట్లు తెలుస్తోంది. ఆశలు పెట్టుకున్న నేతలకు రిజర్వేషన్లు అనుకూలంగా రాలేవు..ఆశలు పెట్టుకొని నేతలకు రిజర్వేషన్లు అనుకూలంగా రావడంతో పంచాయతీల్లో ఉత్సాహం కాస్తా తగ్గిపోతుంది. దాంతో తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తులకు ఎన్నికల బరిలో దించేందుకు సిద్ధమవుతున్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మొత్తం 62ఎంపిటిసి స్థానాలు ఉండగా అందులో మూడు ఎంపిటిసి స్థానాలు కొత్తూరు మున్సిపాలిటిలో విలీనం అయ్యాయి. మిగిలిన 59ఎంపిటిసి స్థానాలతోపాటు ఆరు జడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు మండల పరిషత్ అధికారులు పనులు మొదలు పెట్టారు.

### షాద్‌నగర్ డివిజన్‌లో ఎంపిటిసి స్థానాలు 62

షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మొత్తం 62ఎంపిటిని స్థానాలు ఉన్నాయి. కొత్తూరు ఉమ్మడి మండలంలో మొత్తం 14ఎంపిటిసి స్థానాలు మండగా మండలాల విభజన నేపథ్యంలో కొత్తూరు మండలానికి 5ఎంపిటిసి స్థానాలు, నందిగామ మండలానికి 9ఎంపిటిసి స్థానాలను కేటాయించారు. కొత్తూరు మండల కేంద్రాన్ని మున్సిపాలిటిగా ఏర్పాటు చేయడంతో మూడు గ్రామ పంచాయతీలతోపాటు మూడు ఎంపిటిసి స్థానాలను విలీనం చేశారు. దాంతో తొమ్మిది ఎంపిటిసి స్థానాలకు గాను 5 ఎంపిటిసి స్థానాలు ఉన్నాయి. ఫరూఖ్‌నగర్ మండలంలో 16ఎంపిటిసి స్థానాలు, కేశంపేటలో 12ఎంపిటిసి స్థానాలు, కొందుర్గులో 8 ఎంపిటిసి స్థానాలు, జిల్లేడు చౌదరిగూడలో 9 ఎంపిటిసి స్థానాలు ఉన్నాయి. డివిజన్‌లోని ఆరు మండలాల్లో మొత్తం 268 పోలింగ్ కేంద్రాలు ఉండగా 57సమస్యత్మకమైన పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని షాద్‌నగర్ ఆర్‌డిఓ ఎన్.సరిత తెలిపారు. అదనంగా 40పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, మొత్తం 308పోలింగ్ కేంద్రాలకు గాను బిఎల్‌ఓలను నియమించినట్లు వివరించారు. 112రెవిన్యూ గ్రామ పంచాయతీలు, 152గ్రామ పంచాయతీలు ఉన్నాయని, మొత్తం ఓటర్లు 243260 ఉన్నారని, స్త్రీలు 121976, పురుషులు 121271, థర్డ్ జండర్ 13 మంది ఉన్నారని వివరించారు. ఫరూఖ్‌నగర్ మండలంలో కొత్తగా 54మంది ఓటర్లు, నందిగామ మండలంలో కొత్తగా 62మంది తమ ఓటు హక్కును చేర్చుకున్నట్లు తెలిపారు.

### రెండో విడతలో షాద్‌నగర్ డివిజన్ స్థానిక ఎన్నికలు : ఆర్‌డిఒ సరిత

స్థానిక సంస్థల ఎన్నికలు రెండో దశలో షాద్‌నగర్ డివిజన్ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ఆర్‌డిఓ సరిత వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వివిధ ప్రభుత్వ శాఖ సమన్వయంతో పని చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈనెల 13న నామినేషన్ల స్వీకరణ, 16న నామినేషన్ల పరిశీలన, 17న నామినేషన్ల అభ్యంతరాల స్వీకరణ, 18న నామినేషన్ల ఉపసంహరణ, 19న పోటీలో ఉండే అభ్యర్థుల పేర్ల ప్రకటన, 27న పోలింగ్ నిర్వహించడం తోపాటు మధ్యాహ్నం నుండి ఓట్ల లెక్కింపు ఉంటుందని వివరించారు. గతంలో ఉన్న ఓటర్లతోపాటు కొత్తగా కొంతమంది ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకున్నారని, ఒక్కొక్క పోలింగ్ బూత్‌కు కనీసం 1200ఓట్లు ఉండే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. ఓటర్ల తాకిడిని బట్టి పోలింగ్ కేంద్రాల సంఖ్యను సైతం పెంచడం జరిగిందని, ముందుగా ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు ప్రభుత్వం నిర్వహించాలని ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసిందని పేర్కొన్నారు. ఎక్కడ ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకొకుండా ఉండేందుకు పోలీసుల సహకారంతో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పోలింగ్ బూత్‌ల వారిగా సిబ్బంది సైతం నియమించడం జరిగిందని, వారికి ఎన్నికల నిర్వాహణపై శిక్షణ తరగతులు నిర్వహించినట్లు వివరించారు. ప్రణాళిక బద్ధంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, ఎన్నికల సంఘం అదేశాల మేరకు ముందుకు వెళ్ళడం జరుగుతుందని పేర్కొన్నారు.

## పేదలకు వైద్యసేవలు అందించాలన్నదే లక్ష్యం



ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**ప్రజాపక్షం/షాద్‌నగర్:** గ్రామీణ పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అంధించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శంషాబాద్ లిమ్స్ ఆసుపత్రి అధినేత రామరాజు షాద్‌నగర్ ఆసెంబ్లీకి అంధించిన నాలుగు ఉచిత అంబులెన్స్‌లను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. లిమ్స్ ఆసుపత్రి అదినేత రామరాజును శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో ఎక్కడ ఏ వైద్య సమస్య వచ్చినా అక్కడికి ఈ ఉచిత అంబులెన్స్‌లు వెళ్ళి వైద్య సేవలు అంధించే విధంగా చర్యలు తీసుకుంటామని వివరించారు. మనిషికి ప్రాణం కంటే విలువైంది ఏమి లేదని, ఆ ప్రాణాలను కాపాడేందుకే ఈ అంబులెన్స్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. త్వరలోనే పేదలకు వంద పడకల ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకురానున్నట్లు వివరించారు. కార్పోరేట్‌కు ధీటుగా అత్యాధునిక హంగులతో ప్రభుత్వ కమ్యూనిటి ఆసుపత్రిని ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు. షాద్‌నగర్ డివిజన్‌లోని కొందుర్గు, జిల్లేడు చౌదరిగూడ, కొత్తూరు, నందిగామ మండలాలకు రెండు అంబులెన్స్‌లను ఇవ్వడం జరుగుతుందని, ఫరూఖ్‌నగర్, కేశంపేట మండలాలకు మరో రెండు అంబులెన్స్‌లను అంధించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎలాంటి ఖర్చులు లేకుండా ఒక్క ఫోన్ చేస్తే మీ ఇంటి ముందుకు అంబులెన్స్ రావడమే కాకుండా మీకు ఇష్టం వచ్చిన ఆసుపత్రికి తీసుకు వెళ్ళడం జరుగుతుందని వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. లిమ్స్ ఆసుపత్రి అధినేత రామరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను విస్తృతం చేయాలన్న ఎమ్మెల్యే ఆలోచనకు తాను ఆకర్షితులై ఉచితంగా నాలుగు అంబులెన్స్‌లను అంధించడం జరిగిందని వివరించారు. వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే కాకముందు నుండే శంషాబాద్ లిమ్స్ ఆసుపత్రిలో ఎంతోమంది పేదలకు వైద్యసేవలు అంధించారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను తనవంతు సహాయ సహకారం ఎల్లపుడు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ బాబర్‌ఖాన్, డైరెక్టర్ కరుణాకర్, మాజీ చైర్మెన్ విశ్వం, నేతలు బస్వం, చెంది తిరుపతి రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఇబ్రహీం, ఖదీర్, సూర్యప్రకాష్, పెంటయ్య, లింగారెడ్డిగూడ అశోక్, మాణిక్యం, సత్తయ్య, దిలీప్, అర్జున్ లక్ష్మ ణ్‌లు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో వ్యాపారరంగాల్లో రాణించాలి

ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి

**ప్రజాపక్షం/ఫరూఖ్‌నగర్:** యువత స్వయం ఉపాధి, వ్యాపార రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి సూచించారు. శుక్రవారం పట్టణంలోని మహబూబ్‌నగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన హైదరాబాద్ మీల్స్, బిర్యానీ సెంటర్‌ను ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎవరో వస్తారని..ఎదో చేస్తారని ఆశించకుండా స్వయం ఉపాధి, వ్యాపార రంగాల్లో రాణించి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. ఆర్థికంగా రాణించడంతోపాటు సమాజ అభివృద్దిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నేటి సమాజంలో యువతకు మొదటి ప్రాధాన్యత ఉందని, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రేటికల్ నందీశ్వర్, ఈశ్వర్‌రాజు, నేతలు సుధీర్, శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ చంద్రశేఖర్, పల్లె రఘుపతిరెడ్డి, నక్కల వెంకటేష్ గౌడ్, శేరి శ్రీనివాస్ రెడ్డి, నరేష్, జయంత్‌రెడ్డి, దినేష్ సాగర్, అల్లాడ శేఖర్, సుధాకర్, భీమారం రాఘవేందర్ గౌడ్, కన్నా రమేష్,బాల్‌రాజ్, కృష్ణ, ప్రశాంత్ గౌడ్, మల్లేషలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కావాలన్న కోరిక ఇంకా తీరలేదు

పెదనాన్న స్ఫూర్తితో రాజకీయల్లోకి వచ్చా..

వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గురు సమానులు

రాష్ట్ర పట్టణ ఆర్థిక, మౌలిక సదుపాయల అభివృద్ధి సంస్థ చైర్మన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి

ప్రజాపక్షం/రంగారెడ్డి : ‘పెద్దనాన్న స్ఫూర్తితో రాజకీయల్లోకి వచ్చా, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గురుసమానులు.. నా జీవితం ప్రజల సేవకే అంకితం, ఎమ్మెల్యే కావాలన్న నా కోరిక ఇంకా తీరలేదు’ అని రాష్ట్ర పట్టణ ఆర్థిక, మౌలిక సదుపాయల అభివృద్ధి సంస్థ చైర్మన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి అన్నారు.

శుక్రవారం ఆయన "ప్రజాపక్షం"తో మాట్లాడుతూ మాది సరూర్‌నగర్ మండలం జిల్లేలగూడ. తల్లిదండ్రులు చల్లా లక్ష్మి, పాపిరెడ్డి. వ్యవసాయ నేపథ్యం ఉన్న కుటుంబం మాది. నాన్న ఎక్కువగా కూరగాయలు పంటలు పండించే వారు. నేను కూడా సమయం ఉన్నపుడు పొలానికి వెళ్లి పనులు చేసేవాడిని. పెద్దనాన్న చల్లా లింగారెడ్డి స్ఫూర్తితో రాజకీయాలోకి వచ్చాను. కాంగ్రెస్ పార్టీ కోసం సుదీర్ఘకాలం గా పనిచేస్తున్నా, ఎమ్మెల్యే కావాలన్న నా కోరిక ఇంకా తీరలేదు. రాజకీయ గురువులలో మొదటగా మా పెద్దనాన్న.. ఆ తర్వాత వైఎస్ఆర్ అని వివరించారు.

### గుడి, బడి కట్టించా..

‘జిల్లేలగూడ ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి వరకు చదువుకున్నాను. తర్వాత 5 నుంచి 7వ తరగతి వరకు చంపాపేట్, 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు సరూర్‌నగర్ జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో చదువుకున్నాను. ఇంటర్మీడియట్ బొగ్గుల కుంటలోని ప్రగతి విద్యాలయంలో పూర్తి చేశాను. హైదరాబాద్‌లోని విద్యానగర్ రాంచంద్ర కాలేజీలో చదివాను. సొంతూరు జిల్లేలగూడలో గుడి, బడిని సొంతంగా నిర్మించాను. నేను చదువుకున్న స్కూల్ శిథిలావస్థకు చేరడంతో సొంత డబ్బులు ఖర్చుపెట్టి నిర్మించాను. స్కూల్కు పెద్దనాన్న చల్లా లింగారెడ్డి పేరు పెట్టాను. రూ.1.20 లక్షలు ఖర్చు పెట్టి విద్యార్థులకు బెంచీలు చేయించాము. అదేవిధంగా వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని పునఃనిర్మించాం. నేను నమ్మిన సిద్ధాంతం చదువు ఎంతో ముఖ్యం. ప్రతి ఒక్కరూ చదువుకోవాలి. నాల్గవ తరగతి వరకు ఉన్న మా ఊరు స్కూల్ ను పదో తరగతి వరకు అప్ గ్రేడ్ చేయించాను. జిల్లాలోనే మోడల్‌గా తీర్చిదిద్దాం’ అని చల్లా స్పష్టం చేశారు.

### పెదనాన్న స్ఫూర్తితో రాజకీయల్లోకి..

మా పెద్దనాన్న సర్పంచ్‌గా ఉన్నప్పుడు ఎక్కువగా ఆయన దగ్గరే సమయం గడిపేవాడిని. కాలేజీ స్థాయిలో ఎన్ఎస్‌యుఐలో క్రీయాశీలకంగా పనిచేశాను. విదార్థి సంఘం ఎన్నికల్లో పోటీచేసి గెలిచాను. మా నాన్న, తాతలు కూడా కాంగ్రెస్‌లో ఉండేవారు. మా పెద నాన్న స్ఫూర్తితో నేను రాజకీయాల్లో అడుగుపెట్టాను. 1988లో మొదటిసారిగా జిల్లేలగూడ పంచాయితీ వార్డు సభ్యుడి గా పోటీ చేసి విజయం సాధించాను. 1995లో ఉప సర్పంచ్ అయ్యాను. అప్పట్లో గ్రామ సర్పంచ్‌పై కేసు నమోదు కావడంతో.. నేను ఇంచార్జ్ సర్పంచ్‌గా పనిచేశాను. 2001లో సరూర్‌నగర్ మండల జడ్‌పిటిసి గా, అదే సమయంలో జడ్‌పి వర్కింగ్ కమిటీ సభ్యుడిగా కొనసాగాను. ఇటు ప్రజా ప్రతినిధిగా ఉంటూ.. ఎన్ఎస్‌యుఐ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశాను. 1988–1995 వరకు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగాను. 1995 నుంచి 2001 వరకు సరూర్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా, 2001 నుంచి 2007 వరకు మలక్‌పేట్ బిబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, 2007–2018 వరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పని చేశాను. ఒకసారి డిసిసి అధ్యక్షుడిగా విజయవంతంగా నిర్వహించాను. మరోసారి అధిష్టానం అవకాశం కల్పించింది. దీంతో రెండో సారి రంగారెడ్డి డిసిసి అధ్యక్ష ఛాన్స్ వచ్చింది. ప్రస్తుతం డిసిసి అధ్యక్షుడిగా కొనసాగుతున్నాను. నా జీవితం ప్రజలకే అంకితం. పిలుస్తే పలుకుతా. ప్రజలకు సేవ చేయడమే నా ధ్యేయం.



### బెస్ట్ జడ్‌పిటిసిగా అవార్డు

సరూర్‌నగర్ జడ్‌పిటిసిగా మండలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాను. నా సేవలను గుర్తించి ప్రభుత్వం ఉత్తమ జడ్‌పిటిసిగా అవార్డు అందజేసింది. జిల్లాలో నా ఒక్కడికే ఈ అవార్డు దక్కింది. వైఎస్సార్ చేతుల మీదుగా ఈ అవార్డును గాంధీ భవన్‌లో అందుకున్నాను.

### మా గ్రామం నుంచే ‘జన్మభూమి’

నేను ఉప సర్పంచ్‌గా ఉన్నప్పుడు రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉంది. చంద్రబాబు నాయుడు సిఎంగా ఉన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా అత్యధికంగా రూ.80 లక్షలు కంట్రిబ్యూషన్ చెల్లించి గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలను నిర్మించడం జరిగింది. అప్పటి ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని ముందుగా జిల్లేలగూడ నుంచి ప్రారంభించారు. వైఎస్సార్ సర్కార్ అధికారంలోకి వచ్చాక మొదటిసారిగా మెట్రోవాటర్‌ను గ్రామానికి తెప్పించాను.

# రీల్



'మన శంకరవరప్రసాద్ గారు'లో

## మీసాల పిల్ల

మెగాస్టార్ చిరంజీవి తాజాగా నటిస్తున్న చిత్రం 'మన శంకరవ ప్రసాద్ గారు'.ఇందులో చిరంజీవి సరసన నయనతార హీరోయిన్ గా నటిస్తోంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలోని మీసాల పిల్ల అనే ప్రోమోను విడుదల చేశారు. దసరా సందర్భంగా మేకర్స్ ఫస్ట్ సింగిల్ 'మీసాల పిల్ల' ప్రోమో కోసం స్పెషల్ కాన్సెప్ట్ డిజైన్ చిరంజీవి అభిమానులను ఆకట్టుకుంటోంది. ఈ సినిమా 2026లో సంక్రాంతి పండుగ సందర్భంగా థియేటర్లలోకి రానుంది.

## శశిరేఖగా.. నయనతార




చిరంజీవి హీరోగా నటిస్తున్న మన శంకరవ ప్రసాద్ గారు సినిమాలో నయనతార శశిరేఖ పాత్రను పోషిస్తున్నారు. అత్యంతం వినోదాత్మకంగా సాగె ఈ చిత్రంలో శశిరేఖ పాత్ర కథలో చాలా కీలమైందని దర్శకుడు అనిల్ రావిపూడి అంటున్నారు. శశిరేఖ పాత్రకు సంబధించిన ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. శశిరేఖ గా మ్యాగ్నిఫిసెంట్ నయనతారను పరిచయం చేస్తూ, మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. పసుపు రంగు చీరలో మెరిసిపోతూ కనిపించిన ఆమె లుక్ అదిరిపోయింది. ముత్యాల హారం, సంప్రదాయ గాజులతో, చేతిలో నలుపు రంగు హ్యాండిల్‌తో ఉన్న గొడుగును పట్టుకొని, ఫెస్టివల్ వైబ్ కనిపించిన ఈ లుక్ శశిరేఖ పాత్రకు గొప్ప సొగసుని తీసుకొచ్చింది.నయనతార పాత్ర కథలో చాలా కీలకంగా ఉండబోతోంది. ఆసక్తికరమైన విషయం ఏంటంటే, సాధారణంగా సినిమా ప్రమోషన్లకు దూరంగా ఉండే నయన్, ఈ చిత్ర ప్రచార కార్యక్రమాల్లో మొదటి నుంచే చురుకుగా పాల్గొంటున్నారు.






## 24న బాలకృష్ణ 111వ సినిమాకు ముహూర్తం

'వీరసింహ రెడ్డి' తర్వాత బాలకృష్ణ గోపీచంద్ మలినేనితో కలిసి చేస్తున్న రెండవ చిత్రం షూటింగ్ ఈనెల 24న ప్రారంభించడానికి ముహూర్తం ఖరారయింది. ఈ సినిమాను నిర్మాత వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. నందమూరి బాలకృష్ణ కేరీలో ఇది 111వ సినిమాగా వృద్ధి సినిమాస్ బ్యానర్ పై నిర్మించనున్నారు. దర్శకుడు గోపీచంద్ మలినేని హిస్టారికల్ ఎపిక్ జానర్‌లో సినిమా చేస్తున్నారు. కమర్షియల్ గా బ్లాక్‌బస్టర్‌లను అందించడంలో పేరుగాంచిన గోపీచంద్ మలినేని ఇప్పుడు నందమూరి బాలకృష్ణను ఇంతకు ముందు ఎప్పుడూ చూడని అవతార్‌లో చూపించే కథనాన్ని రూపొందిస్తున్నారు. గొప్ప చారిత్రక నేపథ్యంలో ఉండబోతోంది. ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ చివరి దశలో వుంది.

## శ్రీవిష్ణు కొత్త చిత్రం షురూ



హిలేరియస్ బ్లాక్‌బస్టర్ 'సామజవరగమన'ను అందించిన తర్వాత శ్రీ విష్ణు, దర్శకుడు రామ్ అబ్బరాజు మరోసారి కొత్త సినిమా ప్రారంభించారు. మైత్రి మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. దసరా పండుగ రోజు జరిగిన ఈ చిత్ర ప్రారంభోత్సవంలో ముహూర్తపు సన్నివేశానికి సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ క్లాప్ కొట్టారు. స్క్రిప్ట్‌ను నారా రోహిత్‌తో కలిసి నిర్మాతలకు అందజేశారు. నరేష్, వెన్నెల కిషోర్, సుదర్శన్, దర్శకులు వివేక్ ఆత్రేయ, హసిత్ గోలి కూడా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.సామజవరగమనకి పని చేసిన రైటర్స్ భాను భోగవరపు, నందు సావిరిగణ మరోసారిఈ సినిమాకు స్క్రిప్ట్ రాస్తున్నారు. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## 31న థియేటర్లలో 'మాస్ జాతర'




రవి తేజ హీరోగా నటించిన తాజా చిత్రం 'మాస్ జాతర ' అక్టోబర్ 31న విడుదల సిద్ధమవుతోంది. విడుదల తేదీ ప్రకటన సందర్భంగా రవితేజ, హైపర్ ఆదిలపై చిత్రీకరించిన ఒక సరదా వీడియోను చిత్ర బృందం విడుదల చేసింది. ఆ వీడియోలో హైపర్ ఆది 2025 సంక్రాంతి, వేసవి సెలవులు, వినాయక చవితి అంటూ పలుమార్లు సినిమా వాయిదా పడటాన్ని సరదాగా ఎగతాళి చేయగా.. ఆలస్యానికి గల కారణాలపై రవితేజ అంతే చమత్కారంగా స్పందించారు. రవితేజ అంటేనే సందడి కాబట్టి ఈ సినిమా ఆహ్లాదకరమైన, వినోదాత్మక శైలిని ఈ వీడియోలో చూపించారు. ఈ చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటిస్తున్నారు.



## నాని-సుజిత్ కొత్త సినిమా షూటింగ్ ప్రారంభం

తెలుగు తెరపై ప్రత్యేకమైన కథలతో తనకంటూ ఓ బ్రాండ్‌ను సృష్టించుకున్న హీరో నాని. దసరా సినిమా దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో ది ప్యారడైస్ సినిమా చేస్తుంటే ఓజీ సినిమా దర్శకుడు సుజిత్ తో కొత్త సినిమా షూటింగ్ ప్రారంభించారు. దసరా సందర్భంగా రామానాయుడు స్టూడియోలో జరిగిన నాని 43వ చిత్రం ప్రారంభోత్సవంలో హీరో వెంకటేష్ క్లాప్ కొట్టారు. నాని తండ్రి రాంబాబు ఘంటా కెమెరా స్విచ్ ఆన్ చేయగా, నాని, నిర్మాత వెంకట్ బోయనపల్లి కలిసి స్క్రిప్ట్‌ను దర్శకుడు సుజీత్‌కి అందించారు. ఫస్ట్ షాట్‌కి దర్శకులు రాహుల్ సంకృత్యాన్, శ్రీకాంత్ ఒదెల, శౌర్యువ్ కలిసి గౌవర దర్శకత్వం వహించారు. ఈ వేడుకకు దర్శకుడు రామ్ జగదీష్, నిర్మాత సుధాకర్ చెరుకూరితో పాటు పరిశ్రమలోని ప్రముఖులు హాజరయ్యారు. నిహారిక ఎంటర్టైన్మెంట్, యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఈ సినిమాను నిర్మాత: వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్నారు.



## ఓజీ సీక్వెల్ చేస్తున్నాం

### విజయోత్సవ వేడుకలో పవన్ కళ్యాణ్

పవన్ కళ్యాణ్ కెరీర్‌లోనే అత్యధికంగా వసూలు చేసిన సినిమా ఓజీ. రెండు వందల కోట్ల క్లబ్ లో చేరిన సందర్భంగా విజయోత్సవ వేడుకను నిర్వహించారు. ఈ వేడుకలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఓజీ సినిమా అనేది మా అందరికి చాలా చక్కటి అనుభూతి. చాలా అరుదుగా సినిమాలు హిట్ అవుతూ ఉంటాయి, గ్రేట్ కలెక్షన్స్ వస్తుంటాయి. అలాంటి ఒక సినిమా సుజిత్ ద్వారా నాకు రావడం. దానికి తమన్ జీవం పోయడం చాలా సంతోషంగా ఉంది. ఈ తరం వాళ్ళకి అర్థం అయ్యే కథే ఓజీ సినిమా అని. కొన్ని సార్లు సుజిత్ లో నన్ను నేను చూసుకుంటా. ఎందుకు అంటే కొన్ని సార్లు మనం చెప్పాలి అనుకున్నది చెప్పలేకపోవచ్చు, కానీ చేసి చూపించగలం అని నేను బాగా నమ్ముతా. అది సుజిత్‌లో నాకు కనిపించింది. అందుకే సుజిత్ కి నేను ఒక మాట ఇచ్చాను. ఓజీ సీక్వెల్ గానీ, ప్రీక్వెల్ గానీ మనం చేస్తున్నాం అని. ఒక ఫ్లాప్ సినిమా ఎంత నిరుత్సాహ పరుస్తుందో నాకు తెలుసు. కానీ ఓజీ సినిమా నాకు మళ్లీ సినిమా చేయాలి అనే బలాన్ని ఇచ్చింది. కాబట్టి నాకు ఉన్న సమయం లో ఓజి యూనివర్స్ కంటిన్యూ చెయ్యాలి అనుకుంటున్నాను. ముఖ్యంగా తమన్ ఇచ్చిన సంగీతం నన్ను తమ్ముడు సినిమా రోజులకి తీసుకువెళ్లింది. ఓజీ యూనివర్స్ లో భాగం అయిన ప్రతి ఒకరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు అన్నారు.ఈ కార్యక్రమంలో దర్శకుడు సుజిత్, నిర్మాత డీవీవీ దానయ్య, హీరోయిన్ ప్రియాంక మోహన్, సంగీత దర్శకుడు థమన్ తదితరులు పాల్గొన్నారు.



## 10న 'అరి' విడుదల

ఆర్వీ సినిమాస్ పతాకంపై రామిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి (ఆర్‌వీ రెడ్డి) సమర్పణలో శ్రీనివాస్ రామిరెడ్డి, డి.శేషురెడ్డి మారంరెడ్డి, నాయుడు నిర్మిస్తున్న సినిమా 'అరి'. లింగ గుబపనేని సహ నిర్మాతగా గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి 'మై నేమ్ ఈజ్ నో బడీ' అనేది ఉపశీర్షిక. వినోద్ వర్మ, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'పేపర్ బాయ్' చిత్రంతో ప్రతిభావంతమైన దర్శకుడుగా పేరు తెచ్చుకున్న జయశంకర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న 'అరి' సినిమాను ఏషియన్ సురేష్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా ఈ నెల 10వ తేదీన థియేటర్‌లో విడుదలచేస్తునట్టు నిర్మాతలు ప్రకటించారు.

---

## దుర్గా విగ్రహ నిమజ్జనంలో అపశృతులు

### మధ్యప్రదేశ్‌లో 11మంది.. ఉత్తర ప్రదేశ్‌లో ఆరుగురు మృతి పలువురు గల్లంతు.. కొనసాగుతున్న సహాయక చర్యలు

**ఆగ్రా/ఇండోర్:** దసరా నవరాత్రులు ముగిసిన తర్వాత, దుర్గా విగ్రహ నిమజ్జన కార్యక్రమాల్లో అపశృతులు చోటు చేసుకున్నాయి. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో తొక్కిసలాటలు, స్వల్పగాయాలు నమోదయ్యాయి. అయితే, మధ్యప్రదేశ్‌లో 11 మంది, ఉత్తర ప్రదేశ్‌లో ఆరుగురు మృతి చెందగా, పలువులు గల్లంతయ్యారు. వారి ఆచూకీ కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. సంఘటన చోటు చేసుకొని గంటలు గడుస్తున్న కొద్దీ, మృతుల సంఖ్య పెరిగే అవకాశాలు అధికమవుతున్నాయి. మధ్యప్రదేశ్‌లో గిరిజన జనాభా ఎక్కువగా ఉండే ఖాండ్వా జిల్లా పదల్పదా గ్రామంలో దుర్గ విగ్రహాన్ని నిమజ్జనానికి తీసుకెళుతుండగా, వారి వాహనం ఒక సరస్సులోకి దూసుకెళ్లడంతో 11 మంది మృతి చెందారు. వీరిలో 8 మంది మైనర్లు ఉన్నారు. మరికొందరు గల్లంతైనట్టు సమాచారం. కాగా, ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా జిల్లా ఖైరాగఢ్ ప్రాంతంలోని ఉటంగన్ నదిలో నిమజ్జనం కోసం ప్రయత్నిస్తుండగా, కొంతమంది యుకులు నీటి ప్రవాహానికి కొట్టుకుపోయారు. ఘటనా స్థలానికి కొంత దూరంలో ఆరు మృత దేహాలను కనుగొన్నారు. గల్లంతైన వారి కోసం గాలిస్తున్నారు. స్థానికుల వివరాల ప్రకారం, మహిళలు నది కట్ట వద్దే నిలిచి, యువకులు విగ్రహాల నిమజ్జన కోసం లోతైన నీటిలోకి వెళ్లారు. ప్రవాహం తీవ్రంగా ఉండటంతో ఒకేసారి 8 మందికి పైగా యువకులు నీటిలో కొట్టుకుపోయారు. వేరొకచోట ప్రత్యక్షంగా 5 మంది యువకులు కూడా యమునా నదిలో నిమజ్జనం సందర్భంగా ప్రమాదానికి గురయ్యారు. గోతకులు పోలీస్ అధికారులకు సహాయంగా రంగంలోకి దిగారు.

## మూడేళ్ల బాలిక హత్యకు ప్రయత్నించిన టెక్సాస్ మహిళకు ఐదేళ్ల జైలు

**యూలెస్ (టెక్సాస్):** మూడేళ్ల ముస్లిం బాలికను హత్య చేయడానికి ప్రయత్నించిన ఎలిజబెత్ ఊల్ఫ్ అనే మహిళకు కోర్టు 5 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. రాయిటర్స్ కథనాన్ని అనుసరించి, 2024 మే మాసంలో పాలస్తీనియన్-అమెరికన్ ముస్లిం బాలికను నీళ్లలో ముంచి హత్యచేయడానికి ప్రయత్నించిందని ఆమెపై కేసు నమోదైది. దీనిని జాతి వివక్షతో కూడిన చర్యగా పోలీసులు ఎఫ్ఐఆర్‌లో అభివర్ణించారు. సిబిఎస్ న్యూస్, ఫోర్ట్ వర్త్ స్టార్‌టెలిగ్రామ్ ఉదహరించిన కోర్టు రికార్డులను అనుసరించి 43 ఏళ్ల ఊల్ఫ్ తన నేరాన్ని అంగీకరించింది. విచారణలు, హత్యాయత్నం, పిల్లవాడిని గాయపరిచినందుకు నేరాన్ని అంగీకరించిన తర్వాత న్యాయమూర్తి ఆండీ పోర్టర్ ఎలిజబెత్ ఊల్ఫ్ (43) కు శిక్ష విధించినట్లు చూపించాయి. ఇల్లినాయిస్‌లో 6 ఏళ్ల బాలుడిని కత్తితో పొడిచి చంపడం, టెక్సాస్‌లో వ్యక్తిని చంపడం, కాలిఫోర్నియాలో పాలస్తీనా అనుకూల నిరసనకారులపై హింసాత్మక మూక దాడి వంటి ఇటీవలి ఘటనలు ముస్లిం వ్యతిరేక పక్షపాత ఆందోళనలను రేకెత్తిస్తున్నాయి.

## 'బిహార్ ఎన్నికలే' లక్ష్యం!

(మొదటి పేజీ తరువాయి)

టూరిజం ఉన్నాయి. జాతీయ విద్యావిధానం 2020, సిబిఎస్ఇ పాఠ్యాంశాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్ట్ పరిశ్రమకు సంబంధించిన అభ్యాసాన్ని అందించడానికి ఉపాధికి ముందస్తు పునాదిని సృష్టించడానికి 1200మంది వృత్తి ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తుంది. ఈ కార్యక్రమం ప్రత్యేక ప్రాధాన్యత బిహార్‌లోని పరివర్తన ప్రాజెక్ట్‌లపై ఉంటుంది. ఇది రాష్ట్ర గొప్ప వారసత్వాన్ని, యువత జనాభాను ప్రతిబింబిస్తుందని ప్రకటన తెలిపింది. బిహార్‌లో పునరుద్ధరించబడిన 'ముఖ్యమంత్రి నిశ్చయ స్వయం సహాయత భట్ట యోజన'ను ప్రధానమంత్రి మోదీ ప్రారంభించనున్నారు. దీనికింద ప్రతీ సంవత్సరం 5 లక్షల మంది గ్రాడ్యుయేట్లు ఉచిత నైపుణ్యశిక్షణతోపాటు రెండేళ్లపాటు నెలవారీ రూ. 1,000 అలవెన్స్ పొందుతారు. ఉన్నత విద్య ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గించడం ద్వారా రూ.4లక్షల వరకు వడ్డీలేని రుణాలను అందించే పున:రూపకల్పన చేయబడిన 'బిహార్ స్టూడెంట్ క్రెడిట్ కార్డు పథకాన్ని' కూడా మోదీ ప్రారంభిస్తారు. ఈ పథకం కింద ఇప్పటికే 3.92లక్షలకు పైగా విద్యార్థులు రూ.7,880 కోట్లకు పైగా రుణాలు పొందారు. రాష్ట్రంలో యువత సాధికారికతనను మరింత బలోపేతం చేస్తూ 18నుంచి 45సంవత్సరాల మధ్య వయసు గల వారి కోసం ఏర్పాటు చేసిన చట్టబద్ధమైన కమిషన్ బిహార్ యువ ఆయోగ్‌ను మోదీ అధికారికంగా ప్రారంభిస్తారని, రాష్ట్ర యువ జనాభా సామర్థ్యాన్ని వినియోగించుకునేందుకు ఈ కమిషన్ ఉపయోగపడుతుందని తెలిపింది. ఎన్నికలు జరుగనున్న బిహార్, కేంద్రం, రాష్ట్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వాల అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కేంద్రంగా ఉన్నది. ప్రధానమంత్రి ప్రారంభించే మరో బిహార్ ప్రాజెక్ట్ జన్ నాయక్ కర్పూరి ఠాకూర్ సిల్క్‌యూనివర్సిటీ, ఇది ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వ శ్రామిక శక్తిని సృష్టించడానికి పరిశ్రమ ఆధారిత కోర్సులు, వృత్తి విద్యను అందించడానికి ఊహించబడింది. ఉన్నత విద్యామార్గాలను మెరుగుపర్చాలనే దృక్పథంతో జాతీయ విద్యావిధానం 2020ను ముందుకు తీసుకెళ్లి పిఎంయుఎస్‌హెచ్‌ఎ (ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్ష అభియాన్) మాధేపురాలోని భూపేంద్ర నారాయణ్ మండల్ విశ్వవిద్యాల యం, చాప్రాలోని జైప్రకాష్ విశ్వవిద్యాలయం, పా ట్నాలోని నలంద ఓపెన్ యూనివర్సిటీ అనే నాలుగు విశ్వవిద్యాలయాలలో నూతన విద్య, పరిశోధనా సౌకర్యాలకు ఆయన శంకుస్థాపన చేస్తారు. మొత్తం మీద ఈ ప్రాజెక్ట్‌లకు రూ.160కోట్లు కేటాయించారు. ఆధునిక విద్యా మౌలిక సదుపాయాలు, అధునాతన ప్రయోగశాలలు, హాస్టళ్లు, బహుళ విభాగాలను ప్రారంభించడం ద్వారా అన్నీ 27,000 కంటే ఎక్కువ మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుస్తాయి. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్‌ఐటి పాట్నా యొక్క బిహ్తా క్యాంపస్‌ను జాతికి అంకితం చేయనున్నారు. 6,500మంది విద్యార్థులకు ఈ క్యాంపస్ ఆతిథ్యం ఇవ్వగలిగే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఆయన ఈ సందర్భంగా బిహార్ ప్రభుత్వంలో కొత్తగానియమించబడిన అభ్యర్థులకు 4,000 మందికి పైగా అభ్యర్థులకు అపాయింట్‌మెంట్ లేఖలు అందజేయనున్నారు. ముఖ్యమంత్రి బాలక్ /బాలికా స్కాలర్‌షిప్స్ కింద 9వ రియు 10వ తరగతి విద్యార్థులు 25లక్షలమందికి రూ.450కోట్ల మొత్తాన్ని విద్యార్థులకు ప్రత్యక్ష ప్రయోజనం కలిగేలా బదిలీచేయనున్నారు. ప్రారంభించబోయే కార్యక్రమాలు భారతదేశ యువతకు అవకాశాలను సృష్టిస్తాయని ఆశిస్తున్నట్లు ప్రధానమంత్రి కార్యాలయం విడుదల చేసిన ప్రకటన తెలిపింది.

### మహిళా లబ్ధిదారులకు సిఎం నితీశ్ రూ.2,500 కోట్లు పంపిణీ

బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో శుక్రవారం ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన' పథకం కింద రూ. 2,500 కోట్ల మొత్తాన్ని 25లక్షల మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. దీంతో ఈ స్వయం ఉపాధి పథకం కింద ఒక్కొక్కరికీ రూ.10,000చొప్పున ప్రయోజనం పొందిన మహిళల సంఖ్య కోటికి పెరిగింది. ముఖ్యమంత్రినివాసంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ మొత్తాన్ని పంపిణీ చేశారు. సెప్టెంబరు 26న 75లక్షల మంది మహిళలు ప్రధానమంత్రి నరేంద్రమోదీ నుండి డబ్బు అందుకున్నారని, ఆయన కూడా ఇలాంటి కార్యక్రమాలలో వర్చువల్‌గా పాల్గొన్నారని ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ గుర్తుచేశారు. 'ఈ పథకం కింద రాష్ట్రంలోని ప్రతీ కుటుంబం నుండి ఒక మహిళలను కవర్ చేయాలని మేం భావిస్తున్నాం.అక్టోబరు 6న మరికొందరు లబ్ధిదారులకు రూ.10,000చొప్పున అందిస్తాం. కేంద్రం నుంచి పూర్తి సహకారం పొందుతున్న రాష్ట్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి విరాళం ఇచ్చింది. మునుపటి ప్రభుత్వాల మాదిరిగా కాకుండా ఇది పంచాయతీ స్థానిక సంస్థల్లో మహిళలకు 50శాతం కోటాలు ఇచ్చాం. పోలీస్, ఇతర ప్రభుత్వ శాఖల్లో వారికి 35శాతం సీట్లు రిజర్వ్ చేశాం' అని వివరించారు.





## ఘన నివాళులు

(మొదటి పేజీ తరువాయి)

సభ్యులు కెవిఎల్ హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసానికి వెళ్ళి దామోదర్‌రెడ్డి భౌతికకాయంపై పుష్పగుచ్ఛాలుంచి శ్రద్ధాంజలి ఘటించారు. కాగా కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఎఐజి ఆసుపత్రిలో చికిత్సపొందుతూ బుధవారం రాత్రి తుది శ్వాస విడిచారు. ఖమ్మం జిల్లాలో జన్మించిన దామెదర్ రెడ్డి తుంగతుర్తిలోనే ఆయన రాజకీయంగా ఎదిగారు. రాంరెడ్డి వెంకటరెడ్డి, రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఇద్దరు అన్నదమ్ములు. వీరిద్దరి స్వస్థలం ఖమ్మం జిల్లా, కామేపల్లి మండలం పాత లింగాల గ్రామం. ఇద్దరి జీవితం కాంగ్రెస్ పార్టీలోనే మొదలైంది. వీరు ఇద్దరు ఐదు సార్లు ఎంఎల్‌ఏగా ఎన్నికయ్యారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు ఎంఎల్‌ఏగా, సూర్యాపేట నుంచి ఒకసారి ఎంఎల్‌ఏగా ఎన్నికయ్యారు. కాగా రాంరెడ్డి వెంకటరెడ్డి సుజాతనగర్ నుంచి మూడుసార్లు ఎంఎల్‌ఏగా, పాలేరు నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వీరిద్దరి మరణంతో కాంగ్రెస్ పార్టీ బలమైన రాజకీయ నాయకుని కుటుంబాన్ని కోల్పోయిందని పార్టీ నాయకులు తెలిపారు.

### నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ సేవలందించారు : సిఎం రేవంత్ రెడ్డి

మాజీ మంత్రి, సీనియర్ నాయకుడు రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణం పట్ల ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అయిదు సార్లు శాసనసభ సభ్యుడిగా దామోదర్ రెడ్డి నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ జిల్లా అభివృద్ధి కోసం ఎనలేని సేవలు అందించారని సిఎం కొనియాడారు. దామోదర్ రెడ్డి గారు లేని లోటు పూడ్చలేనిదని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులు, బంధువులకు ముఖ్యమంత్రి సంతాపాన్ని, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### ప్రజలతో మమేకమైన నాయకుడు : డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

నాలుగు దశాబ్దాలపాటు ఉమ్మడి నల్లగొండ రాజకీయాలలో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడు దామోదర్ రెడ్డి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు. అలాంటి గొప్ప నాయకుడు మన మధ్య లేకపోవడం విచారకరమన్నారు. ప్రజలకు సేవ చేయడం పట్ల ఆయనకున్న నిబద్ధత, అంకితభావం స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణం వారి కుటుంబానికే కాకుండా కాంగ్రెస్ పార్టీకి సైతం తీరని లోటని ఆయన అన్నారు.

### ఉమ్మడి నల్గొండ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు చేశారు : పల్లా

మాజీ మంత్రి దామోదర్ రెడ్డి మృతి పట్ల సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి సంతాపాన్ని తెలిపారు. దామెదర్ రెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి మంత్రిగా పని చేసి అభివృద్ధి కార్యక్రమాలు బాగా చేపట్టారని తెలిపారు. దామెదర్ రెడ్డి మృతి రాష్ట్ర రాజకీయాలకు తీరని లోటని పేర్కొన్నారు.

### మంచి సంబంధాలు కొనసాగించేవారు : కూనంనేని

మాజీ మంత్రి దామోదర్ రెడ్డి మృతి పట్ల సిపిఐ రాష్ట్ర కార్యదర్శి శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మహమ్మద్ రజబ్ అలీపై, తనపై దామోదర్ రెడ్డి అన్న వెంకట్ రెడ్డి పోటీ చేసినా అది రాజకీయంగానే చూసేవారని, స్నేహంగా మంచి సంబంధాలు కొనసాగించే వారని సాంబశివరావు గుర్తు చేశారు. దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కూడా సత్సంబంధాలు తనకు ఉన్నాయని, చాలా సందర్భాలలో తమ ఇంటికి కూడా వచ్చేవారని సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ మంత్రి దామోదర్ రెడ్డి మృతి పట్ల సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు చాడ వెంకట రెడ్డి సంతాపాన్ని ప్రకటించారు. దామోదర్ రెడ్డి మంత్రిగా పనిచేసినప్పుడు సిపిఐ శాసనసభా పక్ష నాయకుడిగా తాను పనిచేసినట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజలకు సంబంధించిన ఏ పని కావాలని అడిగినా దామోదర్ రెడ్డి వెంటనే అమలు చేసేవారని అన్నారు.





Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com